BROWN BOOK

TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204563
UNIVERSAL
LIBRARY

— శ్రీమత్పరదేవతాయై నమః —

# * మల్లేశ్వర విజ్ఞప్తి *

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి. శతావధాని

వేంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్. ఆలమూరు.

# శ్రీ తిరుపతి వేంకట కవులొనర్చిన తెనుఁగు గ్రం

## నాటకములు

| | నాటకములు | రూ. | అ. |
|---|---|---|---|
| 1 | పాండవజననము | 1 | 4 |
| 2 | పాండవ ప్రవాసము | 1 | 8 |
| 3 | పాండవోద్యోగము | 1 | 12 |
| 4 | పాండవవిజయము | 1 | 12 |
| 5 | పాండవాశ్వమేధము | 1 | 8 |
| 6 | పాండవరాజసూయము | 0 | 8 |
| 7 | [illegible] | 0 | 10 |
| 8 | అనర్ఘనారదము | 0 | 10 |
| 9 | [illegible] | 0 | 10 |
| 10 | పండితరాజము | 1 | 0 |
| 11 | ప్రభావతీప్రద్యుమ్నము | 1 | 4 |
| 12 | [illegible] పట్టాభిషేకము | 0 | 12 |
| 13 | [illegible] విజయము | 0 | 12 |
| 14 | [illegible] | 0 | 10 |
| 15 | మృచ్ఛకటికము | 2 | 0 |
| 16 | ముద్రారాక్షసము | 1 | 8 |
| 17 | బాలరామాయణము | 4 | 0 |

## ప్రహసనములు

| | ప్రహసనములు | రూ. | అ. |
|---|---|---|---|
| 18 | రసాభాసము | 0 | 4 |
| 19 | త్రిలోకీవిజయము | 0 | 12 |
| 20 | పల్లెటూళ్ల పట్టుదలలు | 0 | 12 |
| 21 | అపూర్వ[illegible] వివేచనము | 0 | 8 |
| 22 | [illegible] | 0 | 8 |

## కావ్యములు

23 నానారాజ సందర్శనము

24 [illegible]

25 శతావధాన సారము

## వచనములు

26 కథలు — గాథలు
(1 నుండి 6 సంపుటములు)

27 [illegible]

28 [illegible] దేవ చరిత్రము

29 [illegible] చరిత్రము

30 సారస్వత విమర్శలు

31 [illegible]

32 కాశీయాత్ర

33 [illegible]

34 షష్టిపూర్తి

35 [illegible]

36 [illegible]

## వివాదగ్రంథములు

37 గీరతము (4 భాగములు) (తిరుపతి[illegible]వ్యాససహితము)

38 గుంటూరుసీమ (వేమవర - శతావధాన పీఠికతో 2 రంగములు)

39 జయంతి

40 మల్లేశ్వర విజ్ఞప్తి

ప్రకాశకులు.

**చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు**
వేంకటేశ్వర పబ్లికేషన్సు
**కడియం - P. O.**
తూర్పుగోదావరి జిల్లా.

శ్రీ మత్పరదేవతాయై నమః

శ్రీ

# మల్లేశ్వర విజ్ఞప్తి

(శతకమకుటకావ్యము)


రచన:

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి. శతావధాని



ప్రకాశకులు:

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు

వేంకటేశ్వర పబ్లికేషన్సు

కడియం - P. O.

తూర్పుగోదావరి జిల్లా.

## * హెచ్చరిక *

1920 సం॥రం ప్రాంతంలో ప్రారంభింపబడి 1930 సం॥రం లోగా ముగింపబడినట్లు అనుమానింప బడుతూన్న యీగ్రంధ రచనకు కారకు లెవరైనదిన్నీ సప్రమాణంగా తెలియనప్పటికిన్నీ "శాపా దపి - శరాదపి" అనే న్యాయానికి ఉదాహరణ ప్రాయంగావుండే యీ గ్రంథంలోని స్వరూప స్వభావాదులననుసరించి, సుమ్మడి కాయల దొంగలవలె యెవరున్నూ బుజాలు తడుముకో కూడదని న్నీ, అముద్రితములైన గ్రంథకర్తగారి గ్రంధాలన్నీ ముద్రించ డమే ప్రకాశకుల ముఖ్యతాత్పర్యంగాని వేరేమీకాదనిన్నీ పాఠక లోకానికి మా విన్నపము.

అన్ని
హక్కులున్నూ
ప్రకాశకులవి.

వెల
1-4-0
★

మొదటికూర్పు :
వెయ్యిప్రతులు
1955

ముద్రణము :
వేంకటేశ్వర ప్రింటింగు ప్రెస్, ఆలమూరు.

# * కథాసంగ్రహము *

అనగా అనగా ఓవూరు. ఆవూళ్లో దేవుడిపేరు మల్లేశ్వరస్వామి. ఆయన్ని పూజిస్తూవుండే పూజారి వంశములో వొక ప్రబుద్ధుడు పుట్టేడు. ఆప్రబుద్ధుడికే పూజారి అనీ లెంక అనీ, పేళ్లు ఇతనికి లౌక్యంలో మంచి ప్రజ్ఞవుంది. అందుకే ఒక బ్రాహ్మణమాన్యాన్ని ఒకగొల్ల రహితుద్వారా కాజేసి అందులో వకవాటాకూడా అక్రమంగా సంపాదించాడు.

యితగాడికి కుంకలతో చాలా స్నేహంవుంది. యీకుంకలు సంఖ్యకు అయిదుగురు అందులో పెద్దవాడు లెంకకు అన్యాయకార్యాలుచేసే ప్రసక్తిలో కుడిబుజంవలె ఉంటుండేవాడు. యీకుంకల కొంపూళ్ళో వకచోట ఊడుపు (మాగాణి) పొలం వుండేది. ఆపక్కనే యీగ్రంథకర్తకున్ను వుండేది. యింకోవైపున మతోమంగలికిన్నీ వుండేది. యీచేలకు నీరువచ్చే నిమిత్తం అక్కడొక బోదికాల్వ ఉండేది. అసలు తగాదా దానివద్దనే గ్రంథకర్తకున్ను కుంకలకున్ను ఓంప్రథమంగా ప్రారంభమైంది. స్వతహాగా కుంకలు తుంటర్లే అయినా అంతకుముందు గ్రంథకర్తకు విధేయులుగానే వుంటుండేవారు. కుంకల్లో వొకడు గ్రంథకర్త వద్ద శుశ్రూషకూడా చేసేవాడట బోది తగాయిదా- రాజీకిన్నీ అతీతమై అప్పట్లో గ్రంథకర్త ఆభూమిని అన్యాక్రాంతం చేయడంతో ముగిసి పోయింది.

అవునా : యిదిల్లావుంతగా ఆవూళ్ళోనే బ్రాహ్మణ కులంలోనే వ్యభిచారంలో ఆరిందాగా సంచరించే వొక యేబ్రాసి వుండేది. ఆవిడితో కుంకల తండ్రికిన్నీ కుంకలలో కొందరికిన్నీ గూడా సంబంధం వుండేవి. ఆసందర్భములో కొంచెం గ్రంథకర్తచే మందలింపబడ్డ కుంకలు ఆ గ్రామములో యేకొంచెమో ఆనాటి సంఘకట్టుబాట్లద్వారా న్యూనతగా చూడబడుతో వుండిన్నీ వెలిమాత్రం వేయబడకుండా సంఘంలోనే

కలిసి మెలిసి వుంటూవచ్చారు కాని గ్రంధకర్త మీద లోలోపల వీళ్ళకు అక్కసు మాత్రం వుండేది. గ్రంధకర్త ఆనాటికి బందరులో ఉపాధ్యాయవృత్తి విరమించుకొని విశ్రాంతిగా కాలంగడిపేనిమిత్తం స్వగ్రామం చేరుకొని వున్నాడు యీయన చేరుకొనేనాటికే గ్రంథంలోని గ్రామపాచకుడున్నూ ఆగ్రామంలోనివసిస్తో అన్నంలేని కారణంగానో, ఆనాటికి కుటుంబములేని కారణంగానో ఆగ్రామంలోని "స్వైరిణ్యగ్రణి" గారింట్లోనే ఉంటుండేవాడు. వూరికే, ఉండడమేకాక ఆవిడతో సంబంధంతోనే ఉండేవాడు. ఇతను క్రమశః, లెంకకుంకలకు తుంటరితనంలో ప్రధానహంగుదారుగా ప్రవర్తిస్తుండేవాడనేది సారాంశం — ఈగాధ యిలావుండగా ఉద్యోగరీత్యా ఆవూళ్ళోకాపురం చేస్తూవున్న బ్రహ్మబంధు వొకాయన స్వగృహములో పెళ్ళిచేస్తో గ్రామంలో వుండేయావన్మందినీ ఆశీర్వచనానికీ భోజనానికిన్నీ పిల్చాడు బ్రహ్మబంధువంటే ? బ్రహ్మసమాజమతస్థుడన్నమాట యీలాటి సంస్కారాలకింకా ఆనాటికాలం అనుకూలం కలది కాకపోవడంవల్ల ఆ గ్రామంలోని బ్రాహ్మణ్యమంతా ఆ పెళ్ళిలో యేవిధంగానూ పాల్గొనకూడదనీ నిశ్చయించుకుంది. కానిఆనిశ్చయానికి అంతిమ ఘట్టంలో వొక విఘాతం వచ్చిపడింది. యెల్లానంటే గ్రంథకర్తకు గురుపీఠంలో వుండే పరమపూజ్యులు కొందఱు ఆసంస్కరణ వివాహానికి ఆహూతులై వచ్చివున్నారు - వారితోపాటుగా గ్రంధకర్తయున్ను కలిసివెళ్ళకతప్పదు - అందుకని - తానుచెప్పితేవినే గ్రామంలోని బ్రాహ్మణ్యానికంతటికీ వర్తమానించి - తానుగూడా ఆవివాహంలో పాల్గొని యీదిగువ ఆశీర్వచన పద్యాలుకూడా చెప్పడం జరిగింది ఆ యీ పద్యాల భావాన్ని పరిశోధిస్తే ఆనాటి గ్రంధకర్త హృదయ మథనమనమే గ్రహించవచ్చు —

శా. ఘోరంబైన తపంబొనర్చి, అనలాక్షున్ మెచ్చఁగాఁజేసి. త
ద్ధీరత్వమ్ము సడల్చి - కాయజునకున్ దేహాంతరప్రాప్తి చే
కూఱన్ జేసి - రతిన్ గలంచిన కుభృత్కూటస్థలావాసి -సీ
తారామాఖ్యవధూమణిన్ మనుచుఁగాతన్ రామకృష్ణాఖ్యునిన్.

శా, సారాచారుని - ఛాందసుణ్ - ధనపతిన్ సంసారసాహిత్యపున్
గారాబంబున మగ్న మానసునిగాఁ గావించి సంసార సం
సారం బిట్టిదటంచుఁ దెల్పిన సరస్వత్యంబ ప్రేమించి - సీ
తారామాఖ్యనభూమణిన్ మనుచుఁగాతన్ రామకృష్ణాఖ్యునిన్.

యీపద్యాలలో యిమిడ్చిన కల్పనపల్ల గ్రంధకర్త హృదయం సుగ మమే కనక విస్తరించేది లేదు ఆ యీ హృదయాన్ని తెలుసుకోవడం చేత కాని తెంకయున్ను కుంకలున్ను గ్రామపాచకుడున్ను గ్రంథ కర్తను దూషించడానికి పుపక్రమించడంతో అంతక్రితం బోదెకాల్వ తో ముగిసిపోయిన వైరం మళ్ళీ తలెత్తింది-, అదే మల్లేశ్వర శతకపు కుటానికి అంకురార్పణమై రకరకాలైన తరహాలలో గ్రంధకర్తను బాధించిన తుంటరుల దుష్టకృత్యాల స్వరూప స్వభావాల వర్ణనలలో ఆఖు పందల పద్యాలవఱకున్ను పెరిగి, ధారాశుద్ధితోపాటు వాక్శుద్ధిన్నీ గల గ్రంధకర్త కోరికలను అనఁగా, శత్రువులు అనుభవించదగిన శిక్షలను గ్రంధకర్త కోరినప్రకారంగా ఆమల్లేశ్వరుడు పూర్తిచేయడమువల్ల అలా పూర్తిచేసినట్లు విశ్వాసంగల గ్రంధకర్తచేత ఆ యీ గ్రంధం ముగింప బడింది.

.... వి ష యా ను క్ర మ ణి క ....

1 వ పద్యం మొదలు - 54 వ పద్యం వరకున్ను పూజారి విషయ మున్ను ఆనాటి మల్లేశ్వరుని స్థితిగతులున్ను చిత్రింపబడినవి. 55 నుండి కుంకల్లో వొకని ప్రవేశముకల్గి, వాని సహాయం, తెంకకు ఏవిధంగా ఏర్పడుతుండేదో వివరింపబడుతో 113వ పద్యందాకావెళ్ళి 118 నుండికుం కల పంశవర్ణన ప్రారంభమై 124 తో ముగుస్తుంది 126వ పద్యంలో కన బడే తిలఘాతకుడీ గ్రంథంలో పాత్రధారి కాకపోయినా గ్రామంలోని అతి తెలివిన ఆరిందా లౌక్యుల్లో వొకడుగా పేర్కొన బడినాడు - అంతే - 168వ పద్యంలగాయతు - 172 వఱకున్ను గ్రామపాచకుని విషయం రచింపబడింది. ఈవిషయం గ్రంధాంతంలోను గ్రంధమధ్యలోను

కూడా వస్తోనేఉంటుంది - 174వ పద్యం మొదలు వొకసత్రపుగుమస్తా కధ వస్తుంది - ఇతడు కుంకలకు పెత్తంద్రికొడుకు. వీని చరిత్ర 190వ పద్యంవఱకున్ను వుంది, 193వ పద్యంలో - అసలు కలహకారణం చెప్పబడివుంది. 167 లో బ్రిహ్మబంధువిషయం సూచింపబడినది. 260వపద్యంలోని గాధ - ఏమిటంటే : ఒకబడిపంతులుద్వారా లెంక - గ్రంధకర్తకు నష్టం గలిగించడానికి యత్నించి, ఆపంతులు పెట్టిబాగుల వాడుకావడంవలన విఫలుడైనాడనీ, ఆదాసీరండకు కొంపకట్టడం కుదురలేదనీగ్రిహించాలి 358వ పద్యంలోనిది వొక శూద్రస్త్రీ ఆజన్మబ్రహ్మచారిణి ఉత్తమురాలు 362 లోని వైరం ఆగ్రామంలోనే వొక సంపన్నగృహస్థునితో కుంకలకేర్పడ్డై — స్థలఖాండవిసర్జన కెంతో తోడుపడినటు జనశ్రుతి 455 లో అయావైర హేతువుగానే గ్రామంలో గ్రంధకర్తనభిమానించే వ్యక్తులు గ్రింధకర్తకు చేసిన గౌరవమని గ్రిహించుకోవాలి, 470 లో గ్రంధానికి సంబంధించినంతవఱకు కథ అంతా క్రోడీకరింపబడివుంది. యింకా కొన్నివిషయాలు ప్రసక్తానుప్రసక్తంగా అక్కడక్కడ తగులుతూ వుంటాయి వాట్లకు సంబంధించిన సందేహాలన్నీ ఒకటి రెండు మాట్లు గ్రంథం పఠించినట్లయితే తీరిపోయేవేకనక అలా చేయవలసిందిగా పాఠకులకు హెచ్చరిక —

యీదిగువ పదాలు గ్రంధములో యెక్కడ వచ్చినా అవిఅన్నీ కుంకలకు పర్యాయ నామధేయాలని గ్రిహింపగోరుచున్నాను.

1 కుంకలు 2 ఘంతలు 3 జాల్ములు 4 మూఢాత్ములు 5 కూళలు 4 మందాత్ములు 7 మిష్టులు 8 కంకోష్టులు 9 బంధులు 10 విమనులు 11 చండాలురు 12 తుచ్ఛులు 13 దుర్జాతులు 14 అజ్ఞాత్ములు 15 హీనాత్ములు 16 వ్రాత్యులు 17 దర్పాంధులు 18 ధషకములు 19 యోగ్యేతరులు 20 కష్టాత్ములు 21 ముండాకొడుకులు 22 దున్నలు 23 రండాకొడుకులు 24 రౌడీలు 25 మొప్పెలు 26 పదవబోతులు 27 ప్రేతన్నలు 28 ఖలులు 29 నీచులు 30 బూతుంబుంగలు 31 ఎనుబోతులు 32 దరి

దుష్ట్రిలు 33 జడులు 34 దద్దమ్మలు 35 ఉచ్ఛిష్టులు 36 కాఱుదున్నలు 37 చౌరాచారులు 38 సాపాట్రాయులు 39 అధమారాతులు 40 అన్యాయపుంబీసుగులు 41 క్రూరారంభణులు 42 లుంటాకులు 43 అనామతరువులు 44 చండాలశాఖామృగాటోపులు 45 వెఱ్ఱిపీన్గులు 46 ద్రావులు 47 బకప్రకృతులు 48 బరియా కుక్కలు 49 శునకాలాపులు 50 వాజమ్మలు 51 శ్రేయోదూరులు 52 పెండేల దేవయ్యలు 53 గర్వగ్రంధులు 54 మాదర్చోదులు 55 చెపలమ్మలు యిత్యాదులు —

పై నామధేయాలలో కొన్ని కేవలమూ కుంకలకు మాత్రమే కాక గ్రామపాచక లెంకలతో కూడిన కుంకలకున్నూ పర్యాయపదాలుగానే అక్కడక్కడ వాడబడుతోవచ్చాయి అదిగూడా గమనించుకోవాలి - ఆ యీగ్రంథంలో వ్రాయబడిన కుంకలు వగైరాల దుష్టకృత్యాల జాపితాకూడా వ్రాసి మఱిదీన్ని ముగిస్తాను,

1 దైవానికి అపవిత్రాన్నం నైవేద్యం చేయుట 2 దేవాలయంలో సంధ్యాదీపం పెట్టకుండుట 3 దేవుని ఆస్తి తాకట్లుపాల్జేసి సంచరించుట 4 మంచివారిమీదికి రౌడీమూకను ఉసికొల్పుట 5 గ్రంధకర్తపై అబద్ధపు కేసుపెట్టుట 6 గ్రంథకర్త ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలో అసహ్యాప్పనులు చేస్తో ఉపాధ్యాయుణ్ణి నానాకూతలుకూసి ఐరిసాగకుండా ఆటంకాలు కల్పించుట 8 గురువైప గ్రంథకర్తను అడ్డమైన తిట్లు తిట్టుచుండుట 9 గ్రంధకర్త వద్ద విద్యాభ్యాసముచేసే శిష్యుల్ని తిట్టుటయున్ను కొట్టుటయున్ను 10 గ్రంథకర్త యింటిని కూల్చేనిమిత్తం ఎన్నో ప్రయత్నాలు చేయుట 11 గంథకర్త తాలూకు యింటిలోని సామగ్రిని పగటి దొంగలై దొంగిలించుట 12 గ్రంథకర్త నివాసగృహంలోకి పందుల్ని తోలుట 13 గ్రంథకర్తతాలూకు చూడుపశువుల్ని బలవంతంగా కట్టి బాధించుట 14 గ్రంధకర్తను "వెఱ్ఱి వెంకయ్య" అనుట 15 "తరవాణీ" అంటూ గురువైన గ్రంధకర్తను హేళనచేయుట 16 అగ్రామములోని ఒక వడ్రంగి భార్యతో సంపర్కం కల్పించుకొని

వడ్రింగి సోదరులకు అకారణ విరోధం సృష్టించి చివరికి భార్యాభర్తలకు సంబంధములేకుండా చేయుట 17 శ్రీరామచంద్రునికి ఆలయనిర్మాణం చేసి అందు హరిజన ప్రవేశ సంస్కారంచేసి అంతతో తృప్తిచాలక ఆఆలయాన్ని చివరికి పశువులశాలగా మార్చుట 18 బిచ్చమెత్తుకొనే ముష్టిదానిపై మీసంత్రిప్పి చావగొట్టి శౌర్యప్రదర్శనానంతరం దానిచే శాపనార్థాలు తినుట - ఇల్లాంటి వెన్నో ఉన్నాయి ఎంతవ్రాసినా విషయ మింతే — స్వస్తి :

జయ - మహాశివరాత్రి
20 - 2 - 1955.

విద్వాన్
చెళ్లపిళ్ల దుర్గేశ్వర శాస్త్రి

---

(షరా) ఈ దిగువవిధంగా కూడా ముద్రాప్రమాదములు - సవరించు కోవలెనని ప్రార్థింతును ....

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 26 | 10 | ఋనస్ | లనస్ |
| 27 | 15 | రిద్య | రిద్ర్య |
| 41 | 11 | ట్టుపె | ట్టురె |
| 45 | 21 | ధ్యాన | ధ్వాన |
| 61 | 21 | కెడపస్ గోరంతయున్ | కెదలోఁ గించిత్తునుజా |
| 87 | 16 | గీర్మా | గీర్వా |
| 93 | 18 | ర్మృక | ర్మృ |

శ్రీమత్సరదేవతాయైనమః

# మల్లేశ్వర విజ్ఞప్తి

## * బోదెకాల్వ *

ఉ. బోదెవు నీవుకావు మరి బోధపదెట్లన నీను శాఖలో
లేదువినీతి, యోగ్యతయు లేదు, ఋజుప్రతిపత్తి పూర్వమే
లేదు కృతజ్ఞతాగరిమ లేదు, గురుప్రవరాంఘ్రిభక్తియున్
లేదని బోధచేసితి బలే? యిఁక వర్థిలు బోదెకాల్వరో 1

ఉ. జేనెఁడో? బెత్తెఁడో? కలవు చేసిన బోధ యపార, మింత వి
జ్ఞానముమున్న నేఁ జదువు శాస్త్రము లేనియుబోధసేయలే
దోనెఱజాణ? నీ కతన నొందితి నింతకు శాఖ తత్త్వ మిం
కేను నినుస్మృతించి కృతకృత్యుఁడ నయ్యెద బోదెకాల్వరో? 2

ఉ. నీగతి నీప్రవర్తనము నీదగు లోతును నీదుపాతు నీ
లోగడ నున్కియున్ సకలలోకులకున్ విశదంబులయ్యెని
న్నాఁగఁ బ్రియత్నమున్ సలిపినట్టి ప్రబుద్ధుల తెల్వితేటలున్
జేగయుఁ బ్రాజ్ఞులెల్లరు నిసీ? యని రోసిరి బోదెకాల్వరో 3

ఉ. పంకము నీ యెదంగలుఁగు పద్ధతి యుక్తమ కాని నీకౌగిన్
సంకెల వేయుఁబూను నరిస్వాంతము పంక మొనర్చితెట్లు నీ
కొంకది షేనెఱుంగుదును గొంకకు సంధిని గోరినంత నీ
వంకకుఁ దేరి చూడఁగల వాఁడొకఁడుండఁడు బోదెకాల్వరో 4

ఉ. పిడుచును జెళ్ళపిళ్ళ వెటివెంకన నిన్నని కొంకఁబోకు మూ
రడుము వ్రిథా యొనల్ కలహరాగము చూపిన సంధి గోరుటల్
కడుబుధ సమ్మతం బగుట గాటముగాఁ బ్రియతించి నంతనే
తడిసిన నుల్కమంచపుఁ గవల్ గననయ్యెడి బోదెకాల్వరో 5

మ. నిను సాధించుట న్యాయమంచెఱిఁగియు న్నిక్కమ్ము గ్రామమ్ములో
ఘనుఁడెల్లన్ గనియుండుటల్ దెలిసియున్ గర్హ్యారితిన్ జూపువా
రినిలో కానకు మిక్కిలిన్ దెలిపి యుద్రేకమ్ము వారించుటల్
దనుసంచున్ జుమి బోదెకాల్వరొ? కడున్ సంధింప యత్నించుటల్

ఉ. అంతియకాని క్షమ్రిల సహాయము నన్నిను గప్పనెంచు మ
స్వాంతుల బుల్వ దీర్చుటకు శక్తత చాలక కాదు నా మనం
బెంత విరక్త మయ్యెఁ బని యేర్పడి నప్పుడు రిత్తపోదునా
పంతమెఱుంగుఁ బండితసభల్ భయమందకు బోదెకాల్వరో? 7

ఉ. పంతము మీది పండిత సభాస్థలులన్ బనిసేయుఁగాని ధీ
మంతులుగాక కేవలము మత్సరులై తమ పట్టినట్టి యా
పంతువు మూఁడుకాళ్ళ దను జాడ్యపరీతులపట్ల పమ్మటం
బెంతువొ? నిక్కమే యయిన నేమగుఁ జూడుము బోదెకాల్వరో 8

మ. సకలమ్మున్ మదిలో నెఱుంగుచును శిష్యత్వమ్ము బంధుత్వమున్
వికలమ్మున్ బొనరింపఁగాఁదగమిఁ దద్విద్వేషమున్ వైచితిన్
మఱిమా సంధిని గోరితిన్ వినక గచ్చుల్ గొట్టుచున్నారు న
న్నికఁ జూడన్ గమకింపు చింతిలకు నీకే లోటులేకుండెడున్ 9

మ. సుకుమారాంగి కొమార్తె గల్గ నౌకరాట్పానుండు తన్మంజుగా
త్రికి భర్తన్ గడునేరి తెచ్చి యల రాత్రిన్ సూత్రమున్ గట్టిప
ట్టు కతాసెట్టి పరాభవమ్ము గనెనట్టుల్ సమ్మినిన్ జేనలో
సిఁ దేఁగన్ బ్రయతించు వాంఛ్రయులచిన్నెల్ వన్నెలుం బోదెరో

ఉ. ఎప్పుఁడు లేని బోదె కొఱకెవ్వనినో యుసికొల్పి దానిచే
బన్నము నాకొనర్చుటకుఁ బన్నెడి పన్నుగడల్ క్షణమ్ములో

మన్నయిపోకయున్ననను మానక వేఱొక పేరఁ బిల్వ ను
న్నన్న? యధర్మ మెప్పటికి నాఁగదు ధర్మము ముందు బోదెరో 11

మ. కడుఁ జాపైన ప్రదేశ మియ్యెడల జక్కన్నారు విశ్రాంతి యే
ర్పడు నంచున్ గడియమ్ము పచ్చితిని దుష్ప్రాగల్భ్యధౌరేయు లి
య్యెడఁ గూడన్ బని చెప్పుచుండిరని యెంతే లోన జింతిల్లుచున్
గడుసుం బోకలు మించినప్పు డెటు లోకాలూఁచుటల్ తప్పునే 12

మ. కలహం బియ్యది బంధుసర్గమునకున్ గారాదుగా! యంచునే
నలుకన్ లోఁగలుగంగ నీక యలవాం ఛన్యాయమార్గమ్ము నెం
తలుగాఁ ద్రొక్కిన నైఁచితిన్ గడఁగిసంధానింప యత్నించితిన్
బలవద్దైవము కారణంబగుట నవ్వారొప్పరే త్రోవకున్ 13

ఉ. ముప్పదితొమ్మిదేడులకు మున్నటి నుండియు నున్ననిన్ను మా
యప్పరొ? నేఁడు పూడ్చుటకు యత్నమొనర్చెడి వారి నైపుణిన్
తప్పక వర్ణనీయములు తథ్యమెఱింగియు శిష్యులయ్యు వాం
ఛిప్పని పూను హేతువది యెట్టిదొ? తెల్పుము బోదెకాల్వరో 14

మ. అకలంకమ్మగునట్టి నెమ్మనముతో సన్మైత్రియత్నమ్ము ని
ర్వ్యకలంకమ్మగు నూహతో నొరులు నేయంబూను యత్నమ్ము దీ
నికి బాహ్యమ్మగు కారణమ్మొకటియున్నే నెర గుర్తించి యుం
తడు నద్దెబెలకెట్టి చుక్కపటుతల్ దాపైన వేహేతువో 15

మ. కపటత్వమ్ము వహించు కారణమొదిన్ గన్పట్ట దింతేనియున్
విపులత్వమ్ము వహించి వర్ధిలుము పృథ్విన్ జాలఁ బేర్గాంచి యా
చపల స్వాంతు లొనర్చునట్టి పనిలేశం బేనియున్ లేదునీ
కపకారం బొనరింప నేరికి నసాధ్యం బయ్యెడిన్ బోదెరో 16

ఉ. పారబుజానఁ బెట్టికొని పాఱెడు నీరుఁ గలట్టి నీదు సొం
పాఱఁగఁ జూడ్కెనెప్పుఁ డతఁడప్పని చేసినపై వృథాగ న
న్నోరికొలంమలా దెఁ బాఁమి నోరటు జాఱెడు నప్పుడెందఱో
యూరివివేకులుండి రిసిరో! యని దప్పనిరోసి బోదెరో! 17

మ. మునుదుర్వాసుని యాదవార్భకులెటుల్ మోసమ్ముమైదీరి కూ
ర్చుని వంచింపఁగడంగిరో యటులె శిష్యుల్ "జానెఁడే మూరెఁడే"
యని నిన్నున్ గురియించి హాస్యరచనా వ్యాహారమోహాంధులై
పనినాకున్ గలిగించుచుండిరి వృథావ్యాపారమే పారఁగన్॥ 18

శా. యావత్కాలము నీవ్వృథాకలహ దుర్వ్యాపారపున్ బీజమున్
జాపన్ జేయమి గొప్పముప్పనుచు నే సంధింపఁగానెంచి లా
భావిర్భావముఁ జూపినన్ వినరదేమన్యాయమో కాని యో
దేవీ? వారలతత్త్వమీ వెఱుఁగుచోఁ దెల్పంగదే బోదెరో॥ 19

శా. నీలో తెంతయొ వారెఱుంగుదురు కానీ వారిలో తెంతయో
నీలోనైనను నీవెఱుంగవా కా? నీ నీచోపసర్పత్వ మె
ట్లోలిన్ వారికొసంగి డిల్పడితివో యొక్కింత వాక్రుచ్చుమో
స్థూలంబావుకతాపదోన్ముఖపయస్తోమాఢ్యమా బోదెరో॥ 20

ఉ. మంగలిదొక్క ప్రక్క మనమాన్యులు వేఱొకప్రక్క నొక్క నీ
కుంగలలోతుఁ బాతగలి కూలితి కూలుచునుంటి వేసు ని
న్నుంగనినాఁడ నీదగుమనోరథమున్ గనిపెట్టినాఁడ నీ
వెంగలిచర్చలో నడుగువెట్టుట కిష్టములేదు బోదెరో॥ 21

ఆ. వె. కోష్టకరుగ నొక్క కొనగోటిమాత్రిలోఁ
దీఱుపనికినీవు దేబెవగుచు
నప్రతిష్ఠనాకు నంటగట్టెదవేల?
యంచు నేటికేడ్చెదమ్మ? బోదె? 22

ఆ. వె. అప్రతిష్ఠ నీకనాదిగనున్నదే
యేనుదానిఁదెచ్చి యీయనేల?
ఉన్నయప్రతిష్ఠ యూడ్చిపెట్టుటకునై
వారు పట్టుపట్టినారుకాని॥ 23

శా. నీ కేదారము నాదుజీవనముచే నేనెన్నియో వత్సరాల్
సాఁకన్ బండుట నీవెఱింగియును నాచావీవు నైరించుచో

నీకుందాఁకదొకో? కృతఘ్నత కడున్నీచాతినీచంబు త
త్ప్రాకంబెట్లు భరింతు వంచదుగుటల్ భవ్యంబగున్ బోదెరో॥ 24

చ. ఒరులు కృతఘ్నులైన మదినూరకపొక్కెడి నిన్నువంటి ధీ
వరునకుఁ గూడఁ గైకొనఁగవచ్చునె? యిట్టికృతఘ్నతా మహా
దురితమటంచు నీవడిగెవో? యది యట్టిదయౌట నామనం
బెఱుఁగు, నెఱింగియేమిఫల? మేనలవారికి లొంగిపోయితిన్॥ 25

మ. గురుభక్తిన్ జరణమ్ములన్ దుడిచి దుష్కోపాన నిన్ బూడ్చు న
ట్టురుసుంబాకమువారితోడఁ గడువృద్ధుండైన నేనెట్లు సం
గరమున్ జేయుదు? నీయెడన్మదిఁ గృతఘ్నత్వంబు కైకొంటయే
వర, మా భారము పూనుచో ఘనులునవ్వన్ బాలుగాకుందునే॥ 26

ఉ. కాలలవారు త్రిప్పుటయుఁ గాలువనేసును త్రిప్పుచుంటయున్
బేలతనంబు వాయొకటిపెప్పగుఁగాక మఱేమి? తుల్యులే
యాలలిఁబోరు నిర్వురని యెల్లరునవ్వుట కొప్పు నంతచం
డాలము లీకృతఘ్నత గనంబడనీయవు నాకుఁ గాల్వరో॥ 27

శా. అలనాడల్ల వసిష్ఠధేనువును విశ్వామిత్రుఁడన్ ఱేఁడు దు
ర్లలితుం డాత్మవశమ్ముజేసికొనఁ దాలషింప కమ్మౌని నీ
వలెనే యుండఁగ నేమియయ్యె నటుచేవారిన్ విదారించి నే
నిలుపన్నేత్తు నటంచువో? నిలుపు నీనేర్పెసు వర్ణించెదన్॥ 28

ఆ. వె. సత్తరువులుచెఱుచు సన్మార్గులకుబోదె
కాల్వగప్పుటెంత ఘనతరంబు
"తల్లిచెవులుత్రెంచు ధన్యాత్ములకునెందు"
బిన్నతల్లిచెవులు బీఱపువులు॥" 29

క. బోదెలునూతులుఁ జెఱువులుఁ
బాదగలన్ ద్రవ్వఁజేయుఁ బ్రాజ్ఞుఁడితరుఁడా
ప్లోపపడువాని నూడ్వఁగ
మీఁదెఱుగనివానిచె యిదిమేదిని నవ్వన్॥ 30

ఆ. వె. బోదెకాల్వలూడ్చుటావినుండియు నెందుఁ
గలదుగాని బోదెగట్టులూడ్చు
కక్కుఱితిని జూడఁగాదేదు నేఁటికి
నదియుఁజూపెఁ గలిమహాత్మ్యచర్య॥ 31

ఉ. మొరకుల వెంబడించి కొనిమోసపువృత్తికిఁ జొచ్చియెట్లొ ప
ర్భరమగు పొట్టనింపికొనఁ బాల్పడువాండ్రికు దేవుఁడన్ననున్
గురువనినన్ మనమ్మునకు గొంకుదయింపదు చోయలేనియున్
పరమనుకొమ్ము వీరల యపాత్రతెంచిన నుంత బోదెరో॥ 32

మ. గురుసాహాయ్యము మంచిమార్గమునకుం గొంపోవువౌర్గత్యపుం
దరికీడ్చున్ శనిసాప, మిందుమనమ స్తంత్రజ్ఞులే సాయమున్
శరణంబందిరొ ? నీవెఱుంగవె ! భవిష్యచ్చర్య ఘాతమ్ముచే
నెఱింగింపంబదె నీకు నింకవగ పింతేలమ్మ ? యో బోదెరో॥ 33

మ. అకలంకుండు శపించె వీరి నన్నృతవ్యాసంగులన్ బన్మనా
యక గోత్రప్రపరుండు సూర్యుఁడవి తానల్లంతనేపోయదా
ని కథాభాగము లోని దేయగుఁజుమీ నీతోడివైరమ్ము రి
క్తకళాసూచనకాక యేటిపనికి కొల్లాటలో బోదెరో॥ 34

చ. పలువురు నాకతాన వరి పండగఁజేసిరికాని యేరు వో
ర్చలమున నన్నుఁ గప్పుటకుఁ బాల్పడినట్టిరులేరు వీండ్రికి
యలుకకు నేదికారణమటందువొ ? విద్దియచెప్పబొక్క టే
కలదు మఱొండు కారణము గన్పడదెంచను బోదెకాల్వరో? 35

మ సరియౌకారణమొండు చూపుమనుచున్ శంకింతువే, నొండుచే
దరయన్ వత్సరపంచకమ్మయినఁ దానౌనేరికింగావ్యముల్
పరిశీలించి పఠింపునట్టివి శ్రీమజ్జా బాటింపకేయొక్క వ
త్సరమే చెప్పుట గొప్పతప్పగుచుఁ దోఁచందోలు నో బోదెరో॥ 36

చ. చిలుకకుఁ జెప్పినట్టులుగఁ జెప్పిననున్ వినరేమిపాపమో ?
కలహపుబీజమున్ జనుపుకర్జమునొప్పిన నైజగౌరవ

స్థలమటంచుఁ బత్కొదరకారణ విగ్రహమందు నింత వా
రెలమివహించు కారణమదెట్టిదో ? దయ్యమెఱుంగు బోదెరో॥ 37

శా. నీ వైర్యాపమునీకు సాజమదియున్నీకుండనీమంచునా
నీచుల్ పూర్తిగఁ బట్టుపట్టిరికదా ? నేనడ్డగానెంతునో ?
నీ ? చండాలమటంచుఁ బోవిడుతునో ? చెప్పంగదే బోదెరో ?
కాచమ్మేనియుఁ జేయనేరని వృథాకాట్లాట నాకర్హమే॥ 38

మ. అరుదెంచంచు సగౌరవమ్ముగ నుపన్యాసార్థమై పిల్వఁగా
నరుదేశస్తుఁడఁగా, నటంచనెడి నేనత్యల్పమా దీని కో
సరమై కోర్టునకేగుచో ననుఘనుల్ శంకించుచో వారి నె
క్కరణిన్ దృప్తులఁజేతునంచు మదిలోఁ గంపింతునో బోదెరో॥ 39

మ. పగపన్ దేనికిఁగాని యందొకఁడు విద్వత్తన్ గడింపంగఁడా
మొగమోటమ్ముగ నాకడన్ మెలఁగునీముష్ఠుల్ వృథా వాని భా
గ్యగతిన్ ద్రెంచిరి "దీనిచేఁ దమకగస్త్యా భాగ్యితృతల్ దప్పుతే
మిగులన్ లాభమటంచునెంచిరొకదే ? మేత్మెలనున్ బోదెరో॥ 40

ఉ. తమ్మునకన్నలేగు దురితమ్మదివార్యముకాక పోయె రా
రమ్మని నేనుబిల్చినను భ్రాతలకున్ దలకందియో ? మొగ
మ్మెమ్మెయిఁజెల్లకో ? చమవనిచ్చ సహింపఁడు పెట్టివాఁడు నా
నెమ్మదితానెఱుంగఁడె గణింతునె ? ...నువిద్దె చెప్పుచో॥ 41

క. అన్నయ్యా లెంతిచెప్పిన
విన్నయ్యలుకారు తనకు విధిలేదల వా
ర్చన్నట్లు చనకయనితాఁ
జిన్నమొగమ్మగుచుఁ జనువుచెడగొట్టికొనెన్॥ 42

చ. అదియటులుండె రైలుముసుపాదిని బుట్టిన యష్టపుట్టి య
భ్యుదయమునొందుచున్న నినుబోదెరో ? మాపఁగశక్తి యేరికిన్
గుదురదుకాని దీనికయికోర్టుకుఁ బోపుటకిచ్చలేదు నే
సౌదిగితి నిన్ను శూద్రినకు నోమఁగనిచ్చితి వృద్ధినొందుమా॥ 43

క. ఇఁకనీ వంకకునీదు
ర్వికలాత్ములురారు వచ్చిరేనియు నీలో
నికిఁ ద్రోసిపూడ్చు పెఱుఁగుదు
రెకసెక్కములుడిగి యుందురీపై వైరుల్॥ 44

శా. నీకుక్షేమంగళమౌత, నీయెడల దుర్నీతిన్ పృథాతాల్చు దు
ర్ధీకుల్ గాంచెదిదుర్గతిన్ దెలుపనెంతే సాక్షివై హాయిగా
నేకాలమ్ము నొసంగుచుండెదవుగా, కీర్తైతనీతోడి పా
టాకల్పమ్ములరారుతన్ బుధుల మెప్పత్యంతమున్ బొందుచున్॥45

సమాప్తము

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి. శతావధాని

శ్రీమత్పరదేవతాయైనమః

# శ్రీ మల్లేశ్వర విజ్ఞప్తి

శా. శ్రీమంతమ్ములు నీకటాక్షములు, నిన్ సేవించువారల్ సదా
సేమమ్మొంగని వృద్ధినందుదురు, మున్ శ్రేష్ఠుల్ వృథా సేయు దు
ర్ధీమంతుల్ తమ మూర్ఖదుర్గతకు నెంతేదామె భాగ్యాల్ గదా?
స్వామీ? సర్వమెఱుంగు నీకిదెనమస్కారంబు మల్లేశ్వరా॥ 1

శా. పిన్నల్ పెద్దలటన్న భేదము లవంబేనిన్ గనన్ రామ సం
పన్నుల్ నాస్తిబుజాక్తి పూజ్యము మహాపాపాత్మ కుండిచ్చునో
యన్నమ్మున్ దినకుంట అంకడియు నీకాహార మీయారనో
యన్నా? యెంతల కుంచెటో తెలుపు మయ్యా? తండ్రి మల్లేశ్వరా

మ. అవివేకుల్ తినరాని యన్నములు సేయన్ రాని దుష్కృత్యముల్
భువిలోనాస్తి, వివేకులన్ గలిపి యీ బువ్వంపు బంతిన్ వెసన్
దవులన్ జేయఁగడంగు చుండిరి కటా? తత్పాపముంగూడు నీ
కెవరో యెందుల కర్చకుండెయిడెనీస్స్ దేవమల్లేశ్వరా 3

మ. విసమున్ మెక్కిన మేటి వంచెఱుఁగుమున్ విశ్వేశ యద్దాని కీ
కసుమాలమ్ము నకెంతయంతర మెుగిన్ గర్భష్ఠముల్ పేర్చి పూ
విసముం జూచిన మాత్రఁ దెర్లిపడు దుర్భిక్షంబు ప్రాపించె బల్
వసతుల్ గల్గియు నీకుఁ గర్మగతి దుర్వారంబు మల్లేశ్వరా 4

శా. వేదాభ్యాస పవిత్రకుక్షియగు నుర్వీ దేవునిం గూడ మ
ర్యాదల్ కొందఱు దీని నెట్లో కుడిపింపన్ జాలయత్నించి త
త్స్వోదర్యంగుడిపించి రిప్పటికి నేదో రేపో శేషమ్ము సం
పాదింపంగల రిక్కలిప్రికృతి కెవ్వారస్తు మల్లేశ్వరా 5

శా. నీ కర్మమ్మది కాలియర్చకుని దుర్నీతిస్థితిన్ జేసియీ
దోకున్ దోకెడుకూడు భక్ష్య మగునట్టుల్ బ్రహ్మ నిర్మించెఁబో
మా కేమి చెడుకూడు మెక్కుటకు ? నేమంటౌత మిక్కూటికి
న్నీకున్ గూడ, సహింపఁగావలయు మా నేరమ్ము మల్లేశ్వరా 6

శా. దాసీదాస నిరంతరార్చితులు భూదాసుల్ భవత్సేవకుం
డీ సంపత్తిని నీకెటో నెఱపె నా యేవంపుఁ గైంకర్య మే
తా నైరింపక నిన్నులో మిణుక నేత్రద్దైన్య మొందబ్బెనే
నీ ? నీ ? దేవున కేనిఁ దప్పదుగదా ? చీకాకు మల్లేశ్వరా 7

మ. పసతుల్ తేండ్లిడినట్టి పుండియును నీ ప్రారబ్ధకర్మానసీ
నసితే నన్నమెకాక దుర్మలినతా సాంకర్య కైంకర్య పుం
గసయున్ బాల్పడి "కాకమాంస"మనుశ్లోకం బెల్ల నీయంచె తాఁ
బొసఁగెన్ జింతిలఁ బోకుమీ చెడుఁగెటో పోకున్నె మల్లేశ్వరా 8

శా. హేయాన్నంబిపు డబ్బ నేమియగు ? నీ కెన్నేడు లాయెన్ హృదా
హ్వాయమ్మో రుచిరాన్నమబ్బె నిజమున్ వాక్రుచ్చు మో దేవ ; యే
సాయాహ్నమ్మున నీకు దీపమిడెనో ? చర్చింపు మింతేల ? నీ
కీయాపత్తెపుడేని దప్పునొకో ? మేమీక్షింప మల్లేశ్వరా 9

శా. కూరల్ పప్పును నేయి యప్పమును రక్తుల్ గూడ భక్షింపనే
సారస్యమ్మును లేపి యత్తినని భక్ష్యమన్నెని కౌర ? దు
ర్వారంబీ దురవస్థ రాజపనియింపన్ మాని దేవాలయం
బారన్ జేరినఁగాని మానదొకో ? నీకాహమమల్లేశ్వరా 10

శా. దీపం బుంపమి కంత చింతిలమునూ ? దేవా ? భవత్ఫాలనే
త్రాపారాగ్నియె వాలునప్పనికి నీకాహారపుంబట్ల నే
లోపమ్మున్నది యున్నియుంగలవట బ్లింగస్థ జిహ్వాస్థలిన్
దాప్రెపై నిల్చెళ్లానెక్చయంటినుట సంప్రాప్తించె మల్లేశ్వరా 11

శా. ఏసంబంధములేని గేస్తుచెటులే నేకూటికే సగ్గమై
దోస మ్మెంతగఁ గూర్పెరర్చకుఁడు నీతో నిత్యసంబంధి యే,

యీసోలోగాని హేయమున్ గుడిచి నీ కీయేమమున్ గుద్దునే ?
నీ సత్తన్ మదినమ్మఁదన్ను నుడియే నిక్కమ్ము మల్లేశ్వరా 12

శా. గ్రామస్థుల్ నిను దైవమంచెఱిఁగి జంకన్ జొచ్చిరేకాని నీ
సామర్థ్యమ్మది యెంతయో యెఱుఁగుటన్ జంకండు పూజారి యో
సామీ ? లింగము రాయి గాఁదలఁచెనో సత్తా విశేషమ్ము లిం
దేమేనిన్ గలవేని యింతతెగునే యిప్పట్ల మల్లేశ్వరా 13

మ. సుర ద్రాఁగున్ దినునంజుఁడం చొరులకున్ జూపించు నత్యస్వరూ
ప రసమ్మున్ భవదర్చకుం డెఱిఁగియున్ భావమ్ము వంచించి యి
ద్దురితంపుం జెడుకూడు నిన్నుఁ గుడిపెన్ దుర్దర్పసర్పమ్ముచే
గఱవంబడ్డ కతానఁ దానొడలెఱుంగన్ లేమి మల్లేశ్వరా 14

శా. ఎన్నాళ్ళీ చెడుకూటితో మనెదవో యెన్నాళ్ళు పెంజీఁకటిన్
విన్నాణమ్ము దొరంగి వర్తిలెదవో ? విశ్వేశ ? పాపద్వయం
బెన్నం డున్నను వీడునో ? సిరులునీ కెట్టబ్బునో ? తెల్పుమో
యన్నా రాయివి కాక దేవుఁడవె నీవైతేని మల్లేశ్వరా 15

శా. నీ నేత్రాగ్నియె నీకు దీపమనుచు న్నేనంటినే కాని యు
ల్లేనినిన్ను గుడికెవ్వఁడేనిఁ జనుచో నిక్కట్టు వాటిల్లు మున్
సూనాస్త్రుం డరుదెంచి రూపఱఁడె ? యోశూలీ ? విచారించుచో
నీ నేత్రాగ్నిని మూయుటే హితమటుల్ నేమింపుమల్లేశ్వరా 16

మ. కనులన్ మూసుక కొంత కాలమెటులో గాఢాంధకారమ్మునన్
మునుకల్ వెట్టుచునుండు మెట్టుల నొయీ ముప్పంతటన్ దీఱునె
ట్లని ప్రశ్నింపకు మర్చకాత్మజుని బాల్యంబంతలో పీడ వా
నిని వర్ధిల్లఁగఁజేసి బాగుపడుటే నీతెల్వి మల్లేశ్వరా 17

మ. నమకమ్మున్ జమకమ్ము సూక్తములు నీనామమ్ములు న్నీదుపెం
డ్లము నామమ్ములు వానికి న్నొదువు మే"లా"యుక్కుయున్ వానిచే
నెమ కంజేయకు కోర్టులన్ మఱఁగుచో నీకొంప మున్గుంజుమీ
నిముసంబేనియు వాని నేమఱమియే నీబాగు మల్లేశ్వరా 18

మ. పదిగంటల్ గద ? కోర్టుపై మదియునీ పాదార్చనాసక్తియున్
గుదురంబోవుటయెట్లు ? పండి, యదినీకుంజూపి, తామెక్కి త
న్నెదురుంజూచెడి పారటీలగమితో నేనాఁటికానాఁడె త
ప్పదు కోర్టేగుట, యర్చకత్వమెటులో వాకుచ్చు మల్లేశ్వరా॥ 19

శా. వేతొండూర నివాసమయ్యెడ నెటోవేళేచెనేయన్మ, పైఁ
దీరంగావలెఁ గాల్యముల్ పయిటయల్ దేరన్వలెన్ రావలెౕ
సారాంశమ్ములు పారటీలకెటుకన్ సల్పన్వలెన్ స్నానమీ
పై రాజన్వలెఁబొయ్యి కోర్టిచటికిన్ బల్దవ్వు మల్లేశ్వరా॥ 20

శా. ఏతంబెక్కినవాని ఫక్కిగద? యీయీనీదుపూజాభరం
బీతంటాలును సంధ్యలోనయిన సత్కృత్యమ్ములున్ వంటయుం
బ్రీతిన్నీడు సమర్చనమ్ము నెటుపాప్తించున్ మనుష్యుండె కా
దోతండ్రీ ? యని దేవుఁడేనెటులు సేయుందెల్పు మల్లేశ్వరా॥ 21

మ. అనృతమ్ముల్ మునుసంత చెప్పినవి తానానాఁడు రువ్వొచ్చి సా
క్షిని నిర్భీరు నొనర్పఁగావలయుఁబైఁ "గేనెట్టులౕ గెల్తు మం
చును బార్టీనుసికొల్పఁగావలయుఁ బైసొమ్మెంతయో కొంత క
ర్చున కంచున్ గొనఁగావలెన్ జనవలెన్ జూ॥ కోర్టు మల్లేశ్వరా॥22

శా. ఎన్నో సృష్టులు సేయఁగావలయు నెన్నేఁగల్పనల్ సత్యమే"
యన్నట్టుల్ లగియింపఁ గావలయు నీయూయాసపుంగోలలో
నిన్నున్ నన్నునుజూచువారెవరు ? మన్నింపన్ భజింపన్ యజిం
పనైవేద్యమొసంగ వీలెటుఘటింప న్వచ్చు మల్లేశ్వరా॥ 23

మ. అనృతంబాడని గొల్లబోయలకసత్య ప్రీతిగల్పించి వి
ప్రునియీనాముకుఁ గొక్కువెట్టి సుతుపుల్ బోధించియాఘామిలో
దనకున్ భాగమునేర్పరించికొని యీతండిప్డు వర్తించు వ
ర్తనకు న్నీధగునర్చనక్రియకు నే తంపెట్టు మల్లేశ్వరా॥ 24

మ. తనపూర్వుల్ నినుఁ బూజసేసిరికదా ? తచ్ఛుద్ధచారిత్రముల్
కనివిన్నట్టిఁడె యీతఁడిప్టిటులు నిన్ గాటించు చున్నాఁడె టో

ధనమార్జించునకాని యుక్తముగఁదద్ద్రవ్యమ్ము వెచ్చింపమిన్
మనుకాలమ్మునరాదు నీదయిన యమ్మాన్యమ్ము మల్లేశ్వరా॥ 25

మ. కొడుకున్ దానును రెండుపొట్ట, లిఁకఁ దక్కుం గల్గువారెవ్వరున్
గుడువన్ గూటికిలేరుగేహమున, నీకుం బెట్టితానెంత ని
ల్కడగా వర్తిలవచ్చు ? నప్పులవృథాగా బెంచఁగానేల నీ
మడిమాన్యమ్ములమీద నీతనికిస్వామ్యమ్మున్నె మల్లేశ్వరా॥ 26

శా. పందల్ పూర్వపుటెక్క, నేఁడనిన వేల్వచ్చున్ జూసి ? భూమిపైఁ
జందాలున్నవికొన్ని, నీవెఱుఁగవే ? శశ్వత్సమారాధనల్
నందాదీపములేమి కేకతము ? మానాఁడిట్లు పాటయ్యె నీ
చందమ్మియ్యది మాదులోపమెయగున్ సర్వమ్ము మల్లేశ్వరా 27

శా. మాలోపమ్మునుకోఁక శక్తికొలఁదిం బల్మారుయత్నించియే
వీలుంగానకమిన్నకుంటి, మతఁడు ద్వేలుండు గ్రామమ్ములో
మాలోమాకనుకూలభావమది సామాన్యంబు, నీవింతయుఁ
నీలోఁజాలనెఱింగి సైఁపగదె మానేరమ్ము మల్లేశ్వరా॥ 28

శా. దేవస్థానపు రూలుసున్నదఁటయోదేవా ? తదాధారపున్
జేవన్నీదగునర్చకుండు వినయశ్రీదాల్చునేమో ? మహీ
దేవుల్లోనగు గ్రామపుంబ్రజలునీ తిండిన్విచారింపరే
జావోపాపము ? మెక్కుచుంటివదియున్ స్వల్పంబుమల్లేశ్వరా॥ 28

మ. పరమేకొన్ని యిహమ్మెకొన్నియుభయప్రాప్తిన్ బ్రసాదించునే
చరణారాధన మట్టిదీనికొఱకే జన్మించు ప్రాణుల్ మహ
త్తర సౌభాగ్యనిధుల్ గదా ? సుఖముగాఁద్వత్సేవఁ బావించి స్వ
ర్గరమన్ బొందక యర్చకుల్ చెడుట ఘోరంబయ్యె ? మల్లేశ్వరా॥ 30

మ. ఒకచోనేఁగఁ బనేమి ? యర్చకునకేయూరేమి యైనన్ భవ
త్ప్రకటాంఘ్రిద్వయపూజకున్ వలయు తత్తత్పత్రపుష్పాది ప
స్తుకదంబమ్మును సేకరించుకొనుచుఁ శుద్ధాత్ముఁడై నిన్నుఁ బా
యక వర్తించుట భుక్తిముక్తు లిడుఁగాదా ? తండ్రి ? మల్లేశ్వరా॥ 31

మ. తన యంతన్నినుఁ గొల్వకున్న నితరుల్ తన్నుందురం చేనినిన్
దినమున్ గొల్చెడి యర్చకాన్వయమునందే పుట్టి పెంపొందఁ గాం
చిన వారిణిన్ సుకృతాత్ముఁగాఁ దలఁచు మత్సిద్ధాంతముం గూడ నో
యనఘా నీదగు నర్చకుండు మననీఁ డయ్యయ్యో మల్లేశ్వరా॥ 32

మ. ప్రతిబంధమ్మనసేని నీదగు సమర్చన్నిత్యమున్ సల్పువాఁ
డతి న్యాత్ముఁడటన్న నానుడికి దేవా? వ్యాసముఖ్యుల్ మహా
యతులాధారము దేవదేవునెటులే నర్చించుచే పుణ్యుఁడం
గతి యట్లబ్బియుఁ జేయకుండుటది దుఃఖప్రాప్తి మల్లేశ్వరా॥ 33

మ. "ధనముంగొంచుఁ బరార్థమర్చనమునింద్య" మ్మంచు శాస్త్రమ్ము లా
డును గాకం మలకొప్పరా దొంగలనెట్లో పొట్టకై కొల్చు పె
ద్దనికోతక్కినఁ దప్పరాదుకద? యప్పాటున్ భవత్సేవయం
దొనరించందగువాఁడు ధన్యుఁడననొప్పో? తప్పో? మల్లేశ్వరా॥ 34

మ. క్షమనేవృత్తియుఁ జేయనెవ్వనికి సంసారంబు దుస్సాధమా
శ్రమ మన్యత్రనొనర్చుకన్న భవదర్చన్ సల్పఁజేకూరఁ గీ
ర్థముస్వార్థమ్మునుగూడి వచ్చుటగదా? తద్భాగ్యమబ్బంగన
క్రమమార్గమ్ములు ద్రొక్కుటెంతయును దౌర్మార్గ్యంబు మల్లేశ్వరా॥

మ. ఫలముల్ లోనగు సర్వవస్తువులు దేవప్రీతికై యుత్తమం
బులుగాఁ గైకొని యాత్మసన్నిధికి భూపుల్ బీదలుంగూడ న
గ్గలపున్ భక్తిని దెచ్చియిచ్చెదరు భాగ్యంబింతకన్నన్ మను
ష్యులలో నెవ్వనికున్న? దర్చకుఁడు ధన్యుండోయి మల్లేశ్వరా॥ 36

మ. ధరవాణిజ్యము లాభకారియనుచున్ దక్షుల్ ప్రశంసింతురం
దరయన్నిత్యము సత్యహాని పరితివాక్యమ్మందుఁ గన్పట్టుటన్
బరమేకాక యిహమ్ముఁగూడఁ జెడుదేవా? నీదు పాదార్చనా
ధరమేయుక్తమొ? వర్తకంబె వరమో? వాక్రుచ్చు మల్లేశ్వరా॥ 37

మ. హలవృత్తిన్ గయికొందమన్నను బహుప్రాయుల్ పశుల్ సేవ్యతా
స్థలముల్ గాఁ గనుటబ్బు పిప్పిలకుఁ దద్వ్యాపారమాపత్సమా

కలనీయమ్మని చెప్పఁడే మనువు త్వత్కైంకర్యముం బోలనీ
యిలలో నొండొకవృత్తి యెయ్యెడల లేనేలేమ మల్లేశ్వరా. 38

మ. నృపసేవాపరులొందు కష్టములు వేఱే చెప్పఁగానేల ? ఐల్
త్రపపుట్టున్ స్మరియించుమాత్ర: "నసిధారావ్రతాహన" మ్మంచుమున్
వ్యపదేశింపరె ? వండితుల్, సుఖము త్వత్పాదార్చకత్వంబె ? యే
యపకారమ్మునులేదు దీనఁ, బరమో ? ప్రాప్తించు మల్లేశ్వరా॥ 39

మ. ఇఁక భిక్షాటనవృత్తి : దోషమొకఁడే నీ వృత్తిలో లేద పొ
ట్టకునప్పప్పటి కంతొ యింతొ సమకూడన్ గల్గు నిద్రాన ; ని
లకు సంపాదన గాపునబ్బదిదియున్ భాపత్కపాద ద్వయా
ర్చకు వృత్తిన్ గడపంగ నేర దతినిస్స్వంబౌట మల్లేశ్వరా॥ 40

మ. కలవింకన్ బలువృత్తులెయ్యవియు నీ కైంకర్యముం బోల వీ
ఫలవంతమ్మగు వృత్తి పాల్పడియుఁ దాపవ్యాపృతింబోవు ని
ష్ఫలులం జూచి విచారమందవలెనో? సంతోషముం బొందఁగా
వలెనో? యిందెది యుక్తమో? నుడువుమప్పా? మాకు మల్లేశ్వరా॥

మ. సుకృతమ్మున్ దురితమ్మనల్పెడి మనుష్యున్ జూచి యామోదమున్
బ్రకటింపన్ బ్రకటించువాని కచటన్ భాగమ్ము చేకూఱు. న
ర్చకుఁ నుత్సేకము మాకటుండ నది దుస్సాధమ్ము నీకేని, యం
దుకు నామోదములేమి తెల్పుటకె యీ దుఃఖమ్ము మల్లేశ్వరా॥ 42

శా. గ్రామార్థమ్మయిరాదె ! నీకిట గుడిన్ గట్టించినాఁడెవ్వఁడో
స్వామీ : వీరినిమిత్తమర్చకుఁడు నేర్పాటయ్యెఁడిల్లోపమీ
గ్రామమ్మున్ ఘటియించుఁ, గావున నుపేక్షన్ జూపఁగారాదు నీ
కో : మా యూరననేల ? గుళ్లె కఱవా ? కోట్లుండు మల్లేశ్వరా॥ 43

శా. మా కోసమ్మిట నీవు కట్టువడి గ్రామస్థుల్ విచారింపమిన్
"గాకల్లోక" పు టర్థమున్ గుడుచుచున్ గష్టించుచున్నావు నీ
కో : కాశీముఖదివ్యతీర్థములు పెక్కుల్ మాకు నీవేంచో
నీ కుగ్రామనివాసమో ? భరము గాదే దేవ మల్లేశ్వరా॥ 44

శా. నీ కష్టుల్ గడుఁ బ్రీతిపాత్రములగు న్నీయర్చకుం డెట్టులో
నీ కవ్వానిని గట్టి పెట్టెఁగద ? వీనిం బట్టి యేనిన్ సదా
యీ కుగ్రామ నివాసమర్హ మగునీ కిందెందు కేనుండినన్
మా కామాత్రపుచాలు నయ్యదియ కామ్యంబయ్యె మల్లేశ్వరా॥ 45

మ. సకలంకుండగు చంద్రు నంకమును నిష్కాసించి తల్లేఖహే
లకునై శీర్షమునన్ ధరించెడి భవల్లాలిత్య మీ నీడున
ర్చకు నెట్లో లబితుం బొసర్చి తగునర్చల్ పొందఁగాలేదె ? దు
శ్శకమే ? నీ, కిటులెందుకో గద ! యుపేక్షాబుద్ధి మల్లేశ్వరా 46

శా. హాలన్ బోయెడి దాని నెత్తి నిడుకోఁ గానేల ? యద్దానిచేఁ
బాలంబోలుటలానకు న్నలు పనల్పం బూన్పఁగానేల ? యీ
గోలం జిక్కి పవిత్రులన్ జెఱుప దుష్కోపాసన శ్శీల పుం
జాలై బాగఱనేల ? నీవెఱుఁగుచో వాక్రుచ్చు మల్లేశ్వరా 47

మ. కలికాల మ్మిది దేవతా మహిమమే కానన్య మేకాదుదు
ర్బల మిప్పట్టున నట్టిచో స్వకుల మర్యాదల్ చ్యుతిం దాల్చుచు
ర్మలినత్వప్రతిపాదకమ్ములగు కర్జమ్ముల్ పృథాఽహంకృతిన్
బలవంతమ్ముగ సల్పి నిన్నుచటఁ గల్పన్ మేలె ? మల్లేశ్వరా॥ 48

మ. కుల భేదమ్ములు లేని నీకుఁ గుల సంకోచమ్ము బ్రహ్మర్షి ప
ట్యాలె కల్పించిరి సమ్మతించితివి దుర్దోషమ్ము నీకిప్పుడే
లలి నంగీకృతమయ్యె : నీవా కయెడన్ లక్షింపకున్నన్ విధి
జ్ఞులు విద్వాంసులు నిన్ను నొప్పెదరె పూజ్యుండంచు మల్లేశ్వరా॥ 49

శా. కౌళాచార పురస్సరమ్ముగను సంస్కారుల్ నిసుఙ నిల్పిరే
నీ లోపమ్మది కొంత సహ్యమగుఁ గానీ యట్లు నీయున్కి సం
బాళింపంబడ దాగమోక్త విధి నీప్రాణ ప్రతిష్ఠాది కం
బోలింగ్రాయుట మాకు నీకు నొకటే యోగమ్ము మల్లేశ్వరా 50

శా. సారా చాపలు గేస్తురెట్లో ? అటులేసర్వమ్ము నీవెందునా
చారమ్మున్ గయికోఁదగున్ మిగుల విస్తారమ్ముతో నేమి ? సం

పారం బేగతి విప్రుఁడీఁడునొ పర్రి ప్తమ్మైన నేమమ్ముతో
నారీతిన్ గయికోని నీకు నగుఁ బాప్రియశ్చిత్తి మల్లేశ్వరా॥ 51

మ అదె సంప్రోక్షణ మంత్రము పెట్ట లిపు డయ్యాచారమున్ సల్ప త
ప్పిదము న్నీదగు నర్చకుండు సినుఁగుచున్వేన్ దానికి న్నీకు స
మ్మదమో? కాదొ? యొకింత తెల్పఁదగు నమ్మాలిన్యమున్నైఁతుచే
నెదియు న్నీయెుశక్తి లేమి విదితంబేయౌను మల్లేశ్వరా॥ 52

మ. ఎదియుం దెల్పక మిన్నకున్నయెడ నీవీ యర్చనన్ రోసి యీ
పదమున్ వీడి మతొక్కచోటి కిటమున్ బ్రస్థానమున్ జేసిన
ట్లైన నూహించెద మట్టులీ పటుగు మాటేనిక్కమే యైననీ
కెమరై నీఋణదాత లడ్డికొని పోసిరయ్య? మల్లేశ్వరా 53

శా, మాలిన్యమ్మున కొప్పఁజాలని యెడన్ మాకోసికిన్ రాక సే
పిరాతత్త్వ మహత్త్వ మర్చకున కోలిన్ దెల్పి దుష్టాత్ముఁగాఁ
బాలింపక బ్రియతింపు మూరక యెటో పాటింగనుం కింపనిన్
జాలన్ రోయుదు రుత్తమప్పులు దెసల్ చాటించిమల్లేశ్వరా 54

మ. భవదీ యార్చకునంద నొండొకఁడు పాపవ్యాప్రుతుండుండిదు
ర్వ్యవసాయమ్మునకున్ గడంగు కతనన్ గ్రామస్థితుల్ నేయు స
ద్వ్యవసాయమ్ము ఫలింపకున్నయది యెక్కా పాపమేదేవ నీ?
యుపయోగమ్మునకు న్నిమిత్త మిదినీవాలింపు మల్లేశ్వరా 55

శా. ఈ దుష్టాత్మునకున్ గురుండనినఁ గానీ దేవుఁడంచున్నఁగా
నీ దోషంబసి కాని యన్యమని కానీలేదు దుష్పాపుఁడుం
బేదోలోఁగొని గ్రామమున్ జెఱుపఁ దానెల్లప్పుడున్ దుష్కృతుల్
కావన్నన్ వినకే యొనర్పఁ గడఁగున్ గష్టించి మల్లేశ్వరా 56

మ. గత మందిచ్చిన భూమి దానమునకున్ గర్వించు నభ్యంతర
స్థితి గ్రామమ్మున నున్న పంతులపయిన్ ద్వేషించుఁ బైశున్యమున్
వితగాఁ గైకొని దుష్టులన్ బుధులపై ద్వేషింపఁగాఁ జేయుదు
ర్మతి యివ్వాఁడె త్వదర్చకున్ జెఱపఁ జేరకాదీసి మల్లేశ్వరా 57

శా. గ్రామమ్మందలి మాల మాదిగలనున్ గష్టాత్ము( డీతం డటం
చేమేనిన్ దను( జెప్పుకో(దగిన దుష్కృత్యమ్ములన్ నిత్యముల్
ధీమందుం దలవా(డొనర్చు గురువున్ దేవుండు లే(డల్లదు
శ్రీమూర్ధన్యున కీతి( దేయద(చె నీశ్రీయమ్ము మల్లేశ్వరా 58

మ. ఉపకారుల్ నృపుతోడ( జెప్పియె మతెట్లో నీకు దీపాదికం
బుపపన్నం బొనరింప నెంచునెడ నీయోగ్యే తరుం డెట్టులో
యపసాక్ష్యమ్మున కాత్మభృత్య సహితుండై సిద్ధ మౌనంచు గ్రా
మపు( బెద్దల్ వెస గీయుచుండి రెటులో మన్నింపుమల్లేశ్వరా 59

మ. కుల విప్రుండని నొజ్జకన్నులెవరో గోదాన మీయంగనీ
చలచిత్తుండల భూమి లాగి కొను నిచ్చల్ పుట్టి(గా( జేసెనీ
మలినుం డిట్టిడు నీకుసర్పకున కుంబట్టౌటచే నూరిపె .
ద్దలు నీదుర్గతి( బాపలేరయిరి తథ్యంబింత మల్లేశ్వరా 60

మ. హలవృత్తి గ్రహణంబె విప్రులకు( దానాపత్తునన్ ధర్మమై
వెలయన్ దానిన లాక యుచ్చెన(టి నిర్వ్రీడాత్ము(డైనాతిగు
ట్టలు కూలింగొని తోల(గా దొడ(గె( గట్టా ? నీమి వాహమ్ములం
గలయంగట్టిన బండితో నెటు(గుదేకా ?నీవు మల్లేశ్వరా 61

మ. కుల మర్యాద నడంచు పాపమునకున్ గోపమ్ముమై(బోయి బొం
కులు నోరాడ(గ( గూసి వంశ గురు నెగ్గుల్ పల్కినై నెన్ని యో
కలుషమ్మున్ పొనరించు కారణము నంగాకున్న నివ్వానికిన్
వెలమోమై కళతప్ప నేమిటికయో ? విశ్వేశ ? మల్లేశ్వరా 62

శా. వేదద్వేషము విప్రవైరము దయావిద్వేషమున్ నిత్యము
ద్వాద ప్రీతి మదద్య మాదృతియు మద్యప్రారంభ సంసక్తి దు
ర్ధీ దౌర్జన్యములోను గా(గలుగు నిర్వ్రీడుండు నీలెంకకున్
దా దైవమ్ము నీకు( దెచ్చెనయయో దైన్యమ్ము మల్లేశ్వరా 63

శా. వా(డున్ వీడును నిప్పు రేకము(సటన్ వాయ్వగ్ని సంయోగమై
మూడెన్ మున్పుత్వదాలయమ్మునకు, నిమ్మార్గాగ్రణుల్ నిత్యమున్

గూడన్ గోష్ఠులయందె మ్రిగ్గెదరు నీకున్ వంట పూటింటనే
కూడీపై ఘటియించు నేమొ యని నాకుందోఁచు మల్లేశ్వరా॥ 64

మ. గురువున్ దైవము లేని శుంఠ హతభాగ్యుండిప్పుడో యింకనో
నరకంపుం దెరువంటి పోఁడిగిన యుష్మత్తుండు నీ వెంకటున్
బరమాప్తుం డలవాని పిమ్మటను నీ పాదార్చకత్వంబొగిన్
జరుగున్నీ కెఱుఁగంగఁ జెప్పితిని దే సత్యమ్ము మల్లేశ్వరా॥ 65

మ. అలవాఁ డెప్పుడు పోయి నాకౌదవుని య్యార్తిన్ దొలంగించునో?
యెలమిన్ జెప్పుమటందువేని విసుమో యీశాన? సర్వజ్ఞతా
కలనంబుండియు నన్నుఁ గోరితివిగా? కానిమ్ము పాపమ్ములన్
నలుపంనినబూదేటె కుండునె? భవిష్యత్స్రష్ట మల్లేశ్వరా॥ 66

మ. ఎవఁడున్ దానొనరించు కర్మముచే నే పొందుటల్ సృష్టులల్
ధ్రువమేనన్ మనశుంఠ నేయు పనులెందున్ దుంటరుల్ నేయు న
ట్టివిగా నున్నవి వీనినెల్లరును దిట్లేతిట్టుచున్నారు స
ర్వ విధాలన్ జెడుకాలమే దరికొగిన్ రాఁబోలు మల్లేశ్వరా॥ 67

శా. పావిన్ జూడని వర్తనంబు కులవిప్రద్వేషమున్ దేశికున్
భూవంద్యున్ దురితమ్ములాడుటయు దుర్భోషల్ దురాచారులన్
సావాసమ్మునఁ జేరఁదీయుట మొదల్ చండాల దుర్వృత్తియున్
దేవా? నీకుపకారమున్ నలుపకున్నే? తెల్పు మల్లేశ్వరా॥ 68

మ. కులవిద్యల్ నశియించుచున్నవని పాప్రిజ్ఞుల్ వానికై నేయు న
ల్లలితంపుంగృషి నడ్డుపెట్టుటకు నిర్లజ్జుండు దుశ్శీలుఁడై
"కలికాల"మ్మని యెల్లరుందెగడ దుష్కర్మమ్ముకండూనె ని
ప్పలుగాకిన్ జెడఁదీయు నీప్పని యొనర్పంజాలు మల్లేశ్వరా॥ 69

శా. నీయాంతర్యమెఱుంగనో! యెఱుఁగదో! నీవెంకమాటంకయున్
మాయావ్యాపృతిఁ దప్పు "కేసు" నొకఁడున్ మాపేఁదనస్పష్టించిర
త్యాయాసమ్మున సత్యమి ష్టపెకృతి వ్యాపారికిం దెల్పి నీ
వీయుదిక్కుల్ఁ గూలఁదోసియెపె మదిమ్మేదంగ మల్లేశ్వరా 70

మ. అటుకావింపవయేని యాచెనఁటు లన్యాయంపు దుష్కల్పనల్
ఘటనానైపుణి నెట్టులో పొలిపి యేకర్మానకున్ బోక దూ
రటకుల్ గాక మెలంగు గేస్తులను మేరస్ మీఱి బాధింతు రె
ప్పటికిన్; దేవరచిత్తమాపయి విధింపన్ జాల మల్లేశ్వరా॥ 71

శా. దొంగల్ బాధకులో గృహస్థతతికిన్ దుష్కల్పనానల్ప వా
గ్భంగున్ బాధకులో గణించినయెడన్ స్పష్టమ్ముగున్, మేక వ
న్నెంగన్పట్టు పుఱన్ కుకల్పకులు నీనేర్పెల్ల నిద్రోహులన్
గుఱ్ఱుగం జేసెడి పట్లనే నెఱపి మొఱ్ఱక్కున్ గొన్మి మల్లేశ్వరా॥ 72

శా. పూజార్హున్ వృథగా గురున్ దెగడి తాఁబూజారి నర్పించుటన్
తేజశ్శూన్యశకార యేమగునొ? మాదేబన్నగుత్తింపఁబోఁ
డీజాడ్యమ్మది వెంటనేయెపిరె నిందేమౌనొ? మాజాల్మడు
ల్శ్రీజాత్యస్థత కానవీయదియయో? శ్రీకంఠ మల్లేశ్వరా॥ 73

మ. పగటన్ దల్లియు రాత్రి భార్యయుగ నిప్పాపుండు వర్తించుదు
ర్భగుఁ డిట్టానికి భార్యయేమి కతమో? ప్రాప్తించె సచ్ఛీల యా
సుగుణంపుం గని కార్తి గల్గుననినీచున్ వీని భక్షింపఁగాఁ
దెగఁ దక్కాలుడు గూడ సత్యమిదివో దేవేశ మల్లేశ్వరా 74

శా. భార్యాయోగ్యత గల్గియుఙ్ జెడిన దుశ్చారంభులన్ మున్నుదు
శ్చర్యా ధుర్యుల నెందఱఙ్ గనము దోస్సారమ్ము మైఁబాపుం
గార్యమ్మున్ పొనరింప భార్య తెటులాఁ గన్నెర్త్తు రుద్రిక్తదు
ర్మర్యాదాకలనంబులేరినయినన్ మన్నించెంచు మల్లేశ్వరా 75

శా. కాఫీ యిట్టెనయఙ్ దినన్ మరిగి యాకష్ట ప్రచారుండు దు
ర్లాపుండెట్టులొ పిల్లినెల్కపయినెల్కన్ బిల్లిపైఁబెట్టి తా
నేపాట్లో పడుచుండు వీని కువరంబే సర్వమున్ ధార్మికుల్
శాపాస్త్రిన్ గని వీనిపైఁప రెవరో శాసింతురి మల్లేశ్వరా॥ 76

శా. నేనే సత్కవినేని వాఁడు ఖలుఁడేనిఙ్ నేను దక్షేమసం
శానం బెంతునయేని వాఁడు ననుఁ దద్దన్ దిక్కలం బెట్టఁగా

లో నూహించునయేని నీ పఖిల మాలోకింతువేనిన్ దద
జ్ఞాన మ్మెల్లను బట్టబైటఁబడు నిక్క మ్మింత మల్లేశ్వరా॥ 77

శా. దేవాగారపుమేలు గోరి మది యత్నింతున్ ద్విజన్మాగ్ర్యవి
ద్యావిర్భూతికినై యతింతు నుభయ మ్మవ్వాఁడు ద్వేషించు నీ
ద్వైవిధ్యమ్మున నేరికిన్ జయము సంప్రాప్తించునో? చూత మో
దేవా? ధర్మమెహా జయింపవలె నెందేఁ గాని మల్లేశ్వరా॥ 78

మ. గురులన్ హేళనసేఁత సత్కృతుల కెగ్గుల్ పన్ను నారోఁత త
స్కరులన్ లాలనసేఁత పిట్ట కతిరిక్తంబైన పెన్మ్రోఁత యీ
కొఱకున్ మాలినప్రేతకున్ సహజమై ఘూర్ణిల్లు నీ శుంఠ దే
వరయుచ్చైర్గతి కంతరాయ మిది సంభాళింపు మల్లేశ్వరా॥ 79

మ. ఎఱితోలున్ మిడిగ్రుడ్లు పెల్లమొగమై యే తెల్వియున్ లేక న
ల్పురలోనన్ నగుఁబాటుగా మెలఁగుచున్ లోనైన శంకింపకే
పరిభావమ్మున కేని దాల్చుడు పశుప్రాయుండు నీ లెంకకున్
బరమాప్తుండఁట? యేమి లోప మిఁక నవ్వా? నీకు మల్లేశ్వరా॥ 80

శా. నీకున్ మిత్త్రుఁడు గుహ్యకేశుఁడు గదా? నీలెంకకున్ దత్పద
ప్రాకట్యమ్మున కర్హుఁడైన యతఁడే ప్రాపించె మిత్త్రుండు మీ
యేకత్వ మ్మిటులుంటి దౌ కతన నీ కిష్టుండె నీ లెంక; వాఁ
డే కాలుష్యము వెట్టినన్ సయిచె దీ విట్లౌట మల్లేశ్వరా॥ 81

శా. నా యత్నంబు త్వదర్థ మిక్కృతికి విఘ్న మ్మెట్టులో కూర్ప ని
మ్మాయాపుల్ పరియతింతుర్ చోరజనులన్ మన్నింతు రెంతేని నీ
శ్రేయం బే గతి నిల్చునో? యెఱుగనీ చిత్తమ్ము దుర్జ్ఞేయ మా
మ్నాయధ్యేయ? యుపేక్ష కూడదు సుమీ నాపట్ల మల్లేశ్వరా॥ 82

శా. దొంగల్ వంచకులున్ బృథగ్విధగతిన్ ద్రోహమ్ము నూర్చాల్పు చో
భంగమ్మింతగ నుండ దొంగదొరలు ప్రాపై ద్రోహముల్ సేయుచో
భంగ మ్మెట్టిదొ నీ వెఱుంగవె? పృథాపాల్మాలుటల్ కూడునే?
పొంగారింపఁగదయ్య? పీఁడ్రదయురహమ్ముం బ్రమించి మల్లేశ్వరా॥ 83

మ. కుజనున్ బొంగడఁ గించునట్టిపని నీకున్ గష్ట మేపాటి ద
య్యా? జడత్వమ్మున వాఁడు దర్పివికొను గర్తానీక మం దొక్కటన్
వృజినాత్మున్ వెసబుద్ధిపెట్టుపనియున్ వ్రేఁగొక్కొ నీమాంద్యమా
ర్యజనుల్ మెచ్చరు నిద్రమేల్కొనుము శీఘ్రమ్ముంక మల్లేశ్వరా॥ 84

మ. ఒకచోఁ జిక్కెయె యుండె నింక నొకచో నున్నాఁడు చిక్కంగ నీ
వికలాత్ముం డధికారిచేత నిజమున్ వీక్షింపఁగా జేయు మీ
చకితుడంతటఁ గొంత చక్కఁబడు నీ చండాలుఁ డ్రేరేచుపా
తకునున్మత్తత నే నడంతు నటుమీఁదన్ దేవ మల్లేశ్వరా॥ 85

శా. నీ వం తీమరితాత్ముఁ డా హతకుఁడో నీ భార్య యార్యామహా
దేవీభాగము, దున్నరక్కసున కాద్యమ్మప్పుండు దీటౌను నా
కై విశ్వేశ్వరి వానిగోత నిడు నే నాయమ్మహార్యక్షమం
చీ వే చక్క నెఱుంగు దింకఁ గొద వేమీ? తండ్రి మల్లేశ్వరా॥ 86

మ. అధికారస్థులయందు నెందు భవదీయాంశమ్ము వర్తిల్లు స
త్పృథుమార్గుల్ పొనరించు కల్పన లసత్యం బెల్ల నల్లంతఁ ద
ద్వ్యధసన్మానసదర్పణమ్ములయెడన్ దోఁచున్ ధ్రువం బన్న య
వ్విధ మిప్పట్టునఁ దెల్పఁగావలయు నో విశ్వేశ మల్లేశ్వరా॥ 87

శా॥ నీ యున్కిన్ మఱి పాఠశాలయునికి న్నిం కెంక మాకుంకయున్
రోయంబూనుట తెల్లమయ్యె నయయో? రుద్రుండవై దుర్మద
స్వాయద్దుష్కృతుల న్నివారణ మొనర్పన్ గొంకుచున్నాఁడ వి
ట్లేయైనన్ గృహమేధివర్గమున కేదీ? దారి మల్లేశ్వరా॥ 88

మ. జముఁ డున్నాఁ డని యీ నృశంసకులు లేశ మ్మేనియున్ గొంక ర
క్రిమమార్గమ్ములు వెల్లి ద్రొక్కెదరు సిగ్గా? లేదు నిష్ఠీవముల్
తమ మోరన్ బడిమందియున్ గురియ ఖేదం బన్నదా? లేద యీ
కుమతుల్ పుట్టినపుట్టు వెట్టిదియొ? కన్గోవయ్య మల్లేశ్వరా॥ 89

మ. కొమరున్ రోగవిముక్తుఁ జేయుమని మ్రొక్కుల్ మ్రొక్కితిన్నీదు పెం
డ్లము కామేశ్వరి కా జగజ్జననియున్ నాకోర్కి పూరించె గ్రి

మమహారోగము వాపు మం చిపుడు నిం(బ్రార్థించెద న్నీమ చి
త్తము నాభాగ్యము పిమ్మటన్ దగదు మాంద్య మ్మిం దు మల్లేశ్వరా.

మ. కలరా గాని మశూచి గాని మతి రోగా లేవియేఁ గాని యీ
ఖలచిత్తుల్ బలె గ్రామమున్ జెఱుప నీ కర్మశ్చపాకద్వయిన్
జలమాటింపఁగదయ్య? గేస్తులకు నాపత్కారు లీ తుంటరుల్
నిలు వెల్లన్ విషపుంజముల్ నెఱపుమీ? నీ చూపు మల్లేశ్వరా॥ 91

శా. గ్రామక్షేమముఁ గోరి తేని ఖలులన్ గావింపుమీ శిక్ష నీ
క్షేమాత్రిమ్మను దాన రక్తి యది లేనేలేనిచో లేశమున్
మా మొఱ్ఱల్ పనిసేయ వట్లని యెబో మాంపమ్ము మే మూనరా
దేమో నీ దయ గ్రామరక్షణము నీదే తండ్రి మల్లేశ్వరా॥ 92

మ. ఎపుడు న్నాకుసికొల్ప దేమి కతమో? యీలాటినీచాత్ములన్
గపటస్వాంతులు వాండ్రు స్వీయ మగుతత్కారమ్ములం బట్టి ని
ష్పపయిన్ దూఁకెడిపుర్వులట్లు వృథగాఁ బొంగాఱి నిష్కారణ
ప్ర్మపకీర్తిన్ ఘటియింత్రు జాతకఫలంబా యిద్ది మల్లేశ్వరా॥ 93

మ. కలహంబే ఘటియింపఁబోకు మది శక్యం బౌనె? నా కన్న నీ
చులఁతోఁ గూర్పకు మయ్య? క్రొమ్ముక్కుదను సంశుద్ధాత్ములౌవారితోఁ
గలహం బబ్బిన నబ్బుఁ గా కదియుఁ దాఁ గల్పింపఁగా నేర్చు ని
ర్మలకీర్తిన్ నిను వేఁడు టీయొకటి సుమ్మా? దేవ? మల్లేశ్వరా॥ 94

శా. నీచంబో ఘనమో మఱెట్టి దయినన్ నీయూర జన్మించె నీ
కాచమ్మెల్లరు దీని వజ్రిఘని రేకర్మానసోలోకం, లీ
పేచీకోరు లసూయకున్ గడఁగుచుం బెంపాఱుటల్ పూర్తిగాఁ
దోఁచెన్ దీనికి మానసంబు మిగులన్ దుఃఖించు మల్లేశ్వరా॥ 95

శా. గవ్వన్ జేయని వాండ్రితోడ నఁట? వెంకన్నఁట? తానంట? యీ
చివ్వన్ జేసెడి నంట? ప్రాజ్ఞులకు నీ చెయ్యాల్ రుచిం గొల్పునే?
నవ్వన్ జల్పెదుఁ గాక పెండ్రినెటులో నాపైకి రప్పించి యీ
అవ్వన్ అట్టును గూర్చుదేపరడి నేరం బయ్యె మల్లేశ్వరా॥ 96

మ. అనిమిత్తమ్ముగ నాపయిన్ దెగి యనేకాన్యాయముల్ సేయునీ
యనయుండున్న సదస్సునన్నిలుప నే నన్నమ్మ నీఁ దుష్ప్రపం
క్తిని బోసేయను దీనిఁ దప్పునెడలన్ దిందున్ శ్వపాకాన్న మీ
జననంబంతకు సిద్ధియే ప్రతిన సాక్షాద్ద్రష్ట మల్లేశ్వరా॥ 97

మ. అరియై నా కభివృద్ధిఁ జెందిన నయుం డన్నన్ ఘువిన్ సున్న తెం
పరి పీఁచెట్టుచొ మవిరిపుత్వమును సంపాదించుకొన్నాఁడు తుం
టరి తానై కొఱవిన్ దనంత శిరముటంటన్ గోఁకికొన్నట్టు లి
మ్మొఱకామూలము సుర్రిక్కి నా కపశయమ్మున్ దెచ్చు మల్లేశ్వరా. 98

శా. ఏపాఁ డుండెడి గ్రామ మంచునికియే యేమమ్మగాఁ దోఁచునో ?
ఆపాఁడుండెడి వీధిఁ గాక మఱినా కాపై పుసండే గృహం
బీ వేర్పాటటు చేసితో యెఱుఁగరా దీ కీలకం బిందు కో
దేవా ? కారణ ముండితీరవలె నేదే నొండు మల్లేశ్వరా॥ 99

శా. ఏ నెంతో వెసుదీయుచున్నకొలఁదిన్ దృప్తుండు పీఁ డేటికో
తా నాపై వెసఁ గాలు ద్రిప్పెడు వృథాదర్పానఁ: గాలం బిటుల్
పీనిన్ ముందుకు దొబ్బుచున్నదియొ యీవృత్తాంతతత్త్వమ్ము నీ
వె నేఁడెల్లజనానకున్ దెలుపు మోయీ తండ్రి మల్లేశ్వరా॥ 100

శా. దేవాగారపు దాగు రోసి గురువిద్వేషమ్ము రెట్టించి గో
దావర్యంబువులంబుఁ గోటిఫలిలోఁ దానమ్మనం బోవు పా
పావిర్భూతికి మూలకంఠ మయి పీఁడత్యల్పకాలమ్ములోఁ
జావున్ బొందునొ ? లేక యేమియగునో? చర్చింప మల్లేశ్వరా॥ 101

శా. గోచీపాత యటంచుఁ జే రిడి గురున్ గ్రూరోక్తులన్ ద్రేలు నీ
నీచాత్మం డతిశీఘ్రకాలమునసే నేలం బడున్ గానిచో
గోచీపాతకుఁ గూడ దిక్కులేక కడున్ గో డందు వాచాటతల్
సూచించున్ జుమి ఘావికాలపుగతిన్ శోధించి మల్లేశ్వరా॥ 102

మ. అపవాదల్ గురుపై వృథా గిలికి మున్నాలోకమున్ జేరె నీ
నిపరోక్షమ్మునఁ గాక యెట్టియెనటన్ వృప్తుం డొకం డిం తెఱిం

గి పశుప్రాయత నేమియుం దెలియలేకే వాని యుద్యోగ మీ
చపలుం డూని చరించు నే మగుటకో చర్చింపు మల్లేశ్వరా॥ 103

శా. పూజారిన్ భజియించుకారణమునన్ బూజారి భావమ్ము తా
నీ జాల్మిండు వహించి పూజ కరి యై యిట్లే గురుద్రోహియై
బేజారై కృశియించి రూపఱి చెడున్ విజ్ఞుల్ దురంతమ్ములా
యీ జాడన్ ఫలియించె నందు రఘు డీవే వింను మల్లేశ్వరా॥ 104

మ. కళకున్ బాసెను విద్దెకున్ జెడియె దుఃఖప్రాప్తికిన్ సిద్ధమై
కులమర్యాద నతిక్రమించెఁ గడు బొంకుల్ అంకులున్ గూసె బం
ధులమోముల్ నగఁజేసెఁ దుర్వ్యయుయి యీ దుష్టుండు వీఁడింక నెం
దుల కుండన్ వలె జీవలోకమున యందున్ దెల్పు మల్లేశ్వరా॥ 105

శా. పశ్చాత్తాప మటన్న మూ టెఱుఁగఁ డీ పాపాత్ముఁ డీలాటి యీ
దుశ్చిత్తున్ క్షమియించె దేనియు మహాదోషమ్ము నీ కబ్బుఁ జే
తశ్చండాలతకల్మి వీ డలచు వాతప్పుల్ గణింపం గదే?
వాశ్చారేడ్ధ్వజధగ్గలాటనయన వ్యాపార? మల్లేశ్వరా॥ 106

శా. ఈనిర్భాగ్యుని శిక్షచేసి రని కాదేతల్లి పెండ్లింటిలోఁ
దా నీమధ్యను గోలుగోలు మని సంతప్తాత్మయై యేడ్చెదే
వా? నా నిశ్చయ మాలకింపు మొకచో వంధ్యాత్వమే యిట్టిసం
తానం బబ్బుటకన్నఁ జాల మెఱుఁగౌఁ దధ్యమ్ము మల్లేశ్వరా॥ 107

మ. తెలవారన్ "రవి గన్పింకునే" యనియును దీపమ్ము డస్ బిమ్మట తె
"దెలవారన్ గలదే" యటం చనియు నీదృక్పంతలన్ గన్న త
ల్లులకుం బెల్లుడిగుల్ గదా? యుదియ మేలో? వంధ్యయైయుంటయే
యుల మేలో? వివరింపు మయ్య? యుభయమ్మెంచి మల్లేశ్వరా. 108

మ. కొమరుం డేదియు తప్పు సేయనదియున్ గోర్టైక్కి శిక్షింతురం
చమలుల్ చెప్పికొనంగ నయ్యదియుఁ దానైన న్లైటోవార్త రా
త్రిమ ప్రేరేపఁగఁ దల్లి యేడ్చె నిది యాపత్సూచకం బౌనో? సి
ద్ధముగానుండిన శిక్షతప్పుటకె యర్థం బౌనో? మల్లేశ్వరా॥ 109

మ. మొదలన్ దొంగిలెఁ దోఁటకూర యది పోపుల్ వెట్టి వడ్డించెఁ ద
ల్లి దనూజన్మున కంతటన్ గొమరుఁ డోలిన్ దొంగయై వీఁపు నె
మ్మవరన్ దెబ్బల నొందునాఁడు గతవృత్తాంతజ్ఞుఁడై మోఁది కొం
చెపప్రియ్యంగను నేడ్చె నం దెఱుఁగవే యీగాథ మల్లేశ్వరా॥ 110

శా. తల్లిన్ దండ్రిని దిట్టఁ జేయు కొమరుల్ తా మేల పుట్టన్వలెన్
బిల్లిన్ బెంచినఁ దీరదే? శునకమున్ బ్రేమించినన్ బోవదే?
కల్లల్ కల్పనఁజేసి కోర్టులకడన్ గాపుండ వీ కుక్కలుం
బిల్లల్ కొంపకుముప్పు దేవుగృహ మోర్మిన్ బ్రోచు మల్లేశ్వరా॥ 111

మ. తనపుత్రున్ జిననాఁటనుండియును వ్యర్థం బైన కాట్లాటలన్
ఘనుఁగా దిద్ది యొకంట నిప్పు డొక శిక్షన్ బొంద గోర్టోయినన్
జను లేమందురు మున్నె యుంగదె? యిసీ? సాధ్వీల్ తనూజన్ములన్
మనుపంగావలె నీతికిన్నిలుచు సన్మార్గాన మల్లేశ్వరా॥ 112

శా. రేఁ నేమన్మనఁ గాక యాత్మజుల నెంతేఁ గాట్లకుక్కల్ బనెన్
దానేయమ్మ యపోహమైఁ బెనుచు నా తల్లిన్ వృథాదుఃఖముల్
పూనున్ జెప్పినయట్టు లెల్లయపుడున్ బోబో దొకస్తేదియో
కానన్ గంతము నొక్కనేడ్వ విదునొక్కొ? కోట్ల మల్లేశ్వరా॥ 113

శా. రేఁపై నేని స్వయంకృతాఘమునకై యీ యమ్మ లోఁగుంది యీ
కాఫీ యిచ్చెన ప్లీడరీకెఁ గొమరుం గానీక యున్నంతలో
నే పొట్టో తిని కూరుచుండు మనుచో నీయేడ్పు త న్నంటఁబో
దీ పాడిన్ మనపున్న నే డ్పుడుగఁబో దీ తల్లి మల్లేశ్వరా॥ 114

మ. అపయుం గాక శ్వపాపులున్ దెనని యా యన్నమ్మ నీకున్ సుధ
ర్మముఁదై పెట్టిన యర్చకున్ ద్విజులు దూరమ్మం దిడన్ వానితో
డిదిగాసర్వము వీఁడు వర్తిలుట నీ దెంద మ్మెఱుంగునే శివా?
మొదలన్ వీని నడంపు మీఁద నొదుగుం బూజారి మల్లేశ్వరా॥ 115

శా. అస్మత్పుస్తకవిగ్రహాగ్రహణమం దత్యంత మాసక్తితో
విస్మర్తవ్యము గాని తప్పుడు కృతుల్ వీఁ డిట్లు కావించుటల్

భస్మం బొటకా ? లేక యేమగుటకో ? వ్రాయుచుప్పు మోదేప శ్రౌ
తస్మాత్త్రైకనిధిన్ గురున్ దెగడునే ? తజ్ఞుండు మల్లేశ్వరా॥ 116

మ. మనుపన్ జాలు పురోహితున్ దెగడి యీ మందాత్మకుం డేటికో
తనకున్ మారకుఁ డౌ పురోహితు నెడన్ దాత్పర్యపర్యాప్తుఁడై
జననింద్యమ్ములు గూయఁబూనె నల దుశ్చర్యుండు ప్రేరేప వీఁ
డనయమ్మున్ జెడిపోక యేమియగు నప్పా ? చెప్పు మల్లేశ్వరా॥ 117

శా. కూడున్ గుడ్డయు లేని వంశమున నీ క్రూరుండు తాఁ బుట్టె ని
క్ర్వీడుండమ్మమ కారణమ్మున నెటో రే పింత మా పింతయున్
గూ డేర్పా టయి యింతకున్ ముదిరె నీ కూళన్ యథాపూర్వపుం
గోడున్ గుడ్పినఁ గాని గ్రామము వృథా గూపెట్టు మల్లేశ్వరా॥ 118

మ. బడికిన్ బంతులు గాఁగ నేగియచటన్ బాపంబు కావించి య
క్కడిగేస్తుల్ శిర ముత్తరింపఁగఁ గడంగన్ రాత్రికిన్ రాత్రి యి
క్కడి కెట్లో తనుమాత్రుడై డిగియె నీ కంకోష్ఠుఁ గన్నయ్య పం
గడ మీలాటిది యోగ్యుఁ డిం డెటులు గల్గన్నేర్చు మల్లేశ్వరా॥ 119

శా. దాసీదాసులు దూతకృత్యనిపుణుల్ దారిద్ర్యపుంజమ్ము లే
బ్రాసుల్ నిత్యపలాండుభక్షకులు విశ్వస్తాంగనాగర్హని
ష్కాసపశ్రికశ్రమవిక్రిమక్రియలు దుష్కాపట్యవృత్తుల్ దుర
భ్యాసుల్ పుట్టిన వంశ మం దనఘుఁ డేలా ? పుట్టు మల్లేశ్వరా॥ 120

శా. ఆసన్ నాపిలి యార్చి పచ్చినను దా నన్నమ్ము పెల్లుండియున్
వ్యాసుండంతటివానికే నతిథికిన్ బెట్టండు పెట్టండు పైఁ
గా సత్రిమ్ముట లేయుఁగాఁ జెడిపె నీ కంకోష్ఠుఁ గన్నయ్య యీ
దోసంపుంగసి కుచ్చుపింతురె సుపుత్రుల్? తండ్రి మల్లేశ్వరా॥ 121

మ. పదిగంటల్ చనటుంద భోజన మొసర్పంగల్గుటే మేటి భా
గ్యపిశాసూచక మంటుఁ దండ్రితిథినాఁ డాలోగడన్ రానిభో
క్తె పిగఁ బ్రాపి స్వకుక్షిపూరణ మొగిఁ గైసేసి యవ్వాని త
ప్పిదముఁ జెప్పక సపాత్రుఁ డీ తులుపకున్ జెం పెట్టు మల్లేశ్వరా॥ 122

మ. కులమం దెన్నఁడు గాని పాఱ్రిజ్ఞుఁ డని యేకోశమ్మునన్ లేనికుం
కలకున్ సత్పహవాస మబ్బినను సౌఖ్యం బీను మత్స్యకన్యయ
బలవాౖ మను శాబరాంగనలు ము న్నాగర్భసౌరభ్యసం
కుల మౌ నింట వసింపఁగాఁ గలిగి రొక్కో? తండ్రి?మల్లేశ్వరా. 123

శా. రః చండాలుని వంశ మిట్టిదిది తా నేనాఁడు దుర్వృత్తియు
న్నీచత్వమ్మును నేర్చికొన్న యదియో నేఁ జెప్పఁగాఁ జాల సం
కోచం బించుక లేక చౌర్యము మొఱల్ క్రూరత్వముల్ గాక దు
ర్వాచాటత్వముగూడ దీసికిఁ జిరాభ్యస్తమ్ము మల్లేశ్వరా॥ 124

మ. కల రిక్కాలకు బందుగుల్ పలువు రిక్కష్టుఁడు దుష్టుం డటం
చల వా రాత్మ నెఱింగియున్ వినఁడు వీఁ డంచున్ గడున్ రోసి యీ
ఖలచిత్తున్ దగ మందలింపక యుపేక్షన్ జూపు చున్నారు దు
ర్బలు లవ్వా రని యెంచి వీఁడు జడుఁడై వర్తించు మల్లేశ్వరా॥ 125

శా. వీఁ కొండున్ దిలఘాతకుండొకరుఁ డుదవ్వృత్తుండుపూజారియు న్
గూడన్ మూఁగురు తుంటరుల్ మఱియు నీ క్రూరాత్మకుల్ గాక ని
ద్రించుం డింకొకఁ డిందుఁ జేరె నిపు డివ్వీరుండు గేహాదులం
దోచం దగ్గి దగుల్చు, నీ వెఱుగవొక్కో మున్ను మల్లేశ్వరా॥ 126

మ. మునువీఁడున్ దిలఘాతకుండును వెసన్ బోరాడినష్టిఖలుం
డనుమానింపక వాని యింట నొకరేయగ్గిం దగిల్చించె స
ప్పనికిన్ గ్రామము రోయఁ బోయి మరలన్ పక్రించె నేఁడూను దు
ర్జనమాన్యం బగు టాత్మలోనెఱిఁగి ధైర్యంబూని మల్లేశ్వరా॥ 127

మ. అనదన్ బ్రాహ్మణిఁగొట్టి యింకనొక దీనాత్మున్ బడస్ మోఁచు టా
య్యాన దేవాలయమందు దూఱి హరినేత్రద్వంకముల్ దుష్ప్రవ
ర్తనకై కైకొను టాదిగాఁగలుగు సత్కార్యమ్ములి ప్పూరిలో
వినఁగానయ్యెడి వీనులన్ గొఱవులై విశ్వేశ మల్లేశ్వరా॥ 128

శా. ఆ యీ దుష్కృతు లందొకం డొకటి యన్యంబన్యుఁడై క్రూరతన్
జేయఁగా దుష్టచతుష్టయంబు నల దుశ్చిత్తాశ్రయాలంబియౌ

హేయంపున్ జనమున్; యథార్థగతి నీ కేఁ జెప్పఁగా నేల? దు
ర్జేయంబే కనిపెట్టి పాపఁగదె యీ చీకాకు మల్లేశ్వరా॥ 129

మ. అయయో ? దుష్టచతుష్టయమ్మనెడ నీకావంతయున్ శ్రీద లే
మియె నిక్కమ్మగు నేని గ్రామము చెడున్ మిన్నంటి దుర్మార్గ తె
న్నియె దుశ్చేష్టలు సేయఁగాఁగలరు దుర్నీతి న్నివారింపవే
నియు నీ దైవతభావ మేమిటికిఁ దండ్రీ తెల్పు మల్లేశ్వరా॥ 130

శా. ఆ నీ మెత్తఁదనమ్ము లో నెఱిఁగియే యర్చాకృతి న్మాని దు
ర్మానమ్మాని దురుద్యమప్రథముఁడై మాలిన్య మోలి న్నిసున్
దా నంటించెఁ ద్వదర్చకుం డిదిమొదల్ ధర్మ మ్మధర్మమ్మ లే
కీ నీ యూ రడుగంటఁగాఁ దొడఁగె నీదే తప్పు మల్లేశ్వరా॥ 131

శా. ఆ యీ దుష్టచతుష్టయాపశదదుర్వ్యాపారముల్ రోసి నీ
వేయూరేనియు నేగఁగాఁదలఁచుచో నీమాట యాలింపు నీ
సాయంబించుక యున్న మత్కవనపుంజండాసి యా యీ యపాం
క్తేయోపాయముఁ బాయఁ జేయును జుమీ ? దీక్షించి మల్లేశ్వరా 132

శా. ఈ ఏ యూర్విడనాడి పోవునెడనాకే చేతగాదొక్కొ ? నీ
కేవైపేగిన నర్చయున్నయెడ నాకే యర్చ లేదొక్కొ యీ
తోరిపల్ తొక్కక దుర్మదాంధుల దురుద్యోగమ్మ మాయింత మో
దేవా ? గ్రామము బాగుసేయుదము కీర్తిన్ గోరి మల్లేశ్వరా 133

మ. నినుఁ బీఁకం గల రంచు నీవు నను దుర్నీతిన్ బ్రయోగించి చి
క్కున దింపం గల రంచు నేనును మదిన్ గొంకూని యూ ర్వీడిపో
యినచో సజ్జనుకొప్పుకొందు రనుకొ మ్మెట్లైని యిచ్చోటి దు
ర్జనులన్ మాపి సుఖమ్ముగా మనుటయే సత్కీర్తి మల్లేశ్వరా 134

మ. మడిమాన్యమ్ములు మంచి యాలయమసామాన్యాపగాతీర మం
డెడవేనట్టి నివాస మిన్ను గల నీవే దుర్విదగ్ధాత్ముల
జడులన్ మాపఁగ లేక యేగు నెడ నీ చండాలదుర్వాటిలో
నడు గెవ్వానికి నిల్పుఁ బోదముపదప్పా ! వేగ మల్లేశ్వరా॥ 135

మ. "చనఁగా నేటికి ! దుష్టులన్ గెకపి సత్సంఘమ్ము రక్షింత" మం
చనె దే నిష్టప మాంద్యమున్ విడచి ఫాలాభీలవహ్నిచ్ఛటల్
వినియోగింపుము దోషదూషితులపై విజ్ఞానుకూల్యమ్ము నీ
పనుమోదింపుము కీర్తిగైకొనుము నీ కామేలు మల్లేశ్వరా 136

మ. కలిపాపమ్మున కాలవాల మయినం గానిమ్ము దేవాలయా
దులు తచ్ఛాంతికిఁ గొంత తోడ్పడుట యెందున్ విందుమో దేవ! యా
తులువల్ క్రిందును మీఁదునుం దెలియకే ద్రోహమ్ము లేనిన్ బొరిన్
జలుపన్ సిద్ధ విశుద్ధబుద్ధుల నెటో శాసింపు మల్లేశ్వరా॥ 137

శా. ఈ యూరన్ జనియించు వాఁడు ద్విజుఁడై యేర్పాటు గారాను తా
హ్రీయుక్తుం డగునేని యిట్టి గతి మాన్పత్తుండు లోనౌ నహం
త్తేయుల్ తెచ్చిరి నెట్టపంటగ, భవ త్తీవ్రక్షిపాతమ్ముగా
కీ యల్పాత్ముల కేవినిష్కృతియు లేనే లేదు మల్లేశ్వరా॥ 138

శా. శూద్రుల్ రోసినకూడు బ్రాహ్మణుఁడు శోచ్యుం డేని భక్షించునే ?
భదేద్రిచ్ఛుం డటుమీఁదఁ బాపము భవద్భవ్యాభిషేకమ్మునన్
నిద్రింపింప యతింప లోఁబడక దుర్నీతిన్ బ్రవేశించి గ్రా
మద్రోహమ్ము దిఁగట్టునే ? యదియు నేమం బౌనె మల్లేశ్వరా 139

మ. నిగమమ్ముల్ గలవేని సత్కవివచోనిర్ఘాతముల్ తప్పవే
ని గురుత్యాగము ద్రోహ మేనిఁ గడు దుర్నీతిన్ బ్రవర్తించువాం
డ్రిగ చాట్లం బడు టర్హమేని మన యీ యల్పాత్మకుం డింతలోఁ
బొగులున్ వందురుఁ గందుఁ గుందు నొగులున్ బొంగారు మల్లేశ్వరా॥

మ. ధర సత్యోత్కటపుణ్యపాపములకున్ దాత్కాలికం బౌ ఫల
స్ఫురణం బుండుట నిక్కమేని మన యి మ్మూర్ఖుండు తన్మిత్రులున్
ద్వరలోఁ దావకఫాలనేత్రమున దుత్త్వైదగ్ధితోపాటు ము
ష్కరతన్ వీడి సహేంద్రతక్షకగతిన్ గైకొందురి మల్లేశ్వరా॥ 141

మ. గురు వన్నన్ భయభక్తిసంభ్రమము లేకోశమ్మునన్ లేని తుం
టరి కివ్వానికి నెత్తి మొట్టఁగల గండం దన్న బల్ భక్తి త

చ్చరణారాధన తండ్రితద్దినముగా సాగించు సాక్షాత్ప్రభు
స్ఫురణం బెల్లను వీని వర్తనమునన్ జూపట్టు మల్లేశ్వరా॥ 112

శా. నాపై నీవయిఁ బాఠశాలపయి నిన్నాగమ్ము "నల్లేరుపై
నే పాఠన్ జనుబండి వోలె" నడచున్ వేతాళ్కూటన్ బోఁడు దా
నీపుత్రిం దడఁగించె వీని పొగడున్ జెప్పొందు చేఁ బూని, వీఁ
డాపై వానికి దాసుఁ డయ్యెఁ గను మప్పా? తెల్పి మల్లేశ్వరా॥ 113

మ. కలుపుం దీయని చేనుధాత్రి, ఖలసంఘమ్మున్న గ్రామమ్ము వ
ర్ధిలఁగా నేర దటంచు నీ వెఱిఁగి నీ తేజమ్ము మత్పాండితీ
బలమున్ గూడఁ దృణమ్ముగాఁ గొనని యప్పాపాత్ము సైరించు నీ
యలసత్వమ్మును దేవతల్ నగుదు రప్పా? తప్పు మల్లేశ్వరా॥ 114

శా. జీవింపంగలఁ డేని ద్వేష్యుఁడని నిష్ఠీవించునే! విప్రుపై
నేవాఁ డేనియు బుద్ధిపూర్వకముగా నేవంవిధోత్సాహ ము
ద్భావం బీవు సహింతు గాక కడుఁ దీవ్రిం బౌ భవత్ఫాలదృ
గ్దావాగ్నిస్ఫుట సైఁప దే నెఱుఁగుదున్ తచ్ఛక్తి మల్లేశ్వరా॥ 115

మ. తన మాలన్ బనిపట్టి బ్రాహ్మణ గృహద్వారావనీపార్శ్వమం
దనయమ్ముం జననిచ్చు టార్యజనవిద్యన్నేర్చు శాలాస్థల
మ్మున శంకావినివృత్తి యాబడిని నిర్మూలించు యత్నమ్ముఁ బ్రి
మ్మనుజన్మాపశదప్రియుక్తము లెటో మాన్పింపు మల్లేశ్వరా॥ 116

మ. అనఘుల్ లే రని కాదు గ్రామమున వా రంతంతగాఁ జెప్పి చూ
చిన నిమూర్ఖుఁడు లక్ష్యపెట్టఁడు భవచ్ఛిక్షావినోదమ్మునన్
గనులన్ గప్పిన కావి కొం తడిగి వక్రత్వమ్ము తగ్గింప వ
చ్చును లేదా! చన వచ్చు నొండుకడ కిచ్చోఁ బాసి మల్లేశ్వరా॥ 117

శా. అత్యాశ్చర్య మగున్ దురుద్యముఁడు వీఁ డప్పాఠశాలాగురు
న్నిత్యమ్మున్ గుఱి సేసి కూసెడినుడుల్ నీ వెట్లు సైరించెవో?
మృత్యుప్రాపక మైన మత్కృతులు వీఁ డేమంచుఁ గావించునో?
ప్రత్యక్షం బగు సత్ప్రాసమ్ముచటకు నిన్ బ్రార్థింతు మల్లేశ్వరా॥ 118

శా. అన్యగ్రామమునుండి వచ్చి యిట విద్యావ్యాపృతిన్ జిక్కి సో
జన్య మ్మూతగఁ గాలమున్ గడపు ప్రాజ్ఞశ్రేణిపై వీని కీ
యన్యాయం బొడిఁగట్టఁగాఁ గత మదే మై యుండునో? దైవపూ
ర్ధన్యా? తెల్పఁగదయ్య? నీ వెఱుఁగుచోఁ దత్త్వమ్ము మల్లేశ్వరా॥ 149

మ. ఇతరగ్రామమునుండి యిచ్చోఁడకు నే రేతెంచినన్ గాని వా
రతిఘుల్గా? మన కట్టివారియెడఁ జేయన్ గల్గుచోఁ గొంచె మే
నితికర్తవ్యము సాయ మట్టి పని కాదే నూరకే యుంట యీ
హతకుం డేదియు లేక వారిఁ జెనకన్ యత్నించు మల్లేశ్వరా॥ 150

శా. రాముఁన్ గొల్వఁగఁ జావడి న్నిలిపి నిర్లజ్జుండు గాఁడేని త
త్స్వామిప్రాంతమునందుఁ గట్టునె? యనడ్వాహమ్ములన్ ; గట్టు గా
కేమీ? మాలని కందుఁ దా పొసఁగునే? యే బ్రాసి నీ! వీనిమో
మేమాలండును జూచెనే నఘము గాదే? దేవ! మల్లేశ్వరా॥ 151

శా. శ్రీరామున్ భజియించుచావడిని నిస్సీ? శ్రేయమున్ గోరునే
క్రూరుండున్ దనమాలనిన్ పిడిదిగాఁ గూర్చుండఁగాఁ బెట్టునే
ధారాళమ్ముగ బ్రహ్మజాతి గృహరధ్యామధ్యమం దిట్టిదు
ష్ప్రారంభుల్ క్షమియింప గ్రామము వృథా పాడౌను మల్లేశ్వరా॥ 152

శా. రామా? నీదగు పేరితో స్థల మెటో రాఁబట్టి నీ నెత్తిపై
రోమం బొక్కటి తెంచి పెట్టి పయి నార్యుల్ రోయఁజండాలుఁద
ద్ధామమ్మందునఁ గాపువెట్టె" నని తద్రాజేంద్రుతోఁ జెప్పికోఁ
గా మాకాజ్ఞ నొసంగు నీ కిది యశక్యమ్మని మల్లేశ్వరా॥ 153

శా. దూరాలోచన లేక దుర్మదుల నెందుం బెంతు వీ పల్ల దు
ష్ప్రారంభుల్ ప్రజ కాచరింతు రపచారంబుల్ పయిన్ విష్ణు వా
గోరంబున్ గని వారి పొం గడఁచుఁ బ్రాజ్ఞుల్ మొఱ్ఱవెట్టంగ" నం
దారూఢిన్ వినవచ్చు గ్రంథములయం దందందు మల్లేశ్వరా॥ 154

మ. వెలిలో నుండిన వాండ్రు కూడు దిని రీ విప్రాధముల్, వీరితోఁ
గలయన్ రోసిన సత్కుటుంబులపయిన్ గారాలు మిర్యాలు ని

ప్పులు నూరంగఁ దొడంగి రే మడిగె దీసందర్భ మో దేవరా ?
తలకున్ మించిన క్రొవ్వు పీండ్రఁ జెఱిచెన్ దత్త్వంబు మల్లేశ్వరా॥ 155

మ. కొలువి న్నెత్తిని గోకికొన్న యటు లీకూతల్ కళాభ్యాసత
త్పరుఁడౌ మామకశిష్యుఁ బట్టుక యిదే వ్యాజమ్ము మన్ దిట్టఁ బూ
నిరి పాశ్చాత్యుఁడు వాఁడు కొంతపర వెంతే నైఁచి పం ట్లిప్పుడే
విఱుగన్ దన్నెద నంచుఁ బై కురికె నావేశాన మల్లేశ్వరా॥ 156

శా. ఏమంచున్ వివరింతు పీండ్రగతి నాఁ డే మాదురో ? నా కెటో
ఠీమందాత్మలు శిష్యుఁడున్ బెనఁగు చో ప్పేమాత్రమో కర్ణపీ
ఠీమార్గాన ధ్వనించె వేగ చని యంతేవాసి వారించితిన్
మా మూఢాత్ముల సీకునై నిలిపితిన్ మన్నింపు మల్లేశ్వరా॥ 157

శా. ఆనాఁ డాతని వైఖరిన్ గనిన నీ యావేశ మున్నట్టులే
నే నూహించితిఁ గాని చోఁ బరమశాంతిం బొల్చు విద్యార్థియున్
దా నారీతిగ నుగ్రుఁ డౌట కలదే ? తత్త్వం బిదే యయ్యు నే
వాని న్నిల్పితి దండనాధికృతి నీపైఁ బెట్టి మల్లేశ్వరా॥ 158

శా. నీ వేరీతినొ శిక్ష వాండ్రి కిడు మంతేకాని నే నేనియున్
నా విద్యార్థులు నాదు బంధుగులు నైనం గాని శిక్షించుచో
దైవోద్దిష్టము యయ్యు లోకులకు నీ తత్త్వమ్ము బోధింపవో
దేవా ? ధర్మ మెఱింగి దుష్టులకు బుద్ధిన్ జెప్పు మల్లేశ్వరా॥ 159

శా. శ్రీరామాలయమందు మాలనిఁ బ్రతిష్ఠింపంగఁ గొంకూనఁగా
నేరం బెవ్వఁడు వాఁడు దీప మిడ కుండెన్ నీకుఁ బూజారి దు
ష్ప్రారంభం బని చింత నొందెడి నె ? తత్ప్రాగల్భ్య మూహించి మేల్
కారత్వ మ్మని వాని దౌష్ట్యమును మెచ్చం గాని మల్లేశ్వరా॥ 160

మ. పము రుండన్ వలె నంట ? యాపయి మహాశా ? దాని కావశ్యక
త్వము నుండన్ వలె నంట ? యప్పు డటు సంధ్యాకాలికం బైన దీ
పము వెల్గించెడి నంట ? యర్చకుఁ డిటుల్ వాగుంగ నీ వున్న గ్రా
మము నో ర్నొక్కమి నేను చింతిలెద సాంబా దేవ మల్లేశ్వరా॥ 161

శా. వేలాదాయము వచ్చు నీకుఁ జమురే విశ్వేశ ? తేనెంట ? ప
ష్పాల మ్మట్టులు వాగఁ జేసెడి నొకో ? కాకున్న నీలాటి వా
చాలత్వ మ్మది యర్చకుం డెచట నిచ్చల్ సేయుఁ ? గావించుఁటో ?
కాలన్ గేలను మట్టరే ? ప్రముఖు లాకంకోష్ఠ మల్లేశ్వరా॥ 162

మ. ప్రతి సంధ్యాసమయమ్ము దీపకృతికిం బాత్రమ్ము గాదొక్కొ ? యి
గ్గతుఁ డారీతిగ వాసు నర్చకుఁడు తత్కాలుష్యమే పూర్తిగా
దో ? తటిన్ వేచెదొ ? శక్తి తక్కువయొ ? నీ వొక్కింత గల్పించుకో
వితికర్తవ్యము దోఁప దింప గతి నీవే చూడు మల్లేశ్వరా॥ 163

మ. మతి లే కుంటివొ ? మాయలోఁ బడితివో ? ప్రమాన్పాటు చేసారెనో ?
శ్రుతికి న్నా మొఱ లెక్కవో ? యకట ? శూద్రుం డర్చకుం డట్టునిన్
సతతరామున్ గణియింపఁ దంట ? పయిగా సుశ్లోకుల న్నెట్టి ప్ర
స్తుతచర్చన్ బడఁ దిట్టు నంట ? యిది నీ దోసమ్ము మల్లేశ్వరా॥ 164

మ. పరమాపాత్రుఁడు గ్రామపాచకుఁడు మా బంధుండు పూర్వోక్తము
న్కృపుఁడుం దోఁడట ? నీమనర్చకున కీగ్రామమ్ము పేషాప్తికిన్
శరణం బర్చకుఁడో ? దుష్టమ్ముఁడు సంసారమ్ము లే పిల్ల తుం
పరి లే భీతియుఁ గాని వాని మెసికంటన్ బోము మల్లేశ్వరా॥ 165

మ. కామరుం డున్నను వాని శ్రీయ మయినన్ గోరండు ఘోషండు దే
వ్నముల న్వైచెడి చోరు లీ హాతము చెంతన్ తెంక లాముఁప మా
పమసుం బొక్కుఁడుఁ బాపరావరుఁడున్ విశ్వేశ ? ప్రోత్సాహకుల్
ఏము రె ట్లిబ్బెడి నీమ దీవమునటన్ జన్పింపు మల్లేశ్వరా 166

శా. పరాతెత్వముల్మి నీ మొదలఁ గానీ నా మొదం గాని యీ
లోకమ్మంచునఁ గాని వీఁడు భయ మాలోకింపఁ డావంతయున్
శోకం బ్మారులు నీతయ సప్ప బదపన్ సుశ్లోకులన్ ; వీని మ
ష్పాప మ్మెగతి నీవు సైఁచెదవొకో ? సర్వేశ : మల్లేశ్వరా॥ 167

మ. పరపాత్రుఁడు పాపకుం డనుచు నే వాక్రువ్వితిన్ దాని వి
స్తర మాలింపుము నీఁడు శూద్రుల వొగెన్ శ్రాద్ధమ్ము చేయించుచున్

చేరి నాలోనని చుట్టకాల్చుపనికిం బూనె న్నివారించితిన్
బెరిఁగెన్ వీనికి నాఁటఁగోతె మదిలో ద్వేషమ్ము మల్లేశ్వరా॥ 168

శా॥ మా చండాలుఁడు సర్చుకుండు నొకడై మాత్సర్యపర్యాప్తి దు
ర్వ్యాపాలత్వ ముపక్రమించు నెడ నీ వ్రాత్యుం డుపాంగమ్ముగా
లేచున్ బాపుఁడు వీఁడు సర్వగతులన్ లేశమ్ముఁనీ తుంటరిన్
సైఁచన్ గూడదు వీని మారణ మవశ్యం భావి మల్లేశ్వరా॥ 169

మ. ఇపు డీ గ్రామము కశ్మల మ్మగుట కే యేబ్రాసి తా హేతు వా
పపలస్వాంతకు వీఁడు మొట్టమొదలన్ జాయండు తద్వర్తని
మ్మాపటుండీ యథమున్ స్వగేహమునెడన్ గా లూఁచఁగా నిచ్చె ని
వ్విపరీతుం డం గేస్తు నిల్లు చెఱిచెన్ విశ్వేశ మల్లేశ్వరా॥ 170

మ. అటు తెన్నాళులా వాని కొంపకు శతుం డగ్గిన్ రగుల్కొల్పి పై
నెటులో గేస్తయి దాని బొత్తు విడిచెన్ హేయమ్మహేయమ్ము తే
కటుపై నా హతభాగ్యురాల్ వృషలుపై నాసక్తిమైఁ జాలఁ జె
న్నాఁటియై గ్రామపుగౌరవమ్ము చెఱిచె న్నానాఁట మల్లేశ్వరా 171

మ. పచియింపం బని లేదు పాపకుని దుష్పాకమ్ము మా జాల్మకు
ర్వచనీయత్వము కన్న నెక్కుడు భవత్పాదాబ్జకాఘ మ్మని
ర్వచనీయ మ్మిటువంటి మాఁగురిసు మా గ్రామమ్మునం గూర్చు నీ
డు చమత్కారము వర్ణనీయ మనుకొందున్ దేవ మల్లేశ్వరా॥ 172

మ. వినుఁ బూజింపఁగ సర్వకుం డొకరుఁ డెందే నుండు నవ్వానిఁ దా
సనయుండై చెడి "తొత్తుక్రిందపడుతొత్తై" కొల్పు జాల్మున్ గనన్
జనవెచ్చోః నటువంటి తుచ్ఛుఁ డొకడస్మద్బాధ జన్మించి సం
ధ్యను నీ కుంచెడి దీప మాఁపఁగ నిమిత్తం బయ్యె మల్లేశ్వరా॥ 173

శా. ఈ దుర్జాతుని పెద్దతండ్రి కొడుకు కెంతే వర్ణనీయుండు త
ద్విద్విష్ట మ్మది మద్యపానికొని చిద్విద్విష్టికిన్ మెచ్చికొం
చో దేవా? నదిసీధి నేఁ డటిటి నీ హొక్కెంత చూడన్ వలెన్
కుదర న్నిల్వఁడు గ్రింద నిల్వఁ డిది యేమి? శివ మల్లేశ్వరా॥ 174

శా. చుట్టల్ కాల్చెడి వారలున్ గలరు, బల్ షోకుల్ గనం జేయుమేల్
ఒట్టుల్ గూడఁ గరాదుగాని మన యీ దద్దమ్మ చందమ్మునన్
మెట్టం బల్లము రెండునుంగనక మిక్కిట్టుల్ వెలారించు నీ
కొట్టుం దాపని మాత్రి మింకొకటఁ గన్గోఁ బోవు మల్లేశ్వరా॥ 175

మ. తనకుం బూటకు దిక్కు లేమి లన మద్దర్పాంధ్యమో ? పట్టుకోఁ
గను బగ్గమ్ములు లేక యున్న యది యీ కంకోష్ఠు నీ వింతకున్
మునుపే చంపితి రక్తబీజుని గతిన్ మోమెత్తిడిన్ వీని కెం
కను గావించెడి శాస్త్ర మేటొకటి పక్కాణింపు మల్లేశ్వరా॥ 176

మ. పరిశీలించిన వీని వర్తన సురాధాంచేశ్వరగ్రింఫ మీ
విరుగుంబాటులపాడగట్టకు దురావేశమ్ము బల్ మెండు కూ
తరయం బూర్తిగఁ గల్గుచో నిలుచు వీఁ డాకాశమార్గాన నీ
కెఱుఁగన్ రానిది లేదు వీని నిటులే యింకెంపు మల్లేశ్వరా॥ 177

శా. పొట్టన్ బట్టుక చింపి చూచినను నే పొంతేవియున్ ముక్క లే
దెట్టో తప్పదు లెక్కలన్ గెలుకు వీఁ డీలాటి దుర్బుద్ధి యీ
కట్టున్ దొంగరు సిగ్గు లే దొరులపైఁ గాల్ ద్రిప్పఁ జూచున్నదోఁ
బట్టన్ బగ్గములున్నె ? వీని ; కెపుడే బల్ ద్రోఁగు మల్లేశ్వరా॥ 178

మ. పరిశీలించితి వీని కిచ్చితివి దౌర్భాగ్యమ్ము వీఁ డంతలో
నలుమోమై బ్రిదుకంగ నేరక వృథా యస్మాదృగవ్యాజశాం
తిరసోద్రిక్తుల సారెకున్ జెనకుచున్ ధిక్కారముల్ సేయు నీ
పరిపంథిన్ మటియుణ్ పరిభ్రమింగ సంబాళింపు మల్లేశ్వరా॥ 179

మ. ఇపుడే వీఁడు పరిద్రుఁ డింక నెటులే నివ్వాని దారిద్ర్య దో
షపరీతుం బొనరింప నేర్తు నసుచున్ శంకింతువో ? సత్యమే
చపలుం డీ డుఁ డింత మాత్రిసిరి గాంచన్ గాఁడు పాత్రుండు వ
ర్ధిపనన్ వైచినఁ గాని వీఁ డుడుగఁ డుద్దీనంబు మల్లేశ్వరా॥ 180

మ. అల పత్రమ్ముని వీని కొక్కపని యన్యత్రి న్విచారింప నా
తెలమిన్ మాసము ముట్టు నిట్లు పదియూశీరీతి ; నీ రెంటి లో

పల సత్రిమ్ముర వీని కిచ్చు ధ్నతి యాపన్ మేలు వీఁడా భృతిన్
గలయన్ మెచ్చుచు వచ్చురయ్యతిథులన్ గారించు మల్లేశ్వరా॥ 181

మ. అతిథిన్ వచ్చినవానిఁ గాంచి పసరమ్మట్టుల్ బుసల్గొట్టు వ
క్రిత చూపించుఁ బ్రభుత్వము న్నెఱపుఁ బైఁ గాఠిన్యము న్నించు ని
ర్గతుఁ గావించు నదేమి పాపమొకొ? యీ కంకోష్ఠుఁడా సొమ్మెటో
పితృవర్తి మ్మని మెక్కి జీవపుమిషన్ బెంపేది మల్లేశ్వరా॥ 182

మ. తగునే? నీ కిటువంటి దుష్టుని గుమాస్తాగా నియోగించి యి
వ్వగిదిన్ సత్రము పాడుచేయుపని; పాపవ్యాపృతుం డైన యి
ప్పొగరుబోతు వృథాగ మేపు టదియుం బున్నెంబె? మేల్మేలు? నీ
నగుబాటుంబని దేవతల్ నగరొకో? నాకాన మల్లేశ్వరా॥ 183

మ. కడఁ కీ యీవన సత్రముండుట కయో? గర్భంబునం బుట్ట యా
గడెకుం బూర్వమె రిక్తుఁడై వృథగ దుర్గర్వాంధుఁడై కూటికిన్
మదిమాస్యమ్ములు లేని దద్దమకు నన్నప్రాశనం బబ్బుటే
కడు దొడ్డౌ పురుషార్థమొక్కొ? యిది దుష్కార్యమ్ము మల్లేశ్వరా॥

మ. గుడిఁ గట్టించుట యర్చకార్థమయి తక్కుంగల్గు సత్రాదు ల
క్కడ వర్తించెడి హాలిపాంత్ర కగుచో గర్వాత్ము లైపోవె? యీ
గుడులున్ సత్రములుఙ్ భవత్ప్రభుత యీకుగ్రామమం దెట్టులో
చెడి పాపమ్మను వృద్ధిచేయఁ దొడఁగెన్ శ్రీకంఠ మల్లేశ్వరా॥ 185

మ. ఎఱుఁగు న్నీమది యర్చకుండు గుడి కీ యే జాసి సత్రాసకుం
గరముం ద్రోహ మొనర్చు దొంగ లని; యీ కష్టాత్ములఙ్ సైఁచి యీ
దురితమ్మందునఁ బాలు పంచికొను నీతో నెంతగా నే నిటుల్
మొఱపెట్టంగల? దొంగలఙ్ గుఱిచియా? మోమోట మల్లేశ్వరా॥ 186

శా. సత్ర మ్మంచును బాప మే యతిథియో సాచమ్ము నాసించుచున్
గాత్ర మ్మెల్ల శ్రమాంబులన్ దొరఁగ రాఁ గష్టాత్ముఁ డీతుల్వ యే
మాత్రమ్మున్ దయ లేక కాఱు లఱచున్ మర్యాదకున్ దక్కి; యీ
సత్రమ్మక్కట? వీని యబ్బ ధనమే చర్చింపు మల్లేశ్వరా॥ 187

మ. కనరాఁ డొక్కఁడుఁ గానవచ్చినను దుర్గర్వాంధుఁడై ముం జూపు ని
స్స్వనముల్ నించుచు చుప్పు తీయఁ దదియున్ సంభూత మోహోఁబదా
ర్థనిరాయమ్మిడ కేడిపించు నిఁక సత్రి మ్మెంచు కీ యూర దు
ర్మనసుం డీ చెడు గాహరించు పని కేర్పాటౌనె? మల్లేశ్వరా॥ 188

శా. ఎన్నేటుల్ తలకిర్రించు సేసెడి దివా స్లిసుంతుర్రిలన్ దిద్దు సు
త్కృష్టుల్ మేటికిరీటము గ్గలరు గాసివారియం దెందు నీ
కష్టాత్ముం డొనరించు బె క్కొకటియున్ గన్పట్టఁబో దీ కుల
భ్రష్టుం డెందుల కింత మిట్టిపడునో? వాక్రుచ్చు మల్లేశ్వరా॥ 189

మ. ఒకలేశమ్మును సత్రముం గొంటిది వీఁ డొప్పండు కష్టింప వే
జొంచోఁ గుక్కయుఁబోలెఁ బాటుపడు నే యొక్కింతయో తెచ్చురో
సకటా; దీనికి నిచ్చు జీత మది యేలా జీర్ణమౌచున్నదో?
సకలబ్రహ్మండవు నీ వెఱుంగవలె విశ్వత్రాణ? మల్లేశ్వరా॥ 190

శా. ఏతాదృక్కుజనాగ్రణుల్ గలరు మాయీ యూర నీ లెంకయా
యీ తుంటర్లను నేత నిన్ గొటిఁచి యేరే నింత మాటాడనీ
కోతుల్ బూతులకుం గడంగెదరు కన్గోవీవు దుష్టాలపుం
జాతుర్య మ్మనుకోవలెన్ భపమిపేజెబుద్ధి మల్లేశ్వరా॥ 191

మ. తన దుస్తంత్రము సాగుపొంచె నొక బృందం బుంట యావశ్యకం
బని హేయాన్నము గుడ్చె నర్చకుఁడు మా యజ్ఞాత్మ ప్రేరేచి యు
ప్పనిచే వీఁడు గళంకి యయ్యెనిపు డప్పాపమ్మునన్ వీని వ
ర్తన సర్వమ్మును బాడువారినది తత్త్వం బింత మల్లేశ్వరా॥ 192

మ. సరిగా దేవునిఁ బూజసేయు మసపాక్ష్యప్రక్రియల్ మాని పూ
జరిపై న్ప్రేమపుసమ్మతిం గొలుము దుశ్చారిత్రముల్ లోకు లె
స్వరికిం గాంతవు నాఁగ నాపయి వ్యథావైరమ్ము వీఁ డూనె దే
వరచిత్తమ్మున కంతయున్ సహమే వా దేల? మల్లేశ్వరా॥ 193

శా. స్వప్నై సీ కపసంబు చెప్పఁపనికి స్నెరెంకి నైరంప కా
లాపింపఁజా డొదఁగెన్ దురుక్తుల నసున్ లక్ష్యమ్ముగాఁ జేసి సం

తాపింపం బనిలేదు దీనికయి నీ తత్త్వం బెఱుంగున్ మహా
పాపాత్ముం డల వాఁడునే నెఱుఁగమిన్ బ్రార్థింతు మల్లేశ్వరా॥ 194

మ. పొలమంచుండినయిట్టినాపయి నెటో పోల్పెం గదా ? కేసు, దు
ర్బలచిత్తుండు త్వదర్చకుం డది యథార్థం బౌనొ కాదో ? విని
ర్మలచిత్తుం డధికారి నేర్చె నరియే పాత్రమాదికత్వమ్ముమైఁ
దెలియం జాలక యున్నఁ జిక్కగునుగాదే! తండ్రి మల్లేశ్వరా॥ 195

మ. ఎవఁడో డబ్బిడి తద్దినమ్ము గొనె., నం చే విందు నప్పోల్కి నీ
యవివేకుల్ చవి గాని వ్యాజ్యముల ద్రవ్యం బిచ్చి కైకొంచు దు
ర్వ్యవసాయమ్మునకున్ గడంగి దురుపాయవ్యాపృతిన్ జిక్కని
న్నవమానింపఁగడంగినా రెఱుఁగు మయ్యా ? దేవ మల్లేశ్వరా॥ 196

మ. తన గిన్నెం బరమాన్న మొక్కఁడు దినం దా నల్ల యవ్వాని పా
త్రను భక్షించె నఁ టెద్దియో యొకఁ డమేధ్యం బైన దుర్వస్తువా
ఘనునిన్ బోలిన బ్రహ్మబంధు వొకఁ డీ గ్రామానకున్ ముప్పు చె
ప్పెను దావృక్కృతి చేసి వీఁడడచె నీ శ్రేయమ్ము మల్లేశ్వరా॥ 197

శా. దీపం బేటికె రాత్రి రాతి కని వాదింపన్ మొదల్వెట్టు దు
ర్దీపర్యాప్తుల యాజమాన్యములు నీ దీనస్థితిన్ బాపఁగా
నోపం జాలవ; యాస్తికప్రభుని పేటాం బొక్కరుం బట్టి యీ
లోపమ్మున్ నివరించుకోఁగ మది నాలోచింపు మల్లేశ్వరా॥ 198

మ. తనపైఁ గాళ్లను సాచు సాహెబు నెటుల్ దాఁగొట్టఁగా లేక త
న్ననిశమ్మున్ గడు భక్తితోఁ గొలుచు నయ్యాసాదిఁగొట్టెన్, భవ
ద్ఘనితారత్నము నీవు నట్టులనె యిప్పట్లన్, బ్రవర్తించినీ
పనికై యాస్తికు నాశ్రయించుటె మహోపాయమ్ము మల్లేశ్వరా॥ 199

మ. ఉదరమ్మున్ మఱి యొంపు రెంటికొఱకే యుత్పత్తి, యీ రెంటికిన్
సదుపాయమ్ము ఘటించు టన్నదియె మోక్షం" బంచు వాదించు శో
చ్యదశోపేతుల యాజమాన్యములు నీ యైశ్వర్యము న్నిల్పఁగా
నెప నూహింపవ, యాస్తికున్ వెదకి నా మీమ్మైని మల్లేశ్వరా॥ 200

మ. భగవంతున్ యజియించు టెల్లరకు సంపన్నంబ, యట్లావరిం
చి గడింపం దగు భాగ్యమే? మది పరశ్రేయస్సుటుల్, సేయకుం
డఁగఁ దిన్నన్ బెఱవారు దూఱ, రిఁక నిన్ దక్కంగ నీ యర్చకుం
డొగి మెక్కన్ బరు లొప్ప రియ్యది మహాయోగంబు మల్లేశ్వరా॥ 201

శా. ఈనీచాతి వినీచవర్తనుఁడు మా హీనాత్ముఁడుం గూడి యె
ల్లేని న్నా కపకారమున్ సలుప నెన్నేనాళ్ళు యోజించి యే
యోనిం గూడ జనింపరాని యొక దుర్యోగున్ జమున్ రా యనం
గా నొప్పందగు వానిఁ గైకొనిరి కుక్కంబోలె మల్లేశ్వరా॥ 202

శా. ఈ నిర్భాగ్యున కస్మదీయ గృహసామ్రాజ్యమ్మునందున్న దం
గానీక మ్మఖిలమ్మునుఁజా సడలి పాడై యున్న యి ల్లొక్కఁ డ
ద్దానిన్ వీనికతానఁ గైకొని స్వదుస్తంత్రిమ్ముమై రాగి యే
గానిం గాని వృథావివాదము లకున్ గాంక్షింతురి మల్లేశ్వరా॥ 203

శా. జాతిన్ మాలలుగా జనించియును విశ్వాస్యుల్ గలా రెందఱు మా
యీ తుచ్ఛుల్ ద్విజు లయ్యు వర్తనమునం దే మాలలుం బోని దు
ర్నీతిన్ జూపుట వీండ్రి పట్ల మదిలో నే నెంతు వహ్వా చనన్
జాతుర్యమ్మున వీండ్రి దగ్గఱుట కాసన్ గొందురి మల్లేశ్వరా॥ 204

మ. ఒకచో వీండ్రిటు దగ్గఱంగ మది కెంతో యేవమై యా పొలం
బొక సచ్ఛూద్రిన కమ్మ టీ వెఱఁగియే యున్నావు నేఁ డింటి వ్రి
క్కకు రాఁగాఁ బ్రియుతించు వీండ్రికపటాఘమెట్టిదో చూడు మీ
యెకసక్కెమ్ములె వీండ్రి పొం గిడఁచుఁ జూమ్మీ నమ్ము మల్లేశ్వరా

మ. దరిగా రా వెనుకంజ వేయ దరికే తా వచ్చు చండాలు మా
దిరిగా దైవహతాయతుల్ రిపులు మద్గేహాంతికస్థలం
బరుమన్ జొచ్చిరి సత్కవిప్రవరులు వీండ్రామాలముల్ ద్రొక్కియు
క్కఱటి మద్వాణికి వన్నెపెట్టుచుసికే కావచ్చు మల్లేశ్వరా॥ 206

శా. అందుం జూఱుపువాగ మొక్కసుచి యన్యం బన్యదీయంబు దా
నం జూర్వేమన మందభాగ్యులు గొనన్ యత్నింతు రీ భాగమే

చెందున్నాదుగ్రహాన కక్కుతననే చీవాట్లమారుల్ వృథా
చిందుల్ ద్రొక్కికొనన్ దలంచుటది యే చేటొక్కొ మల్లేశ్వరా॥ 207

మ. తమకుం దగ్గఱియుండు బడ్మరది యద్దానిన్ దిగన్ ద్రొవి మా
రమునందున్న ప్రదేశమున్ గొని ననున్ వ్రాత్యుల్ మ తేమేని జే
య మదిన్ బొంగెద రంట? గ్రామమఖిల"మ్మయ్యో? వృథావీంద్రుఘ
స్మముగాఁ బోయెద''రంచుఁ దిట్టినను లోజం కేది మల్లేశ్వరా॥ 208

శా. "ఈ కుంకవమ్మలు చెళ్ళపిళ్ళకవి నెంతేఁ గ్రుద్ధుఁ గావించి త
త్ప్రాకట్యప్రథమాన వాగసిహతిన్ భ్రష్టాయతిశ్రీకులై
చేకన్ జొచ్చి" రటంచు లోకులనుకో డీర్ష్యాను వాటింపు మో
శ్రీకంఠా? యది గూర్చు గ్రీష్మమునకున్ సేమమ్ము మల్లేశ్వరా॥ 209

శా. చెప్పుల్ కాళ్ళను దాల్తు తెల్లరును వాసిన్ గోచి కాఁబోలు మా
మొప్పెల్ వానినినోటఁదాల్చెదరు నో ర్మూయింప నీకన్న మా
యప్పా? వే తొరరేరి? వీండ్రిన సమేవ్యంబంచు లో నెంచువా
రి ప్పూర్వాసులు నీకుఁ జప్ప దిఁక నీ యేవంబు మల్లేశ్వరా॥ 210

మ. వెలియన్నారకమందు గూలిరి వృథావేశమ్ముమై వీండ్రి త
త్కులుషానన్ బడి మ్రగ్గు వీరలప యిన్ గ్రామంబ ద్వేషించె న
వ్వల నీ యయ్యల కంటరి-చినది నాపై నీను తచ్ఛేష్టవే
కలికే నాఁకలి గొల్పి వీండ్రి నడఁపంగాఁ జొచ్చె మల్లేశ్వరా॥ 211

శా. పాపాపస్మరణాఖ్యరోగముసెడన్ బాంధవ్య ముండెన్ గవీ
ట్పాపంబుండెను వీం డ్రిదంగుటకు నీ సాహాయ్య మింకేల? ద
వ్వైపో నుండిరి కూడు గుడ్డలకు తథ్యం బింత నీ సాయమున్
బ్రాపౌచో నది శీఘ్రకాలముననే ప్రాప్తించు మల్లేశ్వరా॥ 212

మ. ఒకచోఁ దప్పినఁ దప్పు నీ యశికదృగ్యోగంబు వేఱొక్కచో
వికలంబై చనుఁ గైటభద్విడరి యావేశంబు సత్కార్యకృ
త్ప్రకటానర్గళశాపచాపగళిత బ్రహ్మాస్త్రమంత్రాక్షరం
బెకసక్కెమ్ము లవంబి చెంపలపు వాయింపించు మల్లేశ్వరా॥ 213

శా. పంచత్వమ్మను వీండ్రి కిమ్మనుచు నిన్ బ్రార్థింప నేమంటివా ?
పంచత్వమ్మది వీర లేపు రగుటన్ బ్రాప్తించె జన్మాననే
పంచత్వమ్మనఁ జావు నౌ నదియు సంపన్నంబ యెట్లన్న : బల్
కించఁ గూర్పువెలిన్ జలింపకయె యున్కింజేసి మల్లేశ్వరా॥ 214

శా. ఎంచన్ బంచత గూర్చునీతి యొకయింతేనిన్ గనన్ రామ య
త్కించిద్ జ్ఞానము లేని శుంఠలకు నాకించన్యమే జ్ఞానమున్
గాంచన్ సాధన మద్దియే ప్రకృత మీ కంఠోష్ఠులన్ జేర్చి యు
శ్చంచద్వృత్తన మాఁగఁ గొక్క యిది యున్ సాక్ష్యంబు మల్లేశ్వరా 215

మ. ఒక గర్భోని గడింపఁగాఁ దగిన వాఁ డొక్కండు సోదర్యపం
చకమంతన్ గనుపట్టఁ డున్నధన మాతన్మంబు దుర్వంచనా
పకృతిప్రాప్తము గాన నట్టె సురిఁగెన్ భాగ్యంబు దారిద్ర్యమే
యిఁక నీ కీకృతియందుఁ గష్ట మది లేనేలేదు మల్లేశ్వరా॥ 216

మ. గరువంబున్ సడలించుఁ గామము నడంగన్ జేయు వాచాటతా
భరమున్ దించు విధేయతాగరిమమున్ బ్రాపించు నాత్మీయస
చ్చరితంబున్ గనఁజేయు జాడ్యము నడంచన్నేర్చు దారిద్ర్య ము
ర్వర నీ యౌషధ మెల్లరోగములు పాపం జాలు మల్లేశ్వరా॥ 217

శా. దారిద్ర్యమ్మనఁ గాని చక్కఁబడ రీ దర్పాంధు లీ యోగమున్
బ్రారంభించియె యున్న దిందుకుఁ గృషిప్రక్రాంతియే సాక్షి మ
ద్వైరోదారకవిత్వమున్ ద్యదురుకోపస్ఫూర్తియున్ రెండిటన్
జేరంగాఁ బని లేను చూచెద మదాశీశ్శక్తి మల్లేశ్వరా॥ 218

మ. కృషి దుర్భిక్షమడంచు నంటయు నిజంబే కాని యీ శుంఠలీ
కృషిపల్లం జెడి బిచ్చమెత్తికొను మాటే నిక్క మేనాఁడు వి
ర్కృషి కిం బూనిరొ నాఁడె బోదెకలహం బేర్పడ్డ దామీఁద నీ
భిషకంబుల్ వెసఁ గూయుకూఁత లవి చెప్పన్ రోఁత మల్లేశ్వరా. 219

శా. బాగుం గోరిన కార్య మెయ్యదియు దుష్ప్రారంభి గాఁ గూడ దే
యోగో యట్లగు నేని దాన నగు నీ యోగ్యతనల్ దుర్వచః

ప్రాగల్భ్యమ్మున బోదె కష్టపడి మద్వాగస్త్రిమై శ్వానర
శ్రీ గగ్గోల్పడి బెంతువారి రవి యే చేటొక్కొ మల్లేశ్వరా॥ 220

శా. కాడిన్ పీంతురి బుజానఁ దాల్చినపుడే గర్వాంధకారమ్ముమై
గాఢం గూరెరి బోదె కష్టపడి నన్ గాయల్ వృథా దానిచే
మాదెన్ మోరలు దానిపిమ్మట మహామాత్సర్యపర్యాప్తికృ
ద్వీప్రిడాహారకపంక్తిబాహ్యకత చేరెన్ వీరి మల్లేశ్వరా॥ 221

మ. పరమామేధ్యకదన్నభక్షణము సల్పంబోవుటన్ పీంతురి బా
హ్యుల వైరిప్పుడు వీండ్రకొంప వెసఁడో హీనుండు దక్కంగఁ బో
వను దుష్టుల్, స్వకృతాఘమిట్లెదురఁగా వైరమ్మునైన న్నెపో
చెఱుపంజూతురు తమ్ము నెల్లయెడ నిష్ఠీవింప మల్లేశ్వరా॥ 222

శా. దారిద్ర్యం బన వేఱె యున్నదియె నింద్యంబైన దుర్వృత్తిమున్
గారాగారముఁ జేర్పఁగాఁ దగిన దుష్కార్యమ్ములున్ దుర్గుణ
స్ఫారోదారత దుర్వచఃప్రభృతి దుస్తంత్రమ్ములుం గాక దు
ర్ధీరమ్మన్యత వీండ్ర నిట్లు కఁచె నుద్రేకించి మల్లేశ్వరా॥ 223

శా. దారిద్ర్యమ్మన వేఱె యున్నదియె విద్వద్వేషవిద్యాబహి
ష్కారప్రాప్తినికృష్టదేవలకనిస్సారోక్తిసంసక్తిలో
కారాధ్యాత్మగురూత్తమాంఘ్రియుగళీసత్కారముల్ త్రొక్కి దు
ర్వారం బయ్యది మున్నె పైఁబడియె నిర్వర్ణింపు మల్లేశ్వరా॥ 224

శా. ఈ కష్టాత్ముల భావికాలగతి కీవే మందువో కాని నీ
వేకాలమ్మున నెన్నఁడుం గనఁగఁబో వీలాటి దుర్మార్గులం
బాకీదొడ్డిగ వీండ్రు గైకొనిరి సూ? మాహాత్మశాలాగృహం
బీ కార్యంబును నైఁచు నీ సహనమే హేయంబు మల్లేశ్వరా॥ 225

శా. ఆయుర్దాయము నాకు దీర్ఘముగ నీ వర్పించియే యుండు రే
దా యీమాత్రమె చాలు నెక్కడికి నీయాశాపిశాచమ్ము లి
ట్లే యుండున్. ఒని యొక్కఁ డుండి నిను నే నిప్పట్లఁ బ్రార్థింతు దీ
ర్ఘాయుర్దాయము దానిఁ దెప్పెదను నీ వాలింపు మల్లేశ్వరా॥ 226

మ. వృషగా సత్కవిపైనఁ గాను తమకెంతే శ్రేయమున్ సారెఁ గూ
ర్చు ధరాదేవతపైనిఁ గాను గురుపై శివక్రియన్ సల్పు దు
ష్పృథగాముల్ గను దుర్గతుల్ సకలమున్ సాక్షాత్కృతిన్ జేసికో
నఘమద్విద్వధితుండు వీఁ డడిగె దీర్ఘాయుష్యు మల్లేశ్వరా। 227

శా. ముండాకౌతుక్కులు తీరి కూరుచుని తమ్ముం దాను పెక్కాసపుం
గుండానన్ బడ నెట్టుకోఁ దలఁచి రీ కుంకల్ సకా ఘుమ్మటుల్
పండన్ బాఱఁగ నన్నవస్త్రములకుం బన్ దప్పగా నూరి కొ
క్కండై పోఁగల రీవు నేనును గనంగా నమ్మ మల్లేశ్వరా। 228

శా. "అమ్మా? బువ్వయు నయ్యా? బువ్వయును"నై యాత్మీయ పాపప్రవా
రమ్ముల్ సారెకు జ్ఞప్తి రా నవయు దుర్వ్యాపారముల్ వీండ్రు క
ర్ణమ్ముల్ సూడఁగ సాధులన్ గురిచి మీఱం బల్కుచున్నారు దౌ
ష్ట్య మ్మేమే మని చూచి నైఁచెదవొ? యన్యాయంబు మల్లేశ్వరా॥229

మ. గురువుల్ లెక్కయె లేదు సాధ్వ లనినన్ గోటన్ వెసన్ మీటుదుర్
పరిశీలించుచు లేదు ధర్మపథులన్ దాపమ్మె యన్నమ్ముగా
నరకంబే పర మంచు మున్నుఱకమై నానాఁటికీ దున్న లే
ద్రైఱ వర్తింతురు వీండ్రు కేగతియొ? తంత్రీ? తెల్పు మల్లేశ్వరా.230

శా. ఈ రండాకౌతుకుల్ మదీయధనమై యేర్పడ్డ సద్మమ్మునం
దారూఢ మ్మగు వస్తుజాతమును వీండ్రిప్డేమొ యార్జించిన
ట్లారంభించిరి యాత్మసాత్కృతికినై యాయుష్య క్షీణించి మే
యీ రౌడీ లొనరింపఁ బూని రిటు దుష్కృత్యంబు మల్లేశ్వరా॥ 231

శా. ద్రవ్యం బిచ్చితిఁ బత్రమున్ జరిగెఁ దత్సద్మంబు నాదయ్యె నీ
కవ్యగ్నిప్రపిలుప్తనావిగతు లే కర్మాననో దానిలో
సువ్యక్తమ్ముగఁ జొచ్చి వస్తుతతిఁ గొంచుం బోవుచున్నారు హం
తవ్యుల్ కాక మ జెట్టిదో? నొడువుమా? తథ్యమ్ము మల్లేశ్వరా॥ 232

శా. హంతవ్యత్వము వీండ్రకర్మముల సిద్ధాంతమ్ము గావించి పై
గొంతుల్ నొక్కెదొ? యన్నవస్త్రములకున్ గోడ్పొందఁగాఁ జేసెదో?

చింతన్ ద్రోసెనొ ? రుగ్ణులన్ సలిపెదో చేట్పాటె వాటించెదో ?
యంతమ్మే ఘటియించెదో సఖువు నీకైనటు మల్లేశ్వరా॥ 233

శా. రాముం డొక్కఁడు భీముఁ డొక్కరుఁడు సూయుండొక్కఁడున్ వాసి
ప్రామాణ్యమ్ముగలట్టి సత్కవులు తత్ప్రాగల్భ్య మిప్పట్ల మి
ర్ధీముగ్ధారిపథోవ్యప్రసణమై దీపించు మద్వాక్యనం
దేమాత్రమ్మొ ప్రవిష్టమై సలుపుఁగా కీతప్పు మల్లేశ్వరా॥ 234

శా. వందిం దింటివి నీవు వందలను నే భక్షింప నున్నాఁడ నీ
కందు బమ్మోను బందిఁ దిన్కతన మాయాభిల్లవట్ట మ్మొగిన్
బందన్ మెక్కెడి నాకు బ్రాత్యతయు నస్వార్థమ్ముగాఁ జెల్ల దే
మంమున్ నైతము వందలం దిన కెపో క్రమందింత్రు మల్లేశ్వరా॥ 235

శా. "దుర్మార్గుల్ విన రేమి సేతు"మని శూద్రుల్ బ్రాహ్మణుల్ సర్వులున్
మర్మం బుప్పవదంగ నాదగ నొగిన్ మాయిం టికిన్ బందులన్
దుర్మోదమ్మునఁ దోలు బ్రాత్యుల నెటుం ద్రుంగింప లేకున్న నా
పే ర్మార్చే రిడికొంచుఁ జూచెదవు నాపేర్వాసి మల్లేశ్వరా॥ 236

శా. వందిన్ మద్గృహసీమకుం జొనిపి యే వందన్ బ్రయత్నించు న
ప్పంచన్ మత్కవితాస్త్రపాతము నే ముప్పందింప నుంకెంతు నీ
విందున్ సాక్షివి నే నిమిత్తము కృతాంతేచ్ఛావశుం డౌచు న
మ్మంమందే యిటు మ్రిందుచుండె హతమార్మానాన మల్లేశ్వరా॥ 237

శా. వందుల్ సత్యవిగేహమున్ జొరఁగఁ ద్రోవన్ సేసి పెల్లుబ్బిన
ప్పంచన్ దైవముపేక్ష సేయునె? తదావాసమ్ము గోమాయు గో
విందధ్యానపరీతమున్ సలుపదే? విశ్వేశ ? నీవందు నా
నందమ్మొప్పఁగ నాట్యముల్ సలుపవే? నానాఁట మల్లేశ్వరా॥ 238

శా. వందిన్ మత్పరిపంథి మద్గృహ సమీప స్వైరసంచారిగా
మందాత్ముండొనరించె గోడయిడికో మానున్ దొసంగిట్టి ము
న్మందీ వందగృహాంగణమ్ము నెడకుందోతెంచు గోమాయురా
ద్బృందాక్రందన మీయఁగవలెఁజుమ్మీ ? వచ్చి మల్లేశ్వరా॥ 239

శా. పందిన్ దోలియుఁ గుక్కలన్ దరిమియుం బాపాన్నముం దిన్నయా
నిందన్ బాసి మదీయ పంక్తికడకే నీచుండు రా నేర్చునే?
పందిన్ జేర్చిన నొప్పినన్ సుజను లిప్పందన్ దరిన్ జేర్పఁగా
సందీ జోరిది నీమనంబు నెఱుఁగున్ సర్వమ్ము మల్లేశ్వరా॥ 240

మ. అమలుల్ పందికిఁ బందకుం గలుగు నీ యాభేదమున్ సర్వముం
దమదెందమ్ముల నుత్తెఱుంగుదురు. పందన్ బందికన్న న్నికృ
ష్టముగాఁ జూతురు తద్వినీతియును దచ్చాంతిప్రహారమ్ము త
త్కృతిమవర్తిత్వముపంద కెట్లలవడంగా నేర్చు? మల్లేశ్వరా॥ 241

మ. బలసంపన్నత ఘాతలమ్ము ఖిలముల్ భస్మమ్ము గావింపఁగాఁ
గలదయ్యున్ బసిబిడ్డ బెడ్డవిసరన్ గంపించి వివ్వేగుఁ. ద
ల్పుము గొణ్ణెమ్ములుసుగ్గు నేయఁ గలదై లోఁగొంకియన్లేగ దే
యలఁతుల్ పందిని బందగాఁదలఁతురయ్యా? దేవ? మల్లేశ్వరా 242

మ. విరుగుం బాటుదనమ్ము రే కొదిగియే వీథిప్రదేశమ్ము నం
దిరుగున్ దేవుఁడొసంగినట్టి నడకే దిక్కై ప్రవర్తించు, పం
కరగాఁడింకరగాఁజరింప దెఱుఁగంగా నేర్చు నాత్మీయదు
శ్చరితం బెల్లను బంది బందికిది పూజ్యంబయ్యె? మల్లేశ్వరా॥ 243

మ. వెలిసుండందగునాత్మ దుశ్చరిత మేవిజ్ఞుండెటింగించెనో
కలకాలమ్మది యట్లె యుండెడి బహిష్కారమ్మనందుండి యు
వెలియంజాలక మేరమీఱి కడు నుద్రేకించెడిన్ బంద, పం
దులకుం బందల కెంతయంతరమొ? కన్గోవయ్య మల్లేశ్వరా॥ 244

శా. మ్లేచ్ఛుల్ పందినభక్షకరించెదరు, తన్మేదోవసా మాంసమున్
స్వచ్ఛందమ్ముగ బాహుజుల్ మొదలు భోజ్యంబంచు భక్షింత్రుటల్
తుచ్ఛుల్ పందల మాంసమో? తినరు వ్రాత్యుల్ గూడ, నేమన్న నే
తచ్ఛీలంబతినింద్యమౌటయె నిమిత్తంబిందు మల్లేశ్వరా॥ 245

మ. ఇఁక భక్ష్యత్వోత దన్యతా విషయ మందేమాత్రమున్ లేదు పం
దికి సందేహము, పందకన్న; నదిమున్నే సర్వత త్యాజ్యమీ

యొకసక్కెమ్ముల మెప్పెకీ నియతి లేకే పంక్తిబాహ్యత్వ నా
రక కూపస్థితి దర్దురార్భటులు సంప్రాప్తించె మల్లేశ్వరా॥ 246

శా. శ్రీరామాధవునంతవాఁడు జనియించెన్ బందిగాఁ బందగా
నేరామాధవుఁడేనిఁ బుట్టెనొకొ ? యాయీకారణమ్మైమహా
దారంబౌఁగద ? పంది? దానినటు మద్ధామాంతికస్థమ్ముగా
నారందోలిన పందకె నతులి వే యర్పింతు మల్లేశ్వరా॥ 247

మ. చదువున్ సందెయుతేని దుర్భగులునిచ్చల్ పందులన్ దోలి గా
డిదలన్గాచి కుటుంబ రక్షణమెటో దేకింతురీ కుంకె లీ -
వదరుంబోతులు భావిదుర్గతికి నైవక్రించుచున్నారు, త
ప్పదు కర్మంబునుబట్టి బుద్ధియిటులే వక్రించు మల్లేశ్వరా॥ 248

శా. కారుణ్యన్ జెడువృత్తిలోదిగి కడుంగంకోష్ఠమై గర్భ దా
సీకాముండయి బ్రాహ్మణస్వహరుఁడై జీవచ్ఛవంబైన యే
కాకిన్ బూజరివాని నూఁతగొని తత్కాపట్యమున్ గానఁగా
లేకీ లేకిపనుల్ పొనర్తురకటా బాళిన్ మాలి మల్లేశ్వరా॥ 249

శా. "దేవస్థానపు టీలుసున్న"దని ముందే చెప్పితిః— వీనిదు
ర్భావంబున్ గని యొక్కొ యయ్యది యెటో బల్ మిత్తిగామాటి రే
పేపీనిః— గబళింప నున్నదఁట ? నీకేమోఁచ దీపాది స
ద్భావం బబ్బఁగవచ్చునంచు మదిలో భావింతు మల్లేశ్వరా॥ 250

శా. దేవస్థానపురూలు నెంచలకయా ? దేవేశ ! నీవీ చెడుం
దోవల్ద్రొక్కెడి నీమ నిర్చకుని దుర్దోషమ్ము సర్వమ్ము నీ
భావంబందు నెఱింగి యుంటివిగదా ! పండ్లూడఁగాఁదన్ను చో
నేపంపుం బనులాఁగితిన్నఁ బడఁడే ? యీకూళ మల్లేశ్వరా॥ 251

శా. విప్రస్వాపహృతిం బొనర్చెను గదా ! వీఁ, డిట్టిదుర్మార్గు నీ
యప్రాశ్యున్ జడు శిక్షచేసితివె ? యన్యాయమ్ముపేక్షింతువే ?
"విప్రస్వం విషముచ్యతే" యనునుడిన్ వెఱ్ఱుల్ ప్రసంగించిరే ?
క్షిప్రంబీ చెడుగున్ హరించి నుడి వాసిన్నిల్పు మల్లేశ్వరా॥ 252

మ. తనమిత్రుండగు నీదు లెంక ద్విజవిత్తమ్మున్ హరించెంగదా ?
యని మా కుంకయు నట్టి పున్నెమునకై ధ్యానించి తావెట్టి బా
పని సాధ్విన్ విధవన్ స్వశక్తినెటులో వంచించె నీ యుర్వరన్
గనుమయ్యా ? యనలాక్ష ? కన్ దెఱచి వేగంజాఁగ మల్లేశ్వరా॥ 253

శా. నేఁ దిస్నట్టి పదార్థ మర్పకున నెందేభోజ్యమౌనంచు నీ
వావం బొక్కొ ? ఘటించితీవు విసమున్ భర్జించె బ్రహ్మాస్వ పుం
జేమన్ మెక్కితివాక్కొ ? యియ్యది యెటుంజీర్ణింప దిల్లంతటన్
బోదామూలము శుద్ధిచేసి విడుచున్ బో ? చూడు మల్లేశ్వరా॥ 254

శా. గోవుల్ పూజ్యములంచు రోగవ ! మహాహంత్రాత్మకుల్ వీండ్రు ద
ర్వా వేశమ్మునఁజేసి మామక గవిన్ వ్యాజమ్మెహో పొల్పుచుఁ
ధావిస్ఫీయగతి పరిబోధనముగా బాధించి నోరెండి వా
పోవన్ జేసిరి చేటుకాల మిదియేపో ? చూడు మల్లేశ్వరా॥ 255

శా. చేటుంగాలమెరాకయున్న వృథగాఁ జియ్యెక్కి చండాల పుం
గూటిన్ మెక్కి బహిష్కరింపఁ బడి సద్గుర్వాగ్రహాగ్నిస్ఫుట
ద్వాటిన్ ద్రుగ్గెడి దుష్ప్రియత్నములుసల్పంగాఁ బనేమయ్య ? నీ
నోటంబల్కుము హేతువున్న విని సంతోషింతు మల్లేశ్వరా॥ 256

మ. పరమాపాత్రులపల్ల గ్రామము వృథాపాడౌచునుండంగ నీ
వరరే యెందు కుపేక్షచేసెదవో ? దేవా ? సుంతవాకొమ్ము ! సం
సరణంబెట్టులొయీఁది కొంచును దురాశామూషితుల్ కాని స
చ్చరితుల్ వీరల గోల కోర్వగలరే ? చర్చింపు మల్లేశ్వరా॥ 257

శా. దాసీరండకుఁ గొంగఁ గట్టుకుకునై తానీమ పూజారి ని
శ్శ్వాసమ్ముల్ బిగఁబట్టి తప్పుసుడులన్ సంతానవంతున్ మర
ఖ్యాసం బెందునులేని గేస్తునెటులో వంచించి యన్యాయపున్
దాసున్ జేసి మదాగ్రహాగ్నిదరికిన్ రప్పించె మల్లేశ్వరా॥ 258

మ. చెడుబోధల్ పొనరించుఁ గాక యలదాసీభర్త, సంపూర్తిగాఁ
జెడియేయుండె స్వయంకృతాఘములచే శేషంబు మచ్ఛాపపు

స్నుడులం దీరెడిఁగాక. నేస్తితఁడు పందుండౌచు మద్భాపపుఁ
బడబాగ్నిం బడనెంచ నేమిటి కయా భావింపు మల్లేశ్వరా॥ 259

శా. పిల్లలన్ జెల్లలు బోటఁడుండి రెటులో బీదయ్యు సంసారమున్
బిల్లన్నెట్టుచునుండె బందుగులలోఁ జాలన్ దలన్వంపు సం
ధిల్లన్ వంశము పొల్లుగాఁ దనకు నంతే వాసులున్ మోరపైఁ
జల్లన్ దానెటులీ గృహస్థు చెడు కర్జంబూనె మల్లేశ్వరా॥ 260

మ. ఇసిరో ? యే మొగమౌచు బందుగులమో మీతండ్రు వీక్షింపునో ?
పసివాడో ? పసరంబొ ? లేకునికిఁదాఁ బాషాణమో ? కాదు మా
నిసియై సత్కవిచేతి సొమ్ముఁ గొని దుర్నీతిన్ బ్రవేశించి యి
ట్లు సురుల్ వాయకనిల్చి యుండఁగలఁడొక్కో? పేఁడు మల్లేశ్వరా 261

శా. అన్నమ్మున్నను లేకయున్న మునుపే యన్యాయపుం గల్పనల్
పన్నన్నేర్చిన దుర్భగుల్ జనులలోఁ బ్రాదుర్భవంబందరి
ష్టన్నున్ జెన్నఁటి మూఁక పెచ్చుపెరిగెన్ హా ? గ్రామముల్లాడి యే
తెన్నుంగానక నిన్నుఁజూచెడిఁ జుమీ ! దేవా మల్లేశ్వరా॥ 262

మ. కపటన్ జూచినఁ గూడ సాక్షిగణ మెందీక్షించినన్ దుర్మద
ప్రిపురాహంకృతు, లెందు గర్గొనిన యుగ్రస్వారంభు, లెందారయున్
దుచరిత్రిద్విషు లెందుఁగన్న గరుణాహీనాత్ములై గ్రామమే
పుచెడన్ గేస్తురెటుల్ వసింతురిచటన్ భూతేశ మల్లేశ్వరా॥ 263

శా. నోటం బుర్వులురాలు మాఁతలనుమందుండౌచు మాకుంకయే
లోటున్ లేనిమహాత్ములం గుటిచి పేర్మిన్ ద్రోలఁగాఁజేయు బల్
పేడెత్తెంజుమి పీనిపోతరము స్పర్శీయమ్మసం జోలము
ద్చాటింపన్ దటియమ్మొ నేమిటి యపేక్షాబుద్ధి మల్లేశ్వరా॥ 264

మ. పతితుండౌ నలపాప రాభముఁడు సంభాషించు నాయాయసం
గతపుంగూతలు వింటివేకదః తదాహారమ్ముఁ దద్దోషపున్
గతులు న్నీవెఱుఁగంగ నేరవెఁ బలాత్కారమ్ము గావానినా
హుతినా నీయనలాక్షి వైరానవదేమో? తెల్పు మల్లేశ్వరా॥ 265

శా. సీయాతెంకయు మాయ కుంకయును వానిం గుక్కగాఁ జేసి "మే
మే యున్నారము పైనగూయు" మనునాయీ సారమేయుండు స్వ
ర్భాయుష్కత్వము కల్గిఁ గూసెడిని మిర్వ్యాహారముల్ వీనికే
ప్రాయశ్చిత్తము చేసెదో? యెఱిఁగి సంబాళింపు మల్లేశ్వరా॥ 266

శా. కేలన్ దర్భలు ప్రోల నున్నయని జక్కెన్ మూటనోటన్ మహో
ద్వేలంబౌ పొగచుట్ట ధూమము పయిన్ ప్రేలంగఁ బౌరోహితిన్
గ్రాయన్ వీఁ "డవిదాహి" దంటిఁగనినేఁ గాలాను కూల్యమ్ముచే
కోరిన్నాఁ దొదిగెన్ గదున్ మిగిలె నేఁడో? రేఁగి మల్లేశ్వరా॥ 267

మ. తగు శూద్రుల్ గల గ్రామమే యిసనెకం దద్వేషులన్ గాంచి "యీ
నగుఁ బాటున్న దకేఁడు నీకుఁ గలపె న్మాయింటికేన్ రాకు నీ
తెగుండెతే మదిరెంజుమీ" యనుచునే ధీమంతుఁడో మోరవా
యఁగఁ బిట్టుంగద? యట్లుగామి నిటువీఁ డల్లాడు మల్లేశ్వరా॥ 268

మ. "మనజాతిం గల దోసమున్ మనమె సంబాళించుకో యుక్త" మం
చును సేనించుక మంగలింప నది యీశుంతన్నకున్ ద్వేషముం
బెంచెన్ మున్ దఱిగామి నోరుడిగి మాపేర్లిత స్నలిప్తాంతగా
నను వీఁ డూరక తిట్టు వింటివికదా? నాసామి మల్లేశ్వరా॥ 269

మ. కలికీలాటి యధాస్యలుండుదె యహంకారమ్ము బెంచితో?
యంతి స్త్రీను బతున్ గణించుటవి సర్వానుహ్యామింపెంచితో
బలుదింగాక పెతున్ డినంతటనె యీకుంకంచు దోనెంచితో?
తెలియన్ జాల ధనమ్మనోగతము నోచేవేశ మల్లేశ్వరా॥ 270

మ. పలుగున్ గాడిసి యర్భకుండిసఁడు దీపమ్మని నాకంచులో
నలుపన్ బూని మహాప్రాజ్ఞుఁ జనుట నిందావంతియున్ నాను
ల్కుఁ జేటున్నన రణ్యరోపనము త్వత్ప్రాప్యమ్మటం చందువో?
శిల చేషించెఁ గదా? యడేయపఁడు నీచేపెల్ల మల్లేశ్వరా॥ 271

మ. మను పెల్లుమ్మను వండినట్టి పొలమమ్మంగాని పంపానసే
పనయుమ్మన్ పిసియించినట్టి యలయున్ వ్యర్థమ్ముగాఁ బోవదో

యనఘా? యిప్పుడ భూతపూర్వ పరిభాషార్థంబు తోడౌ జ
య్యున నీయంశగులన్ హరింపుమిక మాంద్యమ్మేల మల్లేశ్వరా॥ 272

మ. స్థల మెవ్వానిది యేని స్వీయమనియే తాత్పర్యమా వీడరికే
పొలమేనిన్ ఏమదేయటంచు మదిలోఁ బుట్టున్ సురాశాధరం
బిలసీలాటి దురాత్ములున్నయెడ నేస్తేలాగు నాఁగాఁపురం
బెలమిన్ జేయగఁ లాఁడు: కోర్టొకటి దిక్కై మాకు మల్లేశ్వరా॥ 273

శా. ఉండెన్ గోర్టను కొండమీఁజడులకే యుచ్చత్వ నీచత్వపున్
గొండాటమ్ములు రేమి నయ్యెడల హొంటల్ బొంకి తన్నేతచే
దండింపం బడకెట్లొ తప్పికొనుటే విత్తమ్ము కాదేని యీ
బండల్ శిక్షితులయ్యు మానరు దురభ్యాసమ్ము మల్లేశ్వరా॥ 274

శా. నాపై పింద్రొకతప్పుఁ గేసిదికి రిమున్ న్యాయంబె చేకూతె నం
దీపాపుల్ చెడిపోయియున్ మరల నాయీపాతిశాలా గృహం
బూఁపన్ జొచ్చిరి దొడ్డికష్టపడి యీ యుచ్ఛిష్టులన్ దోఁగో
ట్లేపాటిం బనినే యదియెప్పుడల నీవేకోర్టు మల్లేశ్వరా॥ 275

మ. "ఇల యొండిన్ మగఁదేమి సేసెడిఁ" దరిపాహీనున్ శిష్యుందేమి దా
సలుపున్, నాపనియుంటిసామెత భయచ్ఛాంతి పరిహారమ్ము మీ
ఖలు నిర్లజ్జత దానికిన్ మిగులఁ దారుణమ్ముగాఁ దోఁచె ను
ర్గలితుస్వీని నుపేక్ష సేయుట యనర్థంబయ్యె మల్లేశ్వరా॥ 276

శా. ఏమాత్రమ్మును సిగ్గు లేదనియె మా యీగాత్రము మిన్నుముతో
నే మాటనియుఁ జెప్పఁగొంకెడిని నీపీరాతు వేచూపె దో
స్వామీ? దీనికి బుద్ధివచ్చుటెటులో వాక్రుచ్చు రాయన్నదో
నేమన్నఁ గృహ మేధివర్గమున నేదీదారి మల్లేశ్వరా॥ 277

శా. నీకొక్కండవె శక్తియుండియును దీనిం గోర్టుకెక్కింపమిన్
జూ? పెడిట్టుల నీపయున్ దుముకు "నీపుం" డంచు లోనెంచి పెఁ
చేమింపన్ ఆసనన్ సహించుటది నీదే తప్పు" నా నొప్పితిన్
దేవా! నామనవాలకింపు మటుచేసం బెప్పి మల్లేశ్వరా॥ 278

శా. ఊరుం బేరును లేనిశుంఠఁ బరమాయోగ్యున్ జనున్ వీనినేఁ
గారాగారము సేర్పఁ బొంచెఁగడకున్ గక్షమ్ము నందున్ రికా
ర్తారన్ బెట్టుక కోర్టు కెక్కెనెడ మర్యాదాపరుల్ సూచి "సీ
సీ" రావమ్ము లొనర్తు" రంచు మదిలోఁ జింతింతు మల్లేశ్వరా॥ 279

మ. అయయో? నిత్యము గంగరావులె గృహంబై పంటపూటిండుతే
శయ సీయస్థలు లన్న శాలలును నైసాక్ష్యంబె కూడౌ దురా
శయుఁ డేమేని యొనర్పఁగాక తనకున్ శాంతంబె కర్తవ్య మం
చు యశోర్థుల్ విధియింతురంచు మదిఁ దోఁచున్నాకు మల్లేశ్వరా॥

శా. కాదే నిస్పృసుఁ గూర్చి వీఁడు చెడుగుం గర్జమ్ములం జేసినన్
వాసుల్ వైచినఁ జేమమేసినను దుర్వ్యాహారముల్ గిల్కినన్
బోదెన్ బూడ్చిన నేమిచేసిన "నదేపోని" మ్మటంచేను దు
ర్వాదమున్ వీనిక్షమింతునే? యడఁపనే వైరమ్ము మల్లేశ్వరా॥ 281

శా. ఏఁ గోర్టెక్కుట యొక్కటే కడమ కానీ యెక్కుచో వెంటనే
యీ గర్వాంధుని బూడ్చివైచుఁ ద్రుటిలోనే కోర్టు దుర్వాదముల్
సాగం బోవట "వీఁడపాత్రుఁ" డని నిచ్చల్ గోర్టెయుంగుంటమే?
నా గంభీరత నీవెఱుంగుదువిదే నాకోర్కె మల్లేశ్వరా॥ 282

మ. అకలంకుండగు గ్రుడ్డిశిష్యునొకనిన్ వ్యాజమ్మె దోపొల్పి యీ
సకలంకుండును వీనితమ్ములును నిచ్చల్ గొట్టఁగా నేఁడు పూ
మ. తలిదండ్రుల్ గుణవంతులైన యెకలక్షా దత్యానుఁడై పుట్టఁగా
వలయు న్గానియెడన్ మనుష్యజని దాల్పన్ రాదయే వృక్షమో
శిలయో లేక మెకంబొ తా నగుటయో శ్రేయంబు మా కుంకలీ
కలుషాననుజుమి? యింతగాఁ జెడుట నిక్కంబింత మల్లేశ్వరా॥ 461

మ. కొడుకుల్ దుర్మతులైన తల్లులును బెక్కుల్ లోకమం దుందుర
ప్పడఁతుల్ గొడ్డు లొనర్చు దుష్కృతులపై వాత్సల్యమున్ జూపి యె
క్కుడు ప్రోత్సాహ మొనర్పరట్టి దిటఁ గన్గో నయ్యెడిక్షా వీండ్ర కీ
చెడుచెయ్వుల్ జన నీ ప్రసాదము సుమీ? శ్రీకంఠ మల్లేశ్వరా॥ 462

మ. నను నూరేగఁగఁ జేసి రన్న నుడి కర్ణంబుల్ ప్రవేశించి యా
ఘనురా లొందిన బాధ నీ మదికె తార్కాణంబు. తత్సాధ్వి యా
వను దిన్నట్టిదిపోలె? బిట్టఱచు నవ్వాగ్వైఖరుల్ వింటివా?
యనయుల్ తత్సతి కుద్భవించుటయు దూష్యం బౌనె మల్లేశ్వరా॥ 463

మ. అలఘుల్ నన్ను సభాధిపత్యమునకై యాహ్వానముల్ సేయ మా
పలుగుంగుంకలెటింగి యేడ్తు రఁట? పాపం బీసుకున్ దాసులై
తులువల్ దల్వని వంత లోఁ గొని యిటుల్ ఘూఘూలకుక్షా బాత్రులై
రిలలో నస్యుల వాసి కీసు గొను వాఁ డేమౌను? మల్లేశ్వరా॥ 464

మ. చదివెన్ మొన్నటిదాఁక శిష్యుఁ డయి యే జాడ్యుండు వాఁ డిప్పు డే
బెదరున్ లేక వృథాగ దూఱు నఁట నన్ బేరెత్తి. యవ్వాని త
ప్పిదమే మున్నది? వాని కట్టి చౌరవన్ బిట్టిచ్చి పుట్టించు త
ప్పిద మెల్లన్ భవదీయమే నెఱుఁగుమన్ విశ్వేశ మల్లేశ్వరా॥ 465

మ. గురునిందన్ బచరించినన్ వినరు మూర్ఖుల్ గూడ మచ్ఛిష్యుఁడే
దురితంబుం బొనరించి పుట్టెనొ గుడున్ మచ్ఛాషలాతంగ నీ

ధర నేలాదృశుఁ బుట్టఁ జేసి మిగులన్ ధన్యత్వమున్ జెందె నీ
చరితం బిందుల కేసు సంతసిలెదన్ సర్వేశ? మల్లేశ్వరా॥ 466

మ. దుర్వృత్తుల్ భవితవ్యముం గనక దుర్దుఃఖమ్మునంజేసి యం
తర్వాణిన్ దరవాణి. యం దలచుచున్ దత్తేజమున్ మాన్ప మా
గర్వాగ్రింపు లోనర్చు దుర్నయమునుఁ బోకల్ గంటివే? పిండ్రికున్
సర్వాంగక్షురకర్మ మిప్పనుచె సూ? సంధించు మల్లేశ్వరా॥ 467

మ. తనకున్ లాభము రెండు వేలవసుకన్ దర్వ్యమ్ము చేకూరునం
టెనుఁబోతన్నకు నీ కృతిపర్వర మచ్చేయైనచో వెట్టివాఁ
డను మోదించెడి నంట? కుంక యిటు తా నందాఁక నున్నం గదా?
తన మర్యాదకు వ్యాజ్య మేయఁ గలుగుఙ్గా దత్త్వజ్ఞ మల్లేశ్వరా॥ 468

మ. తనకున్ లాభము నన్నవస్త్రములు విత్త మ్మాయువున్ సర్వనా
శనమున్ జేసిననాఁడె యీ కవితప్రస్తావార్హమై ప్రాజ్ఞులా
ఘనులం దెల్లెడ వ్యాప్తిఁ జెందెడి నటుల్ గాకున్నచో దీనికిన్
బనియే లే కొక మూలనే యడఁగెడిన్ బ్రాల్మాలి మల్లేశ్వరా॥ 469

మ. ఒక జాల్ముం డొక సత్కవిన్ జెనకి యెన్నో తప్పులుం ద్రోవలన్
వెకలుల్ గొందఱు తోడుగా మెలఁగి భావిశ్రీయమే కాక తా
నకలమ్మున్ విరలమ్ముగా సమనె. నన్ చారిత్ర మిద్దానిచేఁ
బ్రకటింపంబడుఁ గార నీ కృప యథార్థం బౌచు మల్లేశ్వరా॥ 470

మ. తనకున్ వద్దిసముల్ ఘటింపఁ గల సోపద్యల్ గలా రంట? యెం
టనె నాపైఁ దెగి తాను జుచ్చు నట? నీ నామాంకితం బైన యీ
ఘనకావ్యమ్మును నైపఁ జాలఁ డట? పింక న్నిట్లొగిన్ బ్రేలెఁ డ
వద్దినపున్ముచ్చట దీర్చుకుండుటది నీడే లోటు మల్లేశ్వరా॥ 471

మ. తనకున్ వావర మైన కాలమున నప్తద్వారమం దుండి తి
ద్దినపుంగోర్కెను వాగ్వధూమణియె నిర్దేశింపఁగా దోలు. ని
చ్చినను మున్ గోరఁడె కుంభసమ్ము. నిటులే వద్దిమ్ము రాఁవద్దిన
మ్మును గోరెన్ మునిపమ్ము కీర్తి యశము మున్నాలింపు మల్లేశ్వరా॥

మ. మన మఠా మాట "తథాస్తు" దేవత లొగిం బాటించు వారై "తథా"
స్తని సార్థక్యము గూర్చుచుందు రటంచు? మా "యంత్రబ్రహ్మ" చావల్ ఖరా
బునకున్ దక్కఁదవన్యమ్ముం దెలియమిన్ ముట్టుల్ వేసన్ సుద్భుఁద
ద్దినమో తద్దినమో" యటంచుఁ గను తద్భీమత్తి మల్లేశ్వరా॥ 473

మ. పరమాభాగ్యుఁడు వీఁడు శిష్యుల నొగెన్ బ్రహ్మశుఁ దాఁ దిట్టుము
ష్కరుఁడై కొట్టఁగ నంగు, నాకతనమచ్ఛాత్రుల్ తనుంగొట్ట రం
చెఱుఁగున్ నేనిఁక నాజ్ఞవారలకు నీవే వీని దోరింతు వం
చుర కీ వెందుల కాలసించెదవొ? నే నూహింప మల్లేశ్వరా॥ 474

మ. కుంకల్ సల్పెడి తప్పుడుం బసులు సెబుల్ జెప్పితిన్ వీండ్రి యి
ప్పంకమ్ముల్ విని రాజరాజపురిఁ జెంపల్ వాయఁ గొట్టంగ వి
శ్శంకుల్ గొందఱు సిద్ధమై యది యు దోసం బంచు వారించితిన్
మంకుంగుంకల స్వాపరాధము లెపంబాళించు మల్లేశ్వరా॥ 475

మ. ఒక విద్యార్థిని గుంకలందున ద్వితీయుం "డౌరః మా శాస్త్రి సీ
వకటా? యేరికొ చెప్పినాఁడ" వని యన్యాయమ్ముగాఁ గొట్టఁగా
నకలంకుల్ గని గ్రామపున్ ఘనులు ప్రాయశ్చిత్తమున్ జేయు మి
న్నక నోర్మూసుక పెద్ద కుంక యొదిగెన్ గన్గొంటె మల్లేశ్వరా॥

శా. మా కర్మమ్మటు కాలి శాస్త్రులయెడన్ మర్యాదకున్ దప్పుటన్
లోకుల్ "తుంటరు లండ్రు మ" మ్మని కనుల్ సోసో జలంబాన దు
ష్పాకుం డూరక కుంక యేడ్చె నటఁ? రచ్చల్ బిల్వఁగాఁ బోయి యీ
సీకొట్టుం బ్రదు కేల చావఁ దగదే? శ్రీకంఠ మల్లేశ్వరా॥ 477

మ. తన దౌర్జన్యము రచ్చకీడ్చెనని మా దద్దమ్మ తమ్ముండు తోర్రి
వ నెటో కాచి కలార్థిఁ బట్టికొని ఛత్రాగ్రింతమ్మునం జెరు లే
మిని "దిక్కెవ్వరు? నీ" కటం చడిగి బల్మిన్ రేయిఁ గొట్టెన్ జుమీః
యనయున్ దుర్మదుఁ జూచి సైఁచుటయు న్యాయంబౌనె? మల్లేశ్వరా॥

మ. ప్రతి విద్యార్థిని వెక్కిరించుట మొదల్ పాపిష్ఠ కృత్యమ్ము లి
ప్పతితుల్ కుంక లొనర్పఁ బూని రది నన్ బాధించు నంచెంచి దు

ర్మతు లీ తుంటరు లిక్కాతమ్మునన భస్మం బౌదు రం చేఁవలం
చితి ముమ్మాటికి నట్టులే జరిగెఁజూ శ్రీకంఠ మల్లేశ్వరా॥ 479

మ. చట్టుంబట్టుల నుండు గ్రామముల "నీ కుంకన్నలన్ గట్టిగాఁ
గొట్టంగావలె" నంచుఁ గొందఱును, "నీ కుంకన్నలన్ జెప్పుతోఁ
గొట్టంగావలె" నంచుఁ గొందఱును సంకోచమ్ములన్ వీడి బల్
పట్టుంబట్టి ఛివాట్లువైచిరి మొగాల్ వాడంగ మల్లేశ్వరా॥ 480

మ. ఇటుపై శాస్త్రిలఁ గాని శిష్యులనుగానీ మీరు మీవాండ్రు ము
న్నాటి పోల్కిన్ జెనకంగఁబోవునెడ మీ ప్రారబ్ధకర్మంబు రా
లుట ముమ్మాటికిఁ దప్పదన్న పలుకుల్ కుంకల్ చెవుల్ సూడ న
క్కట? యాలించియు దుర్విదగ్ధపుగతుల్ గైకొండ్రు మల్లేశ్వరా॥ 481

మ. జరిగెన్ గుంకలయింటనేఁ దొకమహాశ్రాద్ధంబు, నన్నయ్యెడన్
బొరి దూషించుటయే యధిశ్రవణమై పొల్పారుటల్ వింటిఁ దుం
టరు లీ కుంకలయెల్ల శ్రాద్ధము లిటుల్ నా దూషణం బొప్పఁగా
జరుగుంగావుత నీ యనుగ్రహమునన్ సర్వేశ మల్లేశ్వరా॥ 482

శా. ఏ విద్యార్థినిఁ గొట్టెనో యతనియూ రీ కుంక తా నేగెనో
దేవా? యుంటటఁ జెప్పు చేతఁ గొని "చీ? దిక్కేది? నిన్నిప్పు నేఁ
జావంగొట్టినఁ జెప్పు" నం చడిగె పచ్ఛాత్రాగ్రజన్మండు; చా
ర్జీ వెట్టె న్మఱి దేబె నీ వెఱుఁగవే? సిగ్గేది మల్లేశ్వరా॥ 483

మ. మగనిన్ గొట్టియు నాత్మమోహమునకున్ మల్లాడి ఫిర్యాదొన
ర్చగ యాశిన్ బురుడించుచున్న మన యీ కుంకన్న దుర్వృత్తికిన్
దగవర్లున్ దగ మోసపోదురు? కదా? తద్వ్యేతరాలాపులన్
మొగమున్మాడ్చవయేని నిన్నెపుడు నమ్మన్ దేవ? మల్లేశ్వరా: 484

శా. దుర్జాతిత్వము కల్మి మా ఖలునకున్ "ఛూ! ఛూ!" లకున్, జోలి లే
దౌర్జిత్యమ్మును లేద తెల్వియును దా నామాత్రమే. యట్టిచో
దౌర్జన్యంబె సహాయమై దొసఁగొగిన్ దాఁ జేసి చార్జీ నిడెన్
నిర్జీవం బగుఁ గాక వీనిపని వీనిన్ మ్రింగి మల్లేశ్వరా॥ 485

శా. మోకాల్నొప్పి కలార్థులన్ బెనిచి యేమోపానమున్ జేసినన్
పోఁకన్ బోయెడినంట? కుంకన యిటుల్ పేరిలన్ మొదల్వెట్టె నీ
శోకం బేలొ? కలార్థులన్ గనిన మా శంతన్నకున్ వీని దు
ష్పాకం బింతగఁ బండఁ దాటియు నుపేక్ష్యం బౌనె మల్లేశ్వరా॥ 486

మ. ప్రకటింపంబడెఁ గుంకపర్దనరుకుల్ పంచాయితీ కోర్టులో
వికలుండై యొక మంచి చేసికొని నిర్విణ్ణుండునై యెల్లయ
మొకమందే "తుఫూఫూతుఫూ" యురియ మా ముగ్ధుండు జీవించె నీ
వకళన్ దాసియు వీనిపుట్టువు కడున్ వర్ణ్యంబు మల్లేశ్వరా॥ 487

మ. తగులంబెట్టినఁ బాతిపెట్టిన మొగాల్ దగ్ధమ్ముగావించినన్
బొగచూరించినఁ గాటిలోనిడిన, "ఛీ? పో? నీచ? యన్పుక్క ఘనుల్
వెగఁగాండ్రించిన బుద్ధిరాని ఖలులన్ దేవేశ? యే రీతిగాఁ
బాగ రేచింతువొ? నీకుఁ జెప్పవలెనే? భూతేశ? మల్లేశ్వరా॥ 488

మ. ఒకకొన్నాళ్లిది గ్రామదోష మని నే నూహించితిం గాని యీ
వెకలుల్ "దుర్భగు"లం చెఱుంగ పిదపన్ వీనమ్మనుం గ్రామ మా
త్మకుఁ దప్పబ్బు నటుల్ చరింపమి నిఁకన్ దద్దోష మంచిందు వ్రా
యక నీ దోస మటంచుఁ బేర్కొనెదఁ దథ్యంబింత మల్లేశ్వరా॥ 489

శా. ఐదయ్యేన్ శతకమ్ము లట్టుడికినట్లై యెప్పు డింకెప్పు డీ
మా దర్పోటులు రూపుమాయు"టని గ్రామంబాగ్రహోదగ్రమై
నీ దిక్కున్ గనుచున్న దేకతమొకో? నీ పూరకున్నావు మ
ర్యాదాహీనుల రూపుమాపుట యకార్యం బౌనె? మల్లేశ్వరా॥ 490

మ. అవమానంబులు లెక్కసేయ రని నీ యాంతర్యమే పూర్తిగాఁ
బవి చూపెంగద? యెంద తెన్ని గతులన్ "జాచాలు ఛీ ఛీలు, మున్
దవులన్ జేసిరి "దున్నపై చినుకులై" తత్పర్వమం బోయె ని
క్క వీకి న్నికును దిక్కఁగావలయు లోకఖ్యాతి మల్లేశ్వరా॥ 491

మ. ఇటుకల్ కాలిచి యమ్మకో లనఁ గడుఙ్ హేయాతిహేయమ్ము మా
రటకుల్ దీనికి నగ్గమై రిది మహారణ్యమ్ము సంగావ సం

కట మీ దుష్కృతి గ్రామమధ్యముననే కల్పించినార్గోతు లె
న్నటికిం బూడ్చెదొ ? యీ చరిత్రవిదు లానందింప మల్లేశ్వరా॥ 492

మ. మును పగ్గాధిజు యాగముం జెరిచి రమ్యార్ఘాగ్రిణుల్ పాతశా
లను శర్ధించుటలోసుగాఁగలుగు నైర్ల్యజ్ఞపరియుక్తమ్ములౌ
ఘనకార్యమ్ములు మా యనామతరుపుల్ గావించి రే తత్ఫలం
బును వీండ్రెఁగుడిపింతువో ? గిడుపవో ! మోమోడి మల్లేశ్వరా॥

శా. మోమోడన్ బని యేమి నా కనెదొ ? మా మూర్ధాగ్రిణుల్ నీడు ప
ద్ధామంబందున నర్చకాధముసకున్ దాస్యమ్ము గావించుటన్
బ్రేమం బించుక నీకుఁ గల్గెనని యుత్ప్రేక్షించితిన్, ద్వత్కథా
స్తోమంబుం బఠియింప నిట్టి సొబగుల్ చూపట్టు మల్లేశ్వరా॥ 494

శా. విద్యాన్యత్కృతి, తద్దధిక్కృతియు మా వీటిండికుంకల్ సతం
బుద్యోగమ్ముగఁ గొంటపన్ ఫలము మూలోన్మూలనంబౌటయే
"సద్యంబో? యది వేతొకప్టో" యనినన్ శక్యంబె చెప్పంగ నా
పద్వ్యక్తిన్ ఘటియించి తీరు నెపుడో పాపంబు మల్లేశ్వరా॥ 495

మ. విధవల్ లే రని కాదు గాని మఱి మా వీటిండి కుంకమ్మలన్
బ్రిథమోదాహృతికై చతుర్థుఁడు జనింపం బోలు నేతాదృశం
బధమత్వ మ్మిఁక నొక్కచో నరయఁబో మక్కుంక విద్యార్థులన్
వృథగాఁ దిట్టెడి వాని పొం గణపవే ? విశ్వేశ మల్లేశ్వరా॥ 496

శా. కుంకల్ వెంకయు నీదు నగ్రముననే కూర్చుండి జూదంబు ని
శ్శంక ప్రక్రియ నాడుచుండుటకు నే స్వాంతమ్ము లజ్జింపదే
యింకన్ దైవమ వెట్టు లయ్యెదవు నీ విప్పాపులన్ నైఁచుచో
నింకింపంగదవయ్య ? శీఘ్రముగ దుష్కృత్యంబు మల్లేశ్వరా॥ 497

శా. జూదం బాడుట కూటసాక్ష్యములు సత్పూరిద్విషద్భావ మ
ర్యాదాభావకృతఘ్నతాగరిమ ముఖ్యమ్ముల్ గదా ? వీండ్రి స
ర్వాద్యాయమ్మను జన్మకర్మములు నీ వర్జించి చర్చించుచో
బూదెన్ జేయుట కేమి శంక యిఁక శంభూ? దేవ? మల్లేశ్వరా॥ 498

శా. గ్రామస్థుల్ సరిహద్దునూళ్లప్రజలున్ గట్టుక్కతో లేచున
స్లేమేమో చెడుకర్జముల్ సలిపి యా యీ భీతి జీవచ్ఛవ
ప్రాముఖ్యంబు వహించి యిప్పు డెచటన్ వా విప్పుటల్ లేవు, హో?
మోముల్ పూర్తిగ మాడెఁ గుంకల యఘమ్ముల్ పండె మల్లేశ్వరా॥

మ. ఇఁక నీ ష్టే మనఃకప్పుడుంగయితతో నీ నన్నుదూషించుచున్
వెకలుల్ గుంకలలోఁ దృతీయుఁడు రుషావేశమ్ముమై గన్నుగా
నిక పొంగున్ గడు బోరఁగిల్లఁబడెడున్, నా శిష్యుడై నన్నుఁ దా
నెకసక్కెమ్మటు లాడఁగొంకఁడో కదా? యీ కుంత మల్లేశ్వరా॥ 500

మ. గురునిం దూఱుట తండ్రిఁగొన్న నవలాకూటంబు గైకొంట, త
స్కరతాపుష్కరతాకృతఘ్నతలలోఁ జాతుర్యముం గొంట, సు
స్థిర మశ్వత్థము తుమ్మచెట్టుకిరణిన్ ఛేదించుటల్ లోసుగా
చరితమ్ముల్ పొనరించు దుర్భగులు వధ్యుల్ గారె? మల్లేశ్వరా॥ 501

మ. గురునిం దూఱుట లోసుగా దొసఁగు లిక్కాలాల్ నిరాతంకము
ష్కరతన్ జేసి యొనర్చి రియ్యవి భవిష్యద్దుర్గతిన్ సర్వతః
పరిభావమ్ముసఁ దెల్పినన్ గనక మా భగ్నాయతుల్ శిష్యులేఁ
గురు నన్నున్ గురు వెక్కిరించెవరు గన్గోపయ్య? మల్లేశ్వరా॥ 502

మ. నను దూషించుచుఁ జెప్పుపద్యమునసే నాశంబు మచ్ఛిష్యు నె
త్తిని నిల్చెన్ "కులనాశన" ధ్వనియు నర్థిన్ దానఁ దోతెంచె నా
శనకాలం బది దగ్గఱంబడుటయే సత్యంబు గా వచ్చు సూ
ర్యునిపైఁ జల్లిన ధూళి కన్నులఁ బడెన్ రోషించి మల్లేశ్వరా॥ 503

(విరోధిజా ధాతులనాశనాదిమహిమాన్వితము)

మ. మొదలంటన్ బరిభూతిసాగరమునన్ ముమ్మాటికిన్ ముగ్గి మా
వదనంబోతుల సిగ్గు లేమి మరలన్ వా విప్పుచున్నారు దు
ర్మదు లీ తుంట లీ పరాభవములన్ మన్నింప రాకొక్కకనిన్
చిదమట్టింప గదయ్య? శీఘ్రమె యి నుద్యోగించి మల్లేశ్వరా॥ 504

మ. పరమాచార్యుని మ్రొగ్గి మా జనులు దుష్ప్రారంభులై దేశికున్
బరిహాసం బొనరింపఁ బూనియు నధఃపాతిత్యమున్ గాంచి పోం
గఱకై నిల్చిన నిను నత్త మదిలో హత్తింపఁ దేవ్వాఁడు స
త్వర మీ పాపము రూపుమాపి జగమున్ బాలింపు మల్లేశ్వరా॥ 505

మ. అడఁగెన్ బాచకు వాయు కుంకల మొగా లత్యంతమున్ మాడెఁ దా
మడినెన్ తెంకయపూమ్ము నల్గడల గాల్చియు మ్మాగ్రహోదగ్రమై
తడుపన్ జొచ్చెను గోమయోదకముతోఁ దద్దాటికిన్ దోఁగి భ్రమా
న్వడుటన్ గుర్కిక్కెనపేలచందమున నున్నారిప్డు మల్లేశ్వరా॥ 506

మ. లవమున్ జోక్యము లేనివానివలె వాలాయమ్ము గన్పట్టి దూ
రవులన్ గుంకల నాఁడునాఁటికిని దౌర్బల్యమ్మునన్ ముంచి మా
నవతాదూరులఁ జేసి చంపితివి పాపిణం బున్న నే మయ్యెడిన్
శవముల్ మే లనిపించు నీ చెయిది కాశ్చర్యంబు మల్లేశ్వరా॥ 507

శా. సర్వస్వమ్ము హరించి తెంకకు మనశ్శల్యమ్ము సంధించి తం
త్రైర్వైరమ్మును గూడుగుడ్డలయెడన్ దారిద్ర్యమింతొప్పి మా
గర్వగ్రంథులఁ గుంకలన్ జదిపి తక్కంకోక్తిపనిం బాచకున్
గీర్వాణమ్మడఁగించి కూర్చితి విసుం గీర్తింతు మల్లేశ్వరా॥ 508

శా. దేవస్థానపు టాలు సన్నమదిలోఁ దీపంతగా చేయు గా
నీ విజ్ఞుల్ పరికించి చూచినయెడ న్నిర్జాయకుల్ ప్రాజ్ఞులై
భావం బెక్కెద రెంద ఱెన్ని గతులన్ భ్రష్టాత్ములై యర్చకుల్
దేవద్రోహ మొనర్చు చుండరా? వినిర్దేశింపు మల్లేశ్వరా॥ 509

మ. "తరవాణీ? తరవాణి" యంచు గురునిం దాఁ బిల్చినన్ సర్వత
న్పరిహాసంబొ మతాంధతాహేతువుగ దుర్వారజ్వరావిష్టుఁడై
పరశీలింపక కుంకలం దొకఁడు తర్వాణిం దెగం ద్రావుటన్
జరిమావస్థకు వచ్చె నియ్యది మహాశ్చర్యంబు మల్లేశ్వరా॥ 510

శా. బుద్ధిన్ జెప్పితి వింక దుర్మరణమున్ బొందింప కీ వింతతో
నష్టంబమ్మున నుండి పోఁచునెడ నిన్నే కాక నన్ గూడ యా

పద్దేశమ్ము నుతించుఁ గర్మ మది దుర్వారం బటంచన్న నా
పద్దైవంబవు కాకపోదు విది దుష్ప్రఖ్యాతి మల్లేశ్వరా॥ 511

మ. అఖిల గ్రామములూడఁ గుంక లతిమర్త్యాపాయులై యుంటచే
సుఖ మివ్వాండ్రకుఁ గల్గు టొప్పదు పరాసుత్వమ్మె వాంఛించు నో
మఖవిధ్వంసక ! యట్టు లయ్యు "సుఖ మిమ్మా" యంటి "సర్వేజనా
స్సుఖినస్సం" తను మాట కర్థమును సంశోధింపు మల్లేశ్వరా॥ 512

శా. కొట్టం గూడదు దేనినే నొకతఱిన్ గొట్టన్ బ్రసక్తించినన్
గొట్టన్ రాదు దరంబుమీఁద నని ప్రాజ్ఞుల్ వల్కుదుర్ సర్వథా
చెట్టల్ వీండ్రని నే నెఱింగియు నినున్ జేసాచి యాచించెద
న్నట్టేటన్ బడి మున్గు కుంక కసుదానం బిమ్ము మల్లేశ్వరా॥ 513

మ. మును పప్పోతనరేంద్రు దౌష్ట్యమున భీముం డాగ్రహోదగ్రుఁడై
తన యశ్వమ్మును సీతఁ జేసి యొక పద్యంబల్లి జాఁదిట్టి పో
తనయర్ధాంగి ననుగ్రహించి మరలన్ దాఁ ద్రిప్పె శాపంబు పో
తన జీవించె యశోధనంబు కవికిం దా నిచ్చె మల్లేశ్వరా॥ 514

మ. ఒకచో దుష్టుల దౌష్ట్య హేతువునఁ గోపోద్రిక్తులై సత్కవుల్
స్వకవిత్వమ్ముల వాండ్ర నష్టికొఱకై సాఁగించియున్ దత్ఫలం
బు కడుం దాపగుపట్టునన్ సదయులై బ్రోవంగ నుంకించుతే
సుకవీశత్వపు గుర్తగున్ మదిని సంశోధింపు మల్లేశ్వరా॥ 515

మ. నను నిందించునుగాక నా యెడలఁ బూర్ణద్వేషముం బూనుఁగా
కనయంబుల్ శత మాచరించి నను హేయాలాపముల్ గూయుఁగా
కను మోదించితి నంటి దప్పులకు నే నన్నింటికిన్ వీని దు
ర్జనతం జూడక మృత్యువున్ దోలఁచి సంరక్షింపు మల్లేశ్వరా॥ 516

మ. మొదలే లే వసుకొన్న నీదు కళ యిమ్ముగ్ధాత్మలన్ గట్టిగా
బెదరించెన్ బయి కేగనీకు మిఁక నా విజ్ఞప్తి మన్నించి యీ
పదరుంబోతు ననుగ్రహించి యెటులో ప్రాణమ్ముఁ గాపాడు మం
త్యదశన్ ద్రిప్పుము నీకు నాకును యశం బార్జింపు మల్లేశ్వరా॥ 517

శా. తత్సోదర్యుఁ దొనర్చె ము న్నెఱుఁగవే? "తర్వాణి పద్దెమ్ములన్
వత్సా? తన్ముఖపద్యమం దొదవె దుర్ధ్వానంబు. తద్దోష మా
పత్సంప్రాప్తికి మూల మం చనెదొ? యావద్దోషముల్ వాపి నీ
యుత్సంగమ్మున వీని నుంచికొని యాయు స్సిమ్ము మల్లేశ్వరా॥ 518

మ. ఎచట న్నన్ను నుతించువారె జగతిన్ "హీహీ"లు నన్ గూయు దు
ర్వచనుల్ గానఁగరావు,వీండ్రి నెటులో రక్షించి నన్ వీండ్రు త
దర్చనార్థం బుపయోగ మౌను.రది తద్దన్ నన్నుఁ బేర్రేచి ప
ద్యచయంబున్ భవదంకితంబుగను జేయంజేయు మల్లేశ్వరా॥ 519

శా. మీసాల్ దువ్వి కలార్థులన్ జెనకుచున్ మృత్యర్థమెంతేనియున్
జేసెన్ వీఁడు ప్రయత్న మయ్యది వెసన్ సిద్ధించు కాలమ్మతా
నాసన్నంబును నయ్యె నట్టితఱి ని న్నర్థించితిన్ వీనికై
దోసం బున్నను సైఁచి మన్నితివి సంతోషంబు మల్లేశ్వరా॥ 520

శా. ఏ నీచుం డటు మిట్టిమిట్టిపడెనో యీ నాయెడన్ వాఁడిదే
పో నుండెన్ మఱి యొక్క యూరి కిచటన్ బోనానకున్ గాకొగిన్
"గానన్ లేక దురాయతుల్ చెదుట కిక్కష్టాత్ముఁడే సాక్షి యం
చీ నిశ్శ్రీకు జనుల్ హసింతు రిఁక "హీ హీ "యంచు మల్లేశ్వరా.

శా. ఏ భూమిన్ గొని నెట్టపంటకలహం బీ దేబె కల్పించె నో
యా భూమిన్ గతిమాలి మొన్ననె సుమీ? యమ్మెన్ ఋణార్థమ్ముగా
నీ భాగ్యమ్మున కెందుకో గద యటుల్ హేయమ్ములన్ గూయుటల్
లాభం బిట్టిది యుండ నెట్టులు సుశీలం బబ్బు మల్లేశ్వరా॥ 522

మ. ఘటియించెన్ స్థలఖండశుద్ధి తుదకున్ గ్రామానకున్ దూరమై
యెటకో పొట్టను జేతఁ బట్టికొని పోయెన్ గుంక, లెంకన్న సం
కటపా టన్న ? నవర్ణనీయ మఖిలాంగ క్షౌరమే యయ్యె న
క్కుటిలున్ బాచకునింక నొంపవలయున్ గ్రూరాత్మ మల్లేశ్వరా॥

శా. వీనిన్ దుశ్చరితుల్ దురుష్యము ఖలుల్ వీసంబు శిక్షింప వీ
హీనాలాపుని నోటికన్న మఱి యెన్నెరెట్లు విబ్బంకిల

స్థానంబే బహుమానపాత్రమిది తథ్యం బంచు నీ బుద్ధికిన్
గానన్ వచ్చియు నేఁడు కోఁగదే? యుపేక్షాబుద్ధి మల్లేశ్వరా॥ 524

మ. త్రిలయం బేర్పడె గ్రామమం దఘము నుద్దీపింప నందిర్వురన్
వెతలం గుడ్చితి గ్రామపాచకునకున్ వీసంబునుం గూడఁ బా
చితమున్ జేయవు వీని దుర్నయము నీ చిత్తానకున్ రాదొ ; యి
ప్పతితున్ గూర్చి యుపేక్ష సేయుట మహాపాపంబు మల్లేశ్వరా॥

మ. చదువన్ వీఁడు "పురాణ"మం చవల లజ్జాహీనతన్ జేసి యే
బెదరున్ లేక "తదర్థ" మంచు నొడువన్ విద్వాంసు లా వీధిఁ బో
వుదురేనిన్ మఱి కొంత బిఱ్ఱబిగియున్ బో? "మీ యెడల్ భీతి నా
యెడ లేశమ్మును లే" దటంచుఁ దెలుపన్ హీనుండు మల్లేశ్వరా॥526

శా. ఈ చండాలుని కంఠమాధురియు నీ హీనాత్మ వాగ్ధాటి, యీ
నీచాలాపుని యర్థవైఖరియు నీ వేనాఁడు నాలింపలే
దో చంద్రాభరణా? యొకింత వినుచో నుల్లమ్ములో మండి నీ
వే చెప్పం గొని చావఁ గొట్టెద వటంచే నెంతు మల్లేశ్వరా॥ 527

మ. "ఇది నా పుస్తకము రాఁ బనే మటులు నీవే కొట్టఁగా రాదె యీ
పదరుం బోతు" నటందువే మొ,యుఱకే వాక్రుచ్చితిన్ గాని చె
ప్పెదలోఁ గొంకెదివీనిపైకిఁజన,నీ హీనాత్ము డాత్మీయదు
ర్మదమున్ జేసియె స్వల్పకాలమున భస్మం బౌను మల్లేశ్వరా॥ 528

మ. ఇపు డీ గాడిదకొడ్కు బ్రాహ్మణుని.నా మ్రెమంచు బెల్లమ్ముగా
నెప మేదో సృజియించి మెక్కెడినొకో?నీ లెంక మా కుంకయున్
గపటుల్ బాసటగాఁగ, నిట్టిపనికిన్ గష్టమ్ము నీ చిత్త మం
దెపుడుం బోఁపదె?నిక్కముం దెలుపు మో యీశాన మల్లేశ్వరా॥ 529

శా. ఈ నా పద్మంట?త్వదర్థమై వ్యయము నా యీ తుంటరుల్ సేతు రం
టీ సౌజన్య మెఱింగితే?యకట?నీ విద్దానిచే నెంత సం
తోషం బందెదొ వారు దెల్గులుంగుదురు నీతో నాకు వా దేల? యీ
కాపున్ జేయని పాపకాధము నెటో గాఱింపు మల్లేశ్వరా॥ 530

మ. భూమిస్వామిద్విజుండు, గొల్లరయి, తమ్ముష్టున్ దురాలోచనా
కాముంగా నొనరించి గాడ్దకొడుకుల్ గాఁజేసినా ర్భూమి.నీ
సేమంబుల్ మది నెంచి యే యగు నొకో? సేబాసు? కైంకర్య మో
స్వామీ? నీ కెటువంటి దబ్బినది? యాస్వాదింపు మల్లేశ్వరా॥ 531

మ. ముగుదున్ గూడి యొనర్చు దుష్కృతుల నామూలమ్ము నీ చిత్త మె
క్కఁగ నేఁ జెప్పితి నందు నిష్ఠుర నొగిన్ గారించి తప్పాచరున్
బొగ రేదింపవు. వీను దీనిఁ దనియా? ము న్నట్టిఁడే యయ్యెదు
ర్భగుఁ డిం కీవృథుఁ డుండఁ బోఁ దనుచు సంభావింపు మల్లేశ్వరా॥ 532

మ. కల రెందున్ మొగ మెల్లఁ బేరితకళగాఁ గన్పట్టు దుష్టాచకుల్
ఖలు లామాత్రిముచేతఁ గాచు మన యీ కళ్చన్నగాఁ దన్ననో?
పలుగుంగాడిదకొడ్కు, వీని ననుకంపన్ జూడఁగారాదు చి
క్కులపాలున్ బొనరించి కర్మఫలమున్ గుడ్పింపు మల్లేశ్వరా॥ 533

మ. నలుగన్ దన్నెద మందుర్రి శిష్యు లచట న్నాయాజ్ఞ లేకుండె నీ
యలఁతి స్నీవు నుపేక్షచేసెదవు, దుర్వ్యాహారుఁడై వీఁడు దు
ర్మలినంపున్ మరణంబు వాఁతఁ బడు నమ్మాడ్కిన్ దెగన్ బ్రేలుఁ ద
త్ఫల మైనన్ గుడిపింపు శీఘ్రముగ విద్వద్వంద్య మల్లేశ్వరా॥ 534

శా. మీసాల్ దువ్విన దున్నపోతు కొడుకున్ "మీఁదెట్టు క్రిందెట్టుగాఁ"
జేసెన్ గ్రామము వెల్వరించె మఱి తజ్జ్యేష్ఠున్, మఱిన్ రెంకనో
పైసాకున్ గతి లేక యేడ్చుగతిగా బాధించె నేహేతువో?
దోసంపున్గనిఁ బాచకున్ మిగిలిచెన్ దుర్వృత్తి మల్లేశ్వరా॥ 535

శా. ఇంకన్ నిందవొ వీని దుర్ణయము లీ యేవంపుఁ బెస్గుట్టకున్
బింకంబే యభివృద్ధి కారకమొ? యిప్పొపుండు శ్వానంబు, నీ
లెంకన్ సుంకను బైని జూచికొని యెట్లేఁ బేరిలుటన్ వీందరినే
యింకింపన్ దొరకొంటివో? తెలుపు మో యీశాన మల్లేశ్వరా॥ 536

శా. లేశం బేనియుఁ బాపభీతి మదిలో లే దీ దురాచారు నం
దీ శుంఠన్ మడియింపఁగా వృథగ నీ కే లయ్యె? సందేహమో

యీశా? మూగురలోన నిర్వుర నెటో యింకించి తీ దుర్వచ
కోళు న్నాళ మొనర్చి పేర్గానుము లోకుల్ మెచ్చ మల్లేశ్వరా 537

శా. ఈ లంబ్డీకొడు కెంత దుర్భగుఁడో నీవే చూడుమా భూమి తా
నేలా స్వీకృతి చేసె ? గొల్లఁ డెవఁ డా యీ బ్రాహ్మణార్థమ్ము తా
నీ లుంటాకున కమ్మి వేయుటకుఁ దా నెవ్వాఁడు కైకొంటకున్
గాలుష్యం బిది చాలదే? ఖలు నడంగన్ జేయ మల్లేశ్వరా॥ 538

మ. అపవిత్రున్ రిపుఁ బాపుమాపుటకు నీ వాలోచనల్ సేసె దీ
శ్వపచాకారుని మోర చూచునెడఁ బాపం బబ్బునో లేదో నీ
వ పరీక్షించి వచింపు మిట్టి ఖలు నేలా నీవుపేక్షించె దీ
కృపణున్ శిక్షకుఁ బాత్రుఁ జేసి వెసఁ గీర్తిం గొమ్ము మల్లేశ్వరా॥

శా. కుంకల్ పూర్తిగ మాడిపోయిరి యవాకుల్ పేలి పేలించి నీ
లెంకో? సర్వవిధమ్ములం జెడి సురాళింపంబడెన్ బాచకుం
డింకన్ రూపఱలేద వీని కొక లెక్కే? యూరి చీవాటు లీ
యంకుంగాడిద కెట్టిశాస్తియు నపర్యాప్తంబ మల్లేశ్వరా॥ 540

శా. ఎంతో కాలము పట్టునంచు మదిలో నే నెంచితిం గాని య
త్యంతక్షిప్రగతిన్ నశించిరి రిపుల్ ధర్మేతరారంభులై
వాంతుల్ చేపిన పాచకాపశదు దుర్వర్తిన కన్నోదకా
క్రాంతిన్ మూర మొనర్పవేని నిను నేఁ గైకోను మల్లేశ్వరా॥ 541

మ. ధర "సత్యుత్కట పుణ్యపాపములకున్ దత్తత్ఫలావాప్తి చే
కుఱు నీ లోకమునంద" యన్న నుడి మా కుంకమ్మలందే కడుం
జరితార్థమ్మటు మిట్టిమిట్టిపడి నిచ్చల్ కూటికిన్ గుడ్డకుఁ
గఱవై పోయిరి శీఘ్రకాలముననే కర్గామ్ము మల్లేశ్వరా॥ 542

శా. ఏ గుర్కుంకలుగూడఁ "జెట్టుకొకఁ"డై రిల్వప్టె నొక్కండు మూ
రోగుం డొక్కరుఁ డయ్యె వీఁడు మిగులన్ గ్రూరుండు కుంకల్ మ ఱీ
లాగే నేఁడు స్వయంకృతాఘముల వాలాయమ్ము డీలైరి, తా
మాగం డింతకుఁ బాచకుం డఘములన్ మ్రగ్గండు మల్లేశ్వరా॥ 543

మ. తల కొక్కోరుగఁ గుంక లేగుకతనన్ దారిద్ర్యి మీ యూరికిన్
దొలఁగెన్ బాచకగార్దభం బొకరుఁ డిందున్ బాతుకున్నాఁడు క
శ్మల మివ్వాని మొగంబు చూడఁ జన దీ చండాలునింగూడ న
వ్వలికి న్నెట్టితి వేని గ్రామమున కొ భద్రింబు మల్లేశ్వరా 544

శా. పిక్కల్ నాలుగు గాడ్దకొడ్కున కెటో పిత్రార్జితం బబ్బె నా
రొక్కం బుంట మఱింత హెచ్చి ముదిరెన్ రోగంబు నానాఁటి కీ
కుక్కన్ బెల్లుసి కొల్పినట్టి ఖలులన్ గూపెట్టఁగాఁ జేసి తే
లొక్కోఁ? యీ జననిందితున్ విడిచి తోహో? దేవ మల్లేశ్వరా 545

శా. నీ తాత్పర్యము "ప్రేరకత్వమె కడు న్నింద్యంబు కాఁబట్టి యా
చేఁతన్ జేసిన కుంకలెంకల నొగిన్ జీవచ్ఛవత్వంపుఁ బె
న్గోతం బూడ్చితిఁ జాలు" నంచుఁ గలదో? కూరాత్మ్కుఁడీ నీచునీ
వీ తుచ్ఛున్ మథియింపఁగావలెఁ జుమీ? యెష్టేని మల్లేశ్వరా॥

శా. కుంకల్ నాశన మౌటకున్ సకలలోకుల్ గూడ మోదంబుతోఁ 546
జంకల్ తట్టుచునుండి రీ జడుఁడు దుస్సంచారియై లేశమే
నింకంబాఱమి కెల్లరున్ గనలి నిన్నేమందురో నీ మనః
పంకేజమ్మునఁ జూచుకొన్నయెడ విస్పష్టంబ మల్లేశ్వరా॥ 547

శా. ఏ దే నొండు గుణంబు చూపిన సరే యీతుచ్ఛునం దట్టులే
కా దే నిట్టి మసిచేసినన్ సరియె యీ కష్టాత్మ దుర్వృత్తికిన్
బా దైయుండియుఁ దత్ఫలం బనుభవింపంబోక యీ దేబె నిః
షేదం దౌనెడలేఁడు దేవుఁడనరే? కీ ఱెంచు మల్లేశ్వరా॥ 548

శా. తప్పుల్ లోకమునం దనేకము లసత్యంబున్ గృతఘ్నత్వమున్
గొప్పన్ గొంచెముఁ జూడ కూరక యవాకుల్ ప్రేలుటల్ లోనుగాఁ
దప్పుల్ మిక్కిలి పెద్ద వీ జడున కే తద్దోషమే విస్తృతం
బిప్పాపున్ క్షమియించి తేమి కతమో యీశాన? మల్లేశ్వరా॥ 549

మ. ఎపుడు న్నోట నమంగళంపునుడులే యీ దేబెకున్ వచ్చు నే
నిపుణత్వంబును లేక యుండియుఁ గడు న్నిక్కున్ దెగన్నీల్గు నీ

శ్వపచుం డాడెడి మాటలందుఁ గల దౌర్భాగ్యంబు నేనీ గత
త్రిపుఁ గుడ్పింపుము దాన వీ డుడిగెడిన్ ధార్ష్ట్యంబు మల్లేశ్వరా॥ 550

శా. నా కాశ్చర్య మెలర్చు 'నే' ననినచో నమ్రాతినమ్రుండుగా
భీకంపమ్మున మూలలం దొదుగు నీ పెండేల దేపయ్యా నెఁ
డీ కుంకమ్మల పేరిణమ్మున ననున్ హేయాతిహేయమ్మురా
వాకుల్ దోఁకెడి పీని మాపని కవిత్వం బేల ? మల్లేశ్వరా॥ 551

మ. కవనం బన్న దురాత్మునిం గెడప యోగ్యాగ్రిమణిన్ బెంపఁగాఁ
టవి పీయూషము పై చెలంగు నెడలన్ భాషావిదగ్రేసర
స్తప పాత్రం బగు నెట్లొ కష్టపడి ప్రాసల్ విశ్రమంబుల్ పొరిన్
వపులన్ గూర్చిన యంతమాత్రన కవిత్వం బౌనె మల్లేశ్వరా॥ 552

మ. కవకీ యూ రొనరించు పుణ్యమునఁ గుంకల్ పంచబంగాళమై
యెడఁగాఁ బోయిరి భూము లమ్మికొని యిందే యుండెఁబో? వెంకటా
నడుగంటన్ వెగమాడి వాచకుఁడు సాహాయ్యమ్మిటుల్ వోయి పే
ర్యడు వాలించెను బ్రస్తుతం బొదిగి జాల్మం డయ్యె మల్లేశ్వరా॥ 553

శా. రఃమాత్రమ్మున "వీఁడు యోగ్యుఁ" డని నీ వేలా గుపేక్షించి త
య్యో? మూఢుండు దురాశయుండు దురితాయుష్కుండు దుశ్చేష్టుఁడీ
ధూమాస్యుం డతినీచుఁ డిచ్చెనఁటి కేదో శిక్ష గావించి మ
త్సామర్థ్యమ్మునకున్ ఘటింపుము జగత్ప్రఖ్యాతి మల్లేశ్వరా॥ 554

మ. "ఎనఁ డివ్వా?" డల వేంకటేశ్వరకవిన్ హీనోక్తులన్ గూయుదు
ర్భవుఁడీ దుర్దశ కేమి కారణము ? దూరం బారయన్ లేక య
క్కవిపై కేగుట గెలిసల్పుట యిటుల్ ఖండించి యాబాలమున్
గవితాగోష్ఠులయందుఁ జెప్పికొనఁగాఁ గావింపు మల్లేశ్వరా॥ 555

మ. దొసఁ గివ్వాని దుపేక్ష్య మెట్టులగు ? నీ దుర్మార్గుఁ డావంతయున్
గసుగందండు సహాయులో చెడిరి దౌర్గత్యమ్ముపాలై చెడుం
గసరుల్ దిట్లును నూరిజేఁ దినియె నీ కంకోష్ఠ మీ తిట్టు లి
క్కసవున్ మేసెడి కాఁబుదున్నకొక లెక్కా? తెల్పు మల్లేశ్వరా 556

శా. వేదాంతమ్ముల నెంచిచూచిన రుడావిర్భూతి తప్పే నిజం
బీ దుర్జాతు దురాగతమ్మునెడ నాకే కాదు నీకేనియున్
రాదా? క్రోధము మిట్టిమిట్టిపడదె నీ రాండేయుఁడా మిట్టిపా
టా పుర్భాషలు నూరకే చనుట యన్యాయంబు మల్లేశ్వరా॥ 557

మ. కవియన్నన్ ఋషియంశమే కద? ఋషుల్ కంఠోష్ఠులన్ మాపఁగా
స్వవివేకమ్మున కీడుగా నిరుషతో సాంగత్యముల్ సేసి రం
చవలోకింతుము గ్రంథరాజములలో నస్మాదృశుల్ క్రోధమున్
దవులన్ ఏ ప్పెటులయ్యెడిన్ గుణిసులన్ దండింప మల్లేశ్వరా॥ 558

శా. స్వాగ్రామమ్మది నాకు నిందుఁ జిరవాస్తవ్యున్ మహీయః కృపో
దగ్రున్నిన్ గుణిచేసి యింతదనుకన్ దాత్పర్యపర్యాప్తిమై
నే గ్రంథమ్ము రచింపలే దనెడి యా యీ లోపమున్ దుర్గుణ
వ్యగ్రుల్ తీర్చిరి కుంక లెంక లిది నుత్యర్హంబ మల్లేశ్వరా॥ 559

శా. శాపార్థమ్మది పుట్టె దేవునకు నీషన్మాత్ర సంబంధమే
యీ పద్యమ్ములయందటన్న నిజమే యీ పొత్తమే కాదు ము
న్నే పొత్తమ్మునఁ గూడ దేవునకు నింతే గోష్ఠుత ప్రాయమై
యాపాదించు నిదే పవిత్రితను గావ్యం బెల్ల మల్లేశ్వరా॥ 560

శా. సంకల్పించితి నీ నిమిత్తమున నీ సత్కావ్య మల్లంతలోఁ
గుంక ల్లెంకయుఁ బాచకాపశదుఁడున్ గోపంబు హెచ్చించి బల్
పంకంపుంబను లాచరించి రటుపై వర్ధిల్లె భావత్కనా
మాంకం బూరకపోదు వృద్ధి కిరవై వ్యాపించు మల్లేశ్వరా॥ 561

శా. ఇందున్ జాల్మల దుష్టచేష్టల నెటో క్లిష్టీకృతిన్ జేసి నే
ఛందోబద్ధముగా నొనర్చితి ద్విషత్సాహాయ్యమే లేనిచో
నందే కాకిటు షట్పుతంబు వఱకున్ వ్యాపించునే పద్యముల్
ఛందోభాషల కేమి శత్రుకృతమే సర్వంబు మల్లేశ్వరా॥ 562

మ. అగుచున్నేను మహాశుధారకవితావ్యాసంగి నట్లయ్యు య
త్నగతిన్ జెప్పెడుపట్ల నిక్కమ సుమీ? నాతండ్రి? వాక్రుచ్చెదన్

బగలున్ రేయియు నొక్కపాచమునకే పట్టున్ ద్విషద్దుష్కృతి
స్థగితం బియ్యది వీఁడు కేవలనిమిత్తం బిందు మల్లేశ్వరా॥ 563

మ. సుతునారోగ్యము సంస్కరించినది నీ శుద్ధాంత మీవో? మహా
పతితాపాయ దురామయమ్ము కతనన్ బాడైన గ్రామంబు సం
స్కృతమున్ జేసితి వించుమించుగ నిఁకన్ శేషంబు నిశ్లేను సం
స్కృతమున్ జేసితి వేని గ్రామమున కౌ శ్రేయంబు మల్లేశ్వరా॥ 564

శా. ఈ కుంకమ్మలు గ్రామమున్ విడిచి రింకీపై దురంతమ్ములౌ
పోకల్ వీడుదు రంచు సంతసిలి రాపుల్ కుక్కయొక్కంట గౌ
రీ కళ్యాణము పాడునే? యవటి చార్జీలందు దుష్కూటపున్
సాకిల్లీ చెవలమ్మలే యెఱుఁగు మీ చందమ్ము మల్లేశ్వరా॥ 565

మ. కవిరాజీ గతి వ్రాసె ధర్మపరుఁడౌఁగా? సూర్యనారాయణ
ప్రవరుం డా గతి వ్రాసె వీంద్రమెడలన్ వారేల ద్వేషింతురో!
శివ? నీవే పరికించి యీ చెనఁటులన్ జేడ్పాటులన్ ముంచి స
ర్వవిధాలన్ ఖ్యాతి గూర్చి మాపుటయె కర్జంబయ్యె? మల్లేశ్వరా॥ 566

మ. అపసాక్ష్యమ్మును లెంకయన్నరౌఅక్కై న్యాయాధికార్యగ్రిమం
డుపరపాప్రియ్య మొకింతయుఃగనక యాయుఃకార్యమున్ జూడ కీ
విపరీతుల్ మన కుంక లిచ్చిరి గదా? విశ్వేశ? యీలాటి దు
ష్కపటుల్ వర్తిలు చోట సజ్జనుల కస్వాస్థ్యంబు మల్లేశ్వరా 567

శా. ఎన్నో దుష్కృతులం బొనర్చి తుదకా యీ యూరికిన్ దూరమై
యన్నార్థం బొక గేస్తునింట శునకంబై యుండి యేవం విధా
పన్నత్వమ్మున మ్రగ్గి పాడఱియు మా భ్రష్టుండు దుస్సాక్ష్య మం
చన్నన్ జంకఁడు వీనిపుట్టు పతివర్ణ్యం బయ్యె? మల్లేశ్వరా॥ 568

మ. అన్నృతంబున్ వ్యభిచారమున్ మఱియు మద్యాసక్తి యీ మూటికిన్
మనుజుం డెంతయు దవ్వుగాఁ జనవలెన్ మన్నించుచో నొక్కమా
అనుమానింపఁ డిఁకెన్ని మార్లయిన నీ యల్పాతుఁ డిశ్లేసుమా?
జననింద్యం బపసాక్ష్యమున్ బలుకఁగా జంకండు మల్లేశ్వరా॥ 569

మ. అనృతంబాడెడి దేబెకన్న ననృతం బాడంగ బేరోచు దు
ర్జనమూర్ధన్యునకన్న నిక్కమెదలోఁ జర్చించి శోధించినన్
“నిను దూషించుట యుక్త”మంచుఁ దలఁతు“న్నేనెందుచే?”నన్న స
ర్వనియంతృత్వము నీది యీయఘము నిన్ బాధించు మల్లేశ్వరా॥ 570

మ. సకలాధీశ్వరుఁ డైన కృష్ణునకు ఘోషం బెట్టులో యల్లె నీ
కొకయీయీ రసుఁబాల్య మిచ్చుటి యయోగ్యుల్ యోగ్యులు స్వీయకీ
ర్తికి సత్కీర్తికిఁ గారకుల్.గనుక నిన్ దీవింప నుంకింతు రీ
ప్రకృతాఘమ్ము నెఱుఁ బ్రజల్ తెలిసియే పాలింపు మల్లేశ్వరా॥ 571

శా. రాజుల్ రాష్ట్రకృతాఘభోక్తలు,భవదాజ్యంబు మా గ్రామ.మెం
తే జాగ్రత్తగ లోకముల్ మనుచు నీ కీ యీ రెటుల్ భార మౌ
భ్రాజద్రాజశిరోవతంస?సరిగాఁ బాలింపు,లేకున్న చో
నేఁ జెప్పన్ బని లేదు లోకులు నిను న్నిందింత్రు మల్లేశ్వరా॥ 572

శా. ఏకర్మమ్మననో యెఱుంగ నకటా?యెన్నో పొలా లుండి సు
శ్రీకంబుల్ పలుపంట లుండియును వాసిన్ బొల్చు గే స్తాక్కఁ దే
నీ తానంబుచేఁ డీ భవన్నిలయమై యేపాటు మా పాటియం
దే కుగ్రామము దీనికన్న మెఱుఁగే యిప్పట్ల మల్లేశ్వరా॥ 573

శా. “ఈ నీచాత్ముల కారణంబుననె యీ రిట్లయ్యెఁ బో” మ్మందువే
నే నక్కల్ జనియించి మొన్ననె కదా?యెన్నో తరా లయ్యె నా
రీ నిశ్శీకతకున్ గడంగి, యెదియో హేత్వంతరం బుండెడిన్
దాని న్నీవు దొలంచి ప్రోవఁదగదే? తత్త్వజ్ఞ మల్లేశ్వరా॥ 574

శా. గ్రామక్షేమముఁ గోరి సారెకు నినుం బ్రార్థించెదన్ దేవ? త
త్క్షేమం బెప్పుడు సిద్ధమౌ నపుడె మత్క్షేమంబు సంసిద్ధమౌ,
స్వామీ?దుష్టుల శిక్షయున్ మఱియు శిష్టవ్రాతసంరక్షయున్
సామాన్యమ్ముగ నీ ద్వయంబె జగతిన్ శాసించు మల్లేశ్వరా॥ 575

మ. పదియున్నాలుగులోకముల్ మనుచు నీ ప్రాగల్భ్య మీ యీరికిం
గనుఁ రేర్పర్చఁగఁ జాల దంచు మది నాకుం దోఁప దీ యీర దు

ర్మదులన్ మిక్కిలి లేరు వాండ్రెటులో మాయించియే యుంటి విం
కది నా కోరికి గాదు గ్రామమునకున్ హా యిమ్మ మల్లేశ్వరా॥ 576

శా. చాతుర్వర్ణ్యముగూడ సంపదలతోఁ జక్కంగ వర్ధిల్లి ప్ర
ఖ్యాతిప్రాపక మైన కార్యములయం దాసక్తి రెట్టించి దు
ర్నీతిన్ దూరముగాఁ ద్యజించునెడలన్ శ్రీయుక్త మై హాయితో
నేతద్గ్రామము భాసమాన మగు నం చే నెంతు మల్లేశ్వరా॥ 577

శా. శ్రేణుల్ రెంటికి ని ల్లోకం దయి, బుధాశీర్ధూరమై బ్రాహ్మణ
ప్రాణంబై చను విద్యలందు లవమే నాసక్తిఁ గైకోక య
వ్వాణీభక్తుల గేలిఁగొట్టెడి ద్విజవ్యాధుల్ ప్రకోపించుచో
రాణన్ బొల్చునె యెట్టియూరు నగజాప్రాణేశ? మల్లేశ్వరా॥ 578

శా. చాలన్వట్టు దురాగతుల్ చెడిరి నిస్సందేహమే కాని వి
ద్యాలౌల్యమ్మునఁ బొల్చు బ్రాహ్మణులు లే రక్కారణంబై యిటన్
గాలక్షేపము సాధుసజ్జనులకున్ గష్టమ్ముగాఁ దోఁచు నీ
వీ లోపమ్ము హరించి గ్రామమును బై కెక్కింపు మల్లేశ్వరా॥ 579

శా. అంతో యింతో యనాది మా కులమె విద్యాభాగ్యసంపన్నతా
క్రాంతంబై యలరారుచున్నది భవత్కారుణ్యమున్ జేసి, యా
వంతేనిన్ జదువం జెఱింగిన మనుష్యప్రాణి యిందెందు లే
దెంతో కష్టమ కాదె? విద్యగలవాఁ డిందుంట మల్లేశ్వరా॥ 580

మ. చదువన్నన్ మనవేదశాస్త్రములు, తత్సంస్కార మీ యూరికె
క్కడి యేమీ? యల స్వర్గలోకమునయం దైనన్ గనన్రాదు. క్రై
స్తువశన్ వేదము హూణవిద్యయె, తదౌత్సుక్యమ్మునున్ లేని యూ
రివి, యే రీతిని బాగుఁజేసెదవొ? నీ సిద్ధాని మల్లేశ్వరా॥ 581

శా. "ఏలాగేనియు బాగుఁజేయవలె" నం చీ వెంచుచో వెంటనే
శ్రీలున్ సంపదలున్ బ్రతిష్ఠలమునన్ జెల్వారు నల్లంత వా
ణీలాస్యంబులు నుప్పతిల్లఁబొడఁగున్ నీ పూజయున్ జక్కఁగా
వాలాయ మ్మగు గ్రామ మర్కతమునన్ వర్ధిల్లు మల్లేశ్వరా॥ 582

మ. భవదంఘ్రిద్వయపూజనంబును సరస్వత్యంచితం బైన వై
భవమున్ గల్గినచోట నెయ్యెడల దౌర్భాగ్యాలవాలమ్ములౌ
నవివేకుల్ తలఁబెట్టలే,రెటులనోహమ్మాటి జీవచ్ఛవ
ములవు లై పోయెద రర్కు ముందటి తమంబున్ బోలె మల్లేశ్వరా॥ 583

శా. న్యాయాన్యాయవిచారణల్ నెఱపి యన్యాయమ్ము శిక్షించు వా
రే యూరన్ వసియింతురో యచట దుష్కృత్యమ్ములన్ జేయు రాం
డేయుల్ నిల్వఁగలే రెటో నిలిచినన్ దేజంబుతో నుండఁబో
రీ యూ రట్టిదిగా నొనర్పవలె నీ వీ పైని మల్లేశ్వరా॥ 584

మ. అవశిష్టం బగు పాపకాపశదు దౌరాత్మ్యానకున్గూడ నీ
భవమందే ఫలమున్ ఘటించితివి తత్పాపిష్ఠతంబట్టి నీ
సవిధమ్మం దటుగోరి యుంటి నిపు డజ్ఞాల్ముందు కొల్కొంటియై
నవయన్ జూచుట కష్ట మయ్యెడిఁ జుమీ నా కేమొ మల్లేశ్వరా॥ 585

శా. ఆపత్తుల్ పలురీతు లెల్లరకుఁ బర్యాయమ్మునన్ గల్గుచే
చూపట్టున్ సుకృతాత్మ కస్తికిఁ దటస్థుల్ చింత సూచింత్రు దు
ర్వ్యాపారున్ గని వాని చెట్టతనమున్ వర్ణించి హేతుత్వమున్
దాపాదింతురు ప్రస్తుతం బటులె సంప్రాప్తించె మల్లేశ్వరా॥ 586

మ. ప్రతివాఁడున్ సుఖి యౌటకున్,వెతలకున్ బాలౌటకున్ రెంటె స
న్మతియున్ దుర్మతియున్,దురాశయుఁడు నేమం బందఁగాఁ బోఁడు స
న్మతి యేనాఁటను బాడుగాఁ,డిదియ యామ్నాయంబు సర్వత్ర పం
డితసమ్యం దల కాళిదా సిటులె పాడెం బాడి మల్లేశ్వరా॥ 587

మ. అరి నేనిన్ జెడుబుద్ధిలోఁ జొనిపి పాడౌనట్లుగాఁ జేయ కే
డ్తెఱ సద్బుద్ధి నొసంగి బాగుపడునట్లే సల్పు మోదేవ నా
కరియౌవానికిఁగూడ నిట్టి ఫల మీ వర్పించుచో లోకు లె
ల్లరు నన్ మెత్తురు నా కిదే పరమ మౌ లాభంబు మల్లేశ్వరా॥ 588

శా. నా కావ్యంబుకతానఁ జెట్టు కొకఁడై నానాఁటికిన్ దీనుఁడై
శోకం బందుటకన్న శత్రువయినన్ శుద్ధాత్ముఁడై దాన సు

శ్లోకుల్ మెచ్చెడిచొప్పు గైకొనినచో స్తుత్యర్హ మం చెంచెదన్
నీ కారుణ్య మొనర్పతేనిపని యున్నే? యుండు మల్లేశ్వరా॥ 589

శా. ఏఁ డెవ్వాఁ? డల వేంకటేశ్వరకవిన్ వేమాఱు దూషించి పై
మోడై గాడటి పాడువాటి తుదకున్ ముమ్మాటికిన్ యోగ్యుఁడై
వ్రీడాపాత్రుఁడు గాఁగ మాఱె, నసుచున్ విజ్ఞుల్ ప్రసంగించుటే
వేఁడంగాఁ బ్రయతింతు నాకు నదియే వేయార్లు మల్లేశ్వరా॥ 590

మ. ఒకటేమాట సుబుద్ధిలేనియెడ నేయోగంబు నీ విచ్చినన్
సకలంబుణ్ విఫలంబ, సన్మతికి నైశ్వర్యంబు జోడించి త
క్కక మా గ్రామము బాగుసేయుము వృథాకంకోష్ఠులన్ వృద్ధి నే
యకు మయ్యా చెడుపేరు గ్రామమునకౌ నద్దాన మల్లేశ్వరా॥ 591

మ. ఇది విన్నాఁడవొ లేదొ? మున్ను తమకై యెవ్వాఁడు తా శ్వాసమై
వదరెణ్ వాఁ డెటువంటి వాఁడయిన యాపట్టీవ మవ్వాని ఘుం
దు వయన్ జూపుట పాడి కుంకలకు మాదుర్మార్గుల ప్పాపకున్
మద మాఱున్ బడఁదన్నఁ బూని రివి పోమా పాడి మల్లేశ్వరా॥ 592

శా. గ్రామం బిట్టిది యెట్టిదైనను సిరుల్ గల్పించి రక్షించుటల్
నీ మాహాత్మ్యపు గుర్తు తుచ్ఛులయెడ న్నేరంబులం జూతురే?
సామాన్యుల్ బలె సుస్మృతుల్ మునుపు రక్షస్సంతతిన్ మన్పతే
దే? మే మంతకు నెక్కుడౌ ఖలులమే? దేవేశ? మల్లేశ్వరా॥ 593

మ. పొరపొచ్చెమ్ములు మాని వేసను డప్పుల్లేపు మాయం పటం
చ బలవన్ జాలిన యంత సాహసము లే దట్లయ్యు మా గ్రామమున్
పొరపిపైన కతాన నేదయిన నీతో మొట్టపెట్టంగఁ జే
పటు భాగ్యోదయ మంచు సారెకు నిటుల్ ఘోషింతు మల్లేశ్వరా॥ 594

మ. ఖలుడై భావి దశా విపాకమునఁ గుంకల్ తీరి కూర్చుండి నా
పెలిమిన్ గోల్పడి నాయెడన్ వృథగ దుశ్చేష్టల్ ప్రయోగించి వా
ములపాత్రై చెడి రన్నవస్త్రములకున్ భూతేశ? నే నేల తా
పటె సీకస్తి నిమిత్త మీ హతకులన్ బాపింపు మల్లేశ్వరా? 595

మ. మగ లజ్జానము కల్మి నా యెడ వృథా మాత్సర్యముం బూని యీ
నగుఁబాటుంగతి దెచ్చి రంచు మగువల్ నన్ గూర్చి శోకించు న
వ్వగ నాకున్ రుచియింప దాసతుల సంభావించి యీ కుంతలల్
బొగులన్ జేయకు మింక నీకుఁ గలుగున్ బున్నెమ్ము మల్లేశ్వరా॥

మ. పొగులన్ జేయక యున్న వీండ్రు మరలన్ బోటెక్కి దుశ్చేష్టలన్
వెగఁ గావింతు రటందువో? సలుపనీ దేవేళ? మశ్శీఖరల్
బొగ రొక్కప్పుడు వీడునే? యిపుడి టుల్ పొల్పాఱి జీవచ్ఛవ
ప్రగతిన్ గాంచియు వీడరే? సహజ దుర్దర్పంబు మల్లేశ్వరా॥ 597

మ. స్వకృతాఘమ్ములనఁ బాడువాఱు ఖలులన్ సంపన్ను లీక్షించి తా
మొకసక్కెమ్మొనరింప రోపుగతి నెల్లే నుద్ధరింపంగఁ గొం
డొక యత్నం బొనరించి చూతు రటయే యుక్తంబు కాఁబట్టి వీం
డ్రికు నైనే నిటు వేడఁగా వలనె శర్వాణీశ? మల్లేశ్వరా॥ 598

మ. శివనామంబు శివాంగనామణియు నీచేఁ జిక్కె నీవస్మ వై
భవ మేవేల్పుల కున్నదిట్టి నిను సంభావించితిన్ గైతచే
శివమస్త్వస్తు శివం శివంభవతుమే చేతశ్చ భూయాచ్ఛివం
శివసంకల్పక మస్త్వపత్యమపిమే శ్రీరస్తు మల్లేశ్వరా॥ 599

—/ గద్య /—

ఇది శ్రీ వెంకటపీంద్రి ఘటాపంచానన విద్వత్కవి బాల
కళానిధి బాలసరస్వతి శతావధానిత్యాది బిరుదాంచితు
లైన శ్రీ తిరుపతి వేంకటేశ్వర కవులలో నొక
రును — కళాప్రపూర్ణులును — ప్రప్రథమాంధ్ర
ఆస్థాన కవితా పట్టభద్రులును అయిన
చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధానిగారిచే
రచింపబడిన శతక మకుట
మల్లేశ్వర విజ్ఞప్తి సంపూర్ణము
మల్లేశ్వరార్పణమస్తు!
ఓమ్ తత్సత్

# ★ ముఖ్యమైన సవరణలు ★

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 7 | 1 | స్థల | స్థల |
| 10 | 18 | మయ్యో | మ్మయ్యో |
| 11 | 21 | వీదు | వీడు |
| 12 | 12 | యిని | యిది |
| 13 | 19 | ప్రాప్తిస్ | ప్రాప్తిఙ |
| 15 | 5 | వండి | పండి |
| 18 | 19 | మ్ముఙ | మ్ముల్ |
| 19 | 4 | వెంక | లెంక |
| 19 | 10 | నినబూ | బూనిన |
| 19 | 22 | నీప్ప | నిప్ప |
| 20 | 6 | గ్భంగుఙ | గ్భంగుల్ |
| 20 | 7 | పులున్ | పులుల్ |
| 20 | 8 | మొృక్కుస్ | మ్రొక్కుల్ |
| 21 | 16 | పాృపి | పాృప్తి |
| 21 | 26 | దవయ్యో | దయ్యో |
| 22 | 7 | తుదం | తుండం |
| 22 | 21 | న్పళ | న్పృళ |
| 23 | 12 | రమ్ము | ర్మమ్ము |
| 24 | 7 | మటంటన్ | మంటన్ |
| 25 | 19 | టలె | టఙ |
| 30 | 20 | గారు | గాఱు |
| 40 | 19 | ఘమె | ఘమ్మె |
| 44 | 4 | ద్వధి | ద్వ్యధి |
| 45 | 2 | నటు | నట్లు |
| 46 | 18 | డియు | డియున్ |
| 49 | 3 | పిల్లలస్ | పిల్లల్ |
| 50 | 11 | గుంలెతే | గులెంతే |
| 54 | 1 | దురం | దురారం |
| 55 | 19 | మమ | మ |
| 65 | 4 | లైయిన | లైన |
| 65 | 24 | పఁగ | పంగ |
| 70 | 20 | టంబె | టంచె |
| 76 | 19 | ద్రాభత్వ | ద్రాభత్ర |
| 77 | 24 | లనజ్వా | లానలజ్వా |
| 79 | 1 | ఖమ్మ | ఖమ |
| 79 | 23 | ములున్ | ములఙ |
| 80 | 19 | దల్వ | వల్వ |
| 81 | 22 | దద్ధి | ద్ధి |
| 84 | 7 | తుథూ | తుథు |
| 86 | 24 | టరీ | టమరీ |

89 వ పేజీ 25 వ పంక్తిలోగల "ల్" స్ గా రెండున్ను మార్చుకోవలెను.

98 వ పేజీ 9 వ పంక్తిలో గూడా "ల్" స్ గా మార్చుకోవలెను.

శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి

వ్యాస రచనలు

# కథలు-గాథలు

4 — సంపుటములోని విషయములు


1 మామువ్రాత

2 నా పరుపరంపర

3 నేనూ — మాతిరుపతిశాస్త్రుల్లూ

4 "పుత్రైశ్వర్యాశోలభ్యతే"


★


చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు
వేంకటేశ్వర పబ్లికేషన్సు
కడియం - P. O.
తూర్పుగోదావరి జిల్లా

శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి

# కథలు-గాథలు

అయిదవ సంపుటములోనుండు విషయములు

1 అపవాదులు

2 మరొక అపవాదు

3 కీర్తి అపకీర్తి

4 కవికన్న ఏమూర్ఖుడికి....

5 వెక్కిరింపబోయి బోల్తాపడి

6 యింకో అపవాదు

7 క్షంతవ్యులుగారు

8 బ్రతికించారు ఆచార్యులుగారు

9 నన్నయ్యభట్టు

10 "శుభస్య శీఘ్రం"

ఇత్యాదులు.

వ్యాస రచనలు

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు
వేంకటేశ్వర పబ్లికేషన్సు
కడియం - P. O.
తూర్పుగోదావరి జిల్లా.

# పతి వేంకట కవులొనర్చిన తెనుఁగు గ్రంధములు

| ప్రబంధములు | రూ. | అ. |
|---|---|---|
| నందము | 1 | 8 |
| గృహీత | 1 | 8 |
| పరిణయము | [illegible] | 0 |
| రాత్రిము | [illegible] | 0 |
| నా. విలాసము | | 0 |
| మాహాత్మ్యము | | |
| హరిశ్చంద్ర ... | | |
| ...తి | | |
| ల... | | |
| ప్ర... | 1 | 4 |
| వి... | 1 | 4 |
| పిడాగపకము (పురాణము) | 13 | 0 |
| ...ల (డిటో) | 1.. | 0 |
| ...చర్య (వెంకటా॥ | | 8 |
| ...టీపలిచర్య ( డిటో ) | 2 | 8 |

## సంస్కృత గ్రంథ...

| | రూ. | అ. |
|---|---|---|
| కాశీసహస్రమ్ | | |
| ధాతురత్నాకరమ్ | | 8 |
| శృంగారశృంగాటకమ్ | | 0 |
| సమావణమ్ | 2 | 8 |
| విష్టపేషణమ్ | 0 | 8 |
| శలభాలభనమ్ | 0 | 8 |

| లఘుకావ్యములు | రూ. | అ. |
|---|---|---|
| 62 ప్రతిపథులు | 2 | 0 |
| 63 పురాణగాథలు | 2 | 0 |
| 64 శనిగ్రహము | 0 | 2 |
| 65 ఒనిగానందము | 0 | 2 |
| 66 గ్రామసింహము | 0 | 4 |
| .. విదూరో ... | 0 | 4 |
| 6.. ...సిషా...సనము | 0 | 4 |
| ... నల...త్రిము | 0 | 8 |
| .. పురాగ్యశతకము | 0 | 4 |
| 71 ...రంగారంగా... | 0 | 8 |
| .. శంకర విజ్ఞప్తి | 0 | 4 |
| 73 రాసభరుమాటు | 0 | 4 |
| 74 వివాం... | 0 | 4 |

## శతకములు

| | రూ. | అ. |
|---|---|---|
| 7.. ... | 0 | 4 |
| 76 ...రో ... | 0 | 4 |
| 77 అరో... ...స్తవము | 0 | 4 |
| 78 మృత్యు... జయ స్తవము | 0 | 4 |
| .. నర... స్తు... | 0 | 4 |
| 80 శివ... | 0 | 12 |
| 81 కాళికాది స్తోత్రమాల | 1 | 0 |
| 82 సౌభాగ్యకామేశ్వరి 1,2,3 భాగములు | 3 | 0 |

ప్రకాశకులు:

**చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు**

వేంకటేశ్వర పబ్లిషర్సు

**కడియం - P. O.**

తూర్పుగోదావరి జిల్లా

# గుంటూరు సీమ

ఇవి తిరుపతి వేంకటకవులచే రచింపబడిన విద్యా వివాద గ్రంథ
మవది. ఇది యిదివరలో రెండు కూర్పులయి యిప్పుడు
కూర్పుగా వెలసినది–ఇందు విశేషమేమనగా–విడివిడిగా ప్ర
బడియున్న పై గ్రంథ వివాదకు సంబంధించినరికార్డు యావత్తు
ఒక క్రమంలో ఇందు సంపుటీకరింపబడి ముద్రించుటయే
అందులోను–వేమవరాగ్రహార శతావధాన పీఠికయున్ను
అందులో లోగల కొన్ని పద్యాలు మాత్రమే ప్రచు
రించియుండిన ముట్నూరి కృష్ణారాయశతకము
అంతానున్ను యిందు సంపుటీకరించి ప్రచు
రింపబడుట ముఖ్య గమనీయాంశము
గ్రంథము పత్ర్తి కొప్పరపు కవీశ్వ
రులకున్ను–తిరుపతి వేంకటేశ్వ
రులకున్ను–గుంటూరు మం
డలంలో జరిగిన వివా
దమునకు సంబంధించిన
లోగట్టు యావత్తూ
కరతలామలకముగా
బోధపడగలదు.

* * * * * * * *

---


చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు
వేంకటేశ్వర పబ్లికేషన్సు
**కడియం - P. O.**
తూర్పు గోదావరి జిల్లా.